29-7Pg1exHMNWJQE.qxd:29-7Pg1exHMNWJQE.qxd 01/01/01 7:55 AM Page 1

సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
29-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 180 పేజీలు: 12 వెల: 6.50

మన ఒలింపిక్స్ క్రీడాకారులను ప్రోత్సహిద్దాం: ప్రధాని మోడీ

అమర్‌నాథ్‌కు రికార్డు స్థాయిలో భక్తుల రాక

9లో

# పేదరిక నిర్మూలనే లక్ష్యం



- తొలి 10 శాతం సంపన్నులు అట్టడుగున ఉన్న 20 శాతం మందిని దత్తత తీసుకోవాలి
- వృద్ధిరేటు 15% లక్ష్యంగా పనిచేస్తాం
- 2047 నాటికి భారత్ మొదటి మెట్టుపైకి రావాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 28,ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ఆయన ఢిల్లీ పర్యటనలోని కీలకంశాలు, నీతిఆయోగ్ సమావేశ విషయాలు,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సిఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా చేసిన ట్వీట్‌లో వివరించారు.పీ4 ప్రాజెక్టుగా పేదరికమనే అంశం లేకుండా అందరికి సంక్షేమ వర్తింపచేయవచ్చు నన్నారు. తొలి పది శాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూప కల్పన చేస్తే పేదరికి నిర్మూలన వేగంగా జరుగు తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047 కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముంద ుకెళ్లాలని అభిప్రాయపడ్డారు.

వికసిత భారత్-2047 లక్ష్యసాధనకు అవసరమైన మార్గ సూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి. పేదరికంలేని సమాజం, జనాభా సమతు ల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. అన్ని రంగాల్లో కృతిమమేధ (ఎఐ)ను అనుసంధాం చేసామన్నారు. రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు. వ్యవసా యరంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తామ న్నారు, వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు.వికపిత ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంటరీ రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. పట్టి సీమ ద్వారా జరిగిన నదుల అనుసంధాన ఫలి తాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతులు ఆస్వా దిస్తున్నారు. విభజన కష్టాలు అధికమించి

>>2



## పాత పథకాలకు కొత్త పేర్లు..

### డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజనం

### సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట విద్యామిత్ర

**విజయవాడ,జులై28,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాలకు ప్రస్తుతమున్న పేర్లను ప్రభుత్వం తీసివేసింది. విద్యావ్యవస్థలోని పలు పథకాలకైతే గత ప్రభుత్వం పెట్టిన పేర్లను ప్రస్తుత గవర్నమెంట్ తొలిగించింది.ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్ తన ఎక్స్ ఖాతాలో ఈ విషయంపై స్పష్టతను ఇస్తూ పోస్టింగ్ పెట్టారు.రాష్ట్రంలో విద్యాలయాలను రాజకీయాలకతీతంగా తీర్చిదిద్దాలని పలు పథకాలకు కొత్తపేర్లు పెడుతున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు.జగనన్న అమ్మఒడి స్ధానంలో తల్లికి వందనం, జగనన్న విద్యాకానుక స్థానంలో భారత మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్ధి మిత్ర, జగనన్న గోరుముద్ద స్థానంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడిభోజనం,"మన బడి నాడు.నేడు" స్థానంలో 'మన బడి- మన భవిష్యత్తు' పేర్లు ఖరారు చేసారు. ఇక విద్యాసంస్థల్లో కౌమర బాలికలకు నిర్దేశించిన 'స్వేచ్ఛ' పథకం స్థానంలో బాలికా రక్ష. జగనన్న ఆణిముత్యాలు స్థానంలో అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం పేర్లను ఖరారు చేసినట్లు తన ట్వీట్ మంత్రి నారా లోకేష్ వివరించారు.ప్రభుత్వం మంచి పథకాలకు జాతి గర్వించదగిన

>>2

## కేంద్ర పథకాల్లో మార్పులు చేయొద్దు

### సిఎంల సమావేశంలో ప్రధాని మోడీ

కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయ లోపం ఉండరాదన్న పిఎం



ఆదివారం బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 28:** వికసిత్‌భారత్ లక్ష్యసాధనకోసం కార్యాచరణను మరింత వేగవంతంచేసుకోవాల్సిన అవసరంఎంతైనా ఉందని ప్రధానిమోడీ బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు దిశానిర్దేశం చేసారు. ఆదివారం రెండోరోజు కూడా బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులతో మోడీ సమా వేశం అయ్యారు. 13 బిజెపిపాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 15 మంది డిప్యూటి సిఎంలు ఈసమావేశంలో పాల్గొన్నారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల ఉపముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు. అభివృద్ధి చెందిన భారత దేశం లక్ష్యాన్ని సాధించ డానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలమధ్య ఉమ్మడి సమన్వయంపై ప్రధానిమోడీ ప్రత్యేకించి అవగా హన, సమన్వయ లోపం ఉండకూడదని పేర్కొ న్నారు. ఐదు లక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ లక్ష్యం సాధించే అంశంపై కూడా చర్చించారు. కొత్త విద్యా విధానంపైనా విస్తృత స్థాయిలో చర్చలుజరిగాయి. విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్‌కూడా హాజరయి విద్యాశాఖపై డిజిటల్ నివేదికిచ్చారు. బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమతమ రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజెంటేషన్లు ఇచ్చారు.

రెండురోజుల ముఖ్యమంత్రి మండలి శనివారం ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. కేంద్రం అమలు చేస్తున్న పేద సంక్షేమ పథకాలను తారుమారుచేయరాదని, పథకంలో ఎలాంటి తగ్గింపుచేయడం, లేదా ఏమీ జోడించకూడదని కూడా ప్రధానిమోడీ సూచించారు. ప్రధానమంత్రి అన్నయోజన కింద కేంద్రప్రభుత్వం ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి ఐదు కిలోల

>>2



గోదావరి-శబరి సంగమం వద్ద నీటమునిగి శబరి వంతెన

## వరద ధాటికి పల్లెలు విలవిల

### ఉప్పొంగుతున్న గోదావరి, శబరి

### డొంకరాయి డ్యాం గేట్లు ఎత్తడంతో జలదిగ్బంధంలో 191 గ్రామాలు

### నదులను తలపించిన రహదారులు

**చింతూరు జులై 28 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదులకు పోటెత్తిన వరద గ్రామాలకు గ్రామాలను ముంచెత్తింది.డొంకరాయి డ్యాం గేట్లు ఎత్తడంతో జలదిగ్బంధంలో 191 గ్రామాలు చిక్కుకోగా, రహదారులన్ని నీట మునిగి నదులను తలపించాయి. భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 53అడుగులు దాటి ఆదివారం సాయంత్రానికి తగ్గుముఖం పట్టింది.శబరినదికి ఉపనది అయినా సీలేరు నదిపై ఉన్న డొంకరాయి డ్యాం గేట్లు ఎత్తడంతో చింతూరు మండల కేంద్రంతో పాటు శబరినదికి ఇరువైపుల ఉన్న వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకు న్నారు. శనివారం రాత్రి నుంచి వరదతాకిడి పెరగటంతో గోదావరి,శబరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు కంటి మీద కునుకులేకుండా పోయింది.వేలాది కుటుంబాలు సామాగ్రిని ఎగువ ప్రాంతాలకు తరలించి పిల్లా పాపలతో సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.ఒక్క అల్లూరి జిల్లా చింతూరు ఐటిడిఎ పరిధిలోని చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం,ఎటపాక మండలాల్లో మొత్తం 191 గ్రామాలు వరద ముంపునకు గురైనట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. గోదావరికి భద్రాచలం వద్ద 58.5అడుగుల ఎత్తులో వరద వచ్చినప్పుడు వరదముప్పునకు గురయ్యే గ్రామాలు ఈసారి 53అడుగుల వద్దే శబరి నది ప్రభావంతో మునిగిపోయాయి.

నాలుగు మండలాల్లో 35746 కుటుంబాలు ముంపునకు గరైనాయి. వీటితో పాటు దేవిపట్నం మండలంలోని చాలా గ్రామాలు నీటమునిగాయి. గోదావరి, శబరి నదుల ఎగువ ప్రాంతాల్లో ఉన్న మొత్తం ప్రాజెక్టుల్లో కేవలం మూడు ప్రాజెక్టులు తప్ప అన్ని ప్రాజెక్టులు నిండుకుండలా ఉన్నాయి.గోదావరి,శబరి వాటి ఉపనదుల పరివాహ ప్రాంతాల్లో తుఫాన్లు,భారీ వర్షాలు సంభవిస్తే పెనుప్రమాదం పొంచిఉంది.ఇప్పటి వరకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం మూడవ ప్రమాద హెచ్చరిక అయిన 53 అడుగులను దాటి క్రమంగా తగ్గుతుంది. 1986లో భద్రాచలం వద్ద గోదావరికి అత్యధికంగా 75.60 అడుగులు మేర వరద వచ్చింది.ఈ తరువాత 2022లో 71.30అడుగులు వరద స్థాయి వచ్చింది.ఈ ఏడాది అంతకంటె అధిక వర్షపాతం నమోదుకావటం, పోలవరం బ్యాక్ వాటర్ ప్రభా వంతో ఇంకా భారీ వరదలు వస్తాయన్న భయం మాత్రం ముంపు గ్రామాల ప్రజల వెన్నులో వణుకు పుట్టిస్తుంది.ఇప్పటి వరకు వచ్చిన వరదలను పెద్దగా లెక్కలోకి తీసుకోకపోయినా రానున్న రోజుల్లో ప్రమాదం మాత్రం పొంచి ఉంది.శబరి నది ప్రభావంతో ఒక్క రోజులో ముంపు గ్రామాల సంఖ్య 191 చేరింది.

దాదాపు 10రోజులుగా గోదావరి,శబరి నదుల్లో వరద పెరగటం,తగ్గటంతో ప్రజలు,అధికారులు సైతం తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. 191 గ్రామాలు ముంపునకు గురి అవ్వగా

>>2

సహాయక చర్యలో ప్రమాదం

బోటు బోల్తాపడి యువకుడి దుర్మరణం

3లో

## తెలంగాణ, ఎపి కర్ణాటక మధ్య కొత్త జాతీయ రహదారి

**విజయవాడ.జులై 28,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ రహదారుల అనుసంధానంలో భాగంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కార్యచరణను వేగంగా అమలు చేస్తోంది.ఇందులో భాగంగా పలు నూతన జాతీయ రహదారులను ఏర్పాటు చేస్తోంది. 'మాస్టర్ ప్లాన్ ఫర్ నేషనల్ హైవేస్ విజన్-2047' జాతీయ రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుంది. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్- కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ నూతన జాతీయ రహదారి నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు భవిష్యత్తులో ట్రాఫిక్ అవసరాల కోసం మరో జాతీయ రహదారి అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ - బెంగళూరు మధ్య ప్రస్తుతం నాలుగు వరుసల హైవే ఉంది. అదనంగా నూతన రహదారిని నిర్మించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. 'మాస్టర్ ప్లాన్ ఫర్ నేషనల్ హైవేస్ విజన్-2047'లో ఈ రహదారిని నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించింది.

నాగ్‌పూర్- హైదరాబాద్ - బెంగళూరు నగరాల మధ్య రాకపోకలను మరింతగా పెంచాలని కేంద్రం రెండేళ్ల కిందట నిర్ణయించింది. ప్రయాణ సమయాన్ని మరింతగా తగ్గించేలా ఈ మేరకు రహదారిని అందుబాటులోకి తీసుకురావాలన్నది వ్యూహం..నాగ్‌పూర్ నుంచి బెంగుళూరు వరకు జాతీయ రహదారి నిర్మాణానికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి అయింది హైదరాబాద్ నుంచి బెంగుళూరునుకూడా అనుసంధానించాలని నిర్ణయించింది. అందుకోసం సవివర నివేదిక (డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు- డిపిఆర్)ను రూపొందించేందుకు కసరత్తు చేపట్టింది.

>>2

## ఢిల్లీలో ఘోరం ఐఎఎస్ స్టడీ సెంటర్‌లోకి వరద నీరు

### తెలంగాణ విద్యార్థిని సహా ముగ్గురు మృతి



తానియా సోని (ఫైల్)

**న్యూఢిల్లీ,జులై 28:** దేశరాజధాని నగరంలో రావూస్ ఐఎఎస్ అకాడమీలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. సివిల్స్ సాధించాలన్న కలతో శిక్షణ కోసం వచ్చి ఇలా ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలిచివేసింది. భారీ వర్షాలతో కోచింగ్‌సెంటర్ బేస్‌మెంట్‌లోకి భారీగా వరదనీరు పోటెత్తడంతో తెలంగాణకు చెందిన తానియా సోని, యుపికి చెందిన శ్రేయా యాదవ్, కేరళకు చెందిన నవీన్ డెల్విన్‌లు ప్రాణాలు కోల్పోయారు. సివిల్ సర్వీసెస్‌పై ఇష్టంతోనే ఏప్రిల్‌లో శ్రేయా యాదవ్ ఘజియాబాద్‌నుంచి ఢిల్లీకి వచ్చినట్లు ఆమె కుటుంబసభ్యులు వాపోతున్నారు. ఆమె మరణ వార్తను వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఘటనలో కోచింగ్ సెంటర్ అధికార యంత్రాంగం తీరును శ్రేయ అంకుల్ శుభాంగ్ యాదవ్ తీవ్రంగా తప్పుపట్టారు. నిన్న సాయంత్రం టివిలోన్యూస్ చూస్తుంటే ఈఘటన తెలిసిందని, వెంటనే శ్రేయకోసం కాల్‌చేసా కాని మాట్లాడలేకపోయానని అటు కోచింగ్‌సెంటర్‌కానీ, ఇటు అధికారులు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, తీరా మార్చురీ దగ్గరకువెళ్లి మృతదేహాలను గుర్తించేందుకు చూపించాలని అడిగితే నిరాకరించారని, ఇది పోలీస్ కేసు అని చెప్పారు. చివరికి

>>2



## 'ఉచిత బస్సు'పై నివేదిక రెడీ

- ఆర్టీసీపై నెలకు రూ. 250 కోట్ల అదనపు భారం
- పథకంపై నేడు సిఎం సమీక్ష

**విజయవాడ, జులై28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ప్రచారం సమయంలో 'సూపర్ సిక్స్' పేరిట ఇచ్చిన హామీల్లో అత్యంత ప్రాధాన్యత అంశం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ పథకం అమలుపై ఆర్టీసి అధికారులు అధ్యయన నివేదికను సిద్ధం చేశారు. ఈ నివేదికను అనుసరించి ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఎపిఎస్‌ఆర్టీసికి నెలకు రూ.250 కోట్ల వరకు భారం పడుతుందని అంచనాగా ఉంది. ఇప్పటికే ఈ పథకం అమలుచేస్తున్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లిన అధికారులు అక్కడ ఏయే బస్సుల్లో ఉచిత సదుపాయం కల్పిస్తున్నారు. ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ ఎలా తదిత రాలన్నీ అధ్యయనం చేశారు. సిఎం చంద్రబాబు ఆర్టీసి, రవాణా శాఖలపై సోమవారం నిర్వహించ నున్న సమీక్షలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుపై కీలక చర్చ జరగనుంది.

ఈ నేపథ్యంలో అధికారులు ముందుగా నివేదికను రూపొందించారు. ఎపిఎస్‌ఆర్టీసిలో నిత్యం సగటున 36-37 లక్షల మంది ప్రయాణిస్తున్నారు.ఇందులో 40 శాతం మంది అంటే 15 లక్షల వరకు మహిళలు ఉంటున్నారు. వీరికి ఉచిత ప్రయాణం అమలుచేయాల్సి ఉంటుంది. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు, హైదరాబాద్ నగరంలో తిరిగే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లోనూ ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నారు. కర్ణాటకలోనూ గ్రామీణ ప్రాంతాల్లో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో, బెంగుళూరులోని సిటీ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణించే విధానం అమలు చేస్తున్నారు. తమిళనాడులో చెన్నై, కోయంబత్తూరు నగరాల్లోని సిటీ సర్వీసుల్లో మాత్రమే మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు.

ఎపిలో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులతో పాటు, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోని సిటీ ఆర్డినరీ, మెట్రో సర్వీసుల్లో ఉచిత సదుపాయం కల్పించేందుకు వీలుంది. తెలంగాణ, కర్ణాటకల్లో మహిళలకు జీరో టికెట్ జారీ చేస్తు న్నారు. ఆటికెట్‌పై ఛార్జీ సున్నాఅనేఉన్నా టికెట్లిచ్చే యంత్రంలో మాత్రం అసలు ఛార్జీ నమోదవు తుంది. ఇలా మహిళలకు జారీచేసిన సున్నా టికెట్ల మొత్తం విలువను ఆర్టీసీ అధికారులు లెక్కించి రీయింబర్స్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాది స్తున్నారు. తెలంగాణ, కర్ణాట

>>2



భారీ చేపను సముద్రం నుండి క్రేన్ సహాయంలో బయటకు తీస్తున్న దృశ్యం

## 1500 కిలోల భారీ చేప

### మచిలీపట్నం సముద్రంలో లభ్యం

### కొనుగోలు చేసిన చెన్నై వ్యాపారులు

3లో



ఆదివారం అనంతపురంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఎపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ

## సచివాలయ ఉద్యోగులకు అండగా ఉంటాం

### వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

### గత ప్రభుత్వం అనేక రకాలుగా ఉద్యోగులను వేధించింది

### ఎపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ

**అనంతపురం న్యూటౌన్, జులై 28 ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగుల సమస్యలపై కలిసి కట్టుగా పోరాడుదామని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యాయ, ఉద్యోగుల, కార్మికుల, పెన్షనర్ల ఐక్య వేదిక ఛైర్మెన్ కె.ఆర్,సూర్యనారాయణ వెల్లడిం చారు. ఆదివారం నగరంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో గ్రామ-వార్డు సచివాలయల ఉద్యోగుల రాష్ట్ర సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. మొదట నగరంలో భారీ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం సచివాలయ ఉద్యోగులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ...సచివాలయ వ్యవస్థ గత ప్రభుత్వ హాయంలో ఎలాంటి దిశా నిర్దేశం లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందని విమర్శించారు. సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను లీగలైజేషన్, సర్వీసు రూల్స్, ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు వర్తించకుండా నూతన విధానాలతో వారిని తీవ్ర నిర్ల క్ష్యం చేశారని మండిపడ్డారు. సచివాలయ వ్యవస్థలో ఉద్యోగాలు సాధించిన వారికి ప్రత్యేకమైన టెస్టులు నిర్వహించి వారికి ఇబ్బందులను ఎదుర్కొనేలా చేశార న్నారు. ఆటెస్టులు ప్రస్తుతండున్న ఆర్డీవోలు

>>2

29-7pg2exHMNWJQE.qxd:29-7pg2exHMNWJQE.qxd 01/01/01 7:49 AM Page 1





చింతూరులో నీటమునిగిన ప్రధాన రహదారి

# పల్లెలు విలవిల

>> మరో 135 గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. కూనవరం-వి.ఆర్.పురం మండలాలను కలిపే శబరి వంతెన నీటమునిగింది. శబరి నది ప్రభావంతో చింతూరు మండల కేంద్రంతో పాటు చింతూరు మండలంలోని పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా, కూనవరం, వి.ఆర్. పురం మండలాల్లో శబరినది ప్రభావం తీవ్రంగా ఉంది. కూనవరం, వి.ఆర్.పురం మండల కేంద్రాలు నీటిమునిగాయి. చింతూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారి నీటిమునిగిపోయింది. చింతూరు నుండి చట్టి గ్రామాలను కలిపే రహదారితో పాటు యన్.హెచ్. 30, యన్.హెచ్. 326పూర్తిగా వరదనీటిలో మునిగిపోయాయి. భద్రాచలం నుంచి విలీన మండలాలతో పాటు ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్‌లను కలిపే అన్ని మార్గాలు వరదనీటి చిక్కుకున్నాయి. శబరినదికి భారీగా వరద చేరటంతో ఎక్కడి వాహనాలు అక్కడే చిక్కుబడి పోయాయి. అధికారులు, లాంచిలు పడవల సహాయంతో సహాయక చర్యలను చేపట్టగా స్థానికులు, జెకె ట్రస్ట్, వివిధ యూనియన్లు మునిగిపోతున్న ప్రజల ఇండ్ల నుండి సామాగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు వేలకుటుంబాలు పునరావా కేంద్రాలు తరలిపోయాయి అంటె పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టె అర్థం చేసుకోవచ్చు. వరదలతో విసిగి వేశారిన ప్రజలు ఇక ఇబ్బందులు మేము పడలేం. ఈ నరకం మాకొద్దు. పరిహారం ఇవ్వండి పంపించండి అంటు నాలుగు మండలాల్లోని అనే గ్రామాల్లో వరదనీటిలో దిగి ఆందోళన చేపట్టారు. చింతూరులో ప్రధాన రహదారిపై ప్రజలు ఆందోళనకు దిగటంతో అక్కడకు చేరుకున్న చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య ప్రజలతో మాట్లాడి వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోతామని హామి ఇచ్చారు. ఇప్పటికే ముంపు మండలాల్లో వరద పరిస్థితిని చక్క దిద్దటానికి రూ॥5కోట్ల నిధులు విడుదల చేయగా, బియ్యం, నిత్యావసరాలు, ఇతర సౌకార్యాలతో పాటు ముంపునకు గురైన ప్రతి కుటుంబానికి రూ॥3వేల నగదు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారిచేసింది. ఇలా వరద పేరుతో ఎటా ప్రభుత్వానికి రూ॥10 నుంచి 20కోట్ల వృదా ఖరు పెట్టాల్సి రాగా, వందల కోట్ల ఆస్తి నష్టం సభవిస్తుంది. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటె ఆగష్టు నెలను తలుచుకోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇది గోదావరి, శబని నదుల ఉగ్రరూపంతో వరద ప్రభవిత గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితి.

# కొత్త జాతీయ రహదారి

>> ఈ మేరకు డిపిఆర్ తయారీకి గుత్తేదారును ఎంపిక చేసేందుకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ టెండర్లు ఆహ్వానించింది. టెండర్ల దాఖలుకు ఈ ఏడాది సెప్టెంబరు 12వ తేదీ తుది గడువుగా నిర్ణయించింది. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని నూతన మార్గాన్ని ఆరు వరుసల్లో నిర్మించాలన్నది ప్రతిపాదన. తొలుత 12 వరుసల రహదారి నిర్మాణం చేపట్టాలన్న ప్రతిపాదన వచ్చినప్పటికీ ఆరు వరుసలకే పరిమితమైనట్లు ఉన్నతాధికారి చెప్పారు. అయితే ఒకేసారి ఆరు వరుసలుగా నిర్మిస్తారా? తొలుత నాలుగు వరుసలు నిర్మించి, తర్వాత మరో రెండు వరుసలను విస్తరిస్తారా? అన్నది ప్రస్తుతానికి స్పష్టత లేదు. డిపిఆర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రం తుది నిర్ణయం తీసుకుంటుందని ఆ అధికారి వివరించారు.

# నిర్మూలనే లక్ష్యం

>> మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కు తీసుకువెళ్లాడు. రాష్ట్రంలో నేడు ప్రభుత్వ అత్యవసర ఖర్చులకూ నిధులు లేవు.. అప్పుల కోసం కార్పొరేషన్లు పెట్టాడు. పిఎఫ్ వంటి ఉద్యోగుల సొమ్మునూ ఇతర విభాగాలకు తరలించాడు. వాళ్లు దాచుకున్న సొమ్మును లాగేశారు. రాష్ట్రంలో 1,75 లక్షల ఎకరాల భూమిని కొట్టేశారు. 5 ఏళ్లలో రూ.40వేల కోట్ల విలువైన భూములు మింగేశారు. మద్యం పాలసీని మార్చి డిస్టలరీలు అన్నీ హస్తగతం చేసుకున్నారు. అయిదు రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గత ప్రభుత్వ విధానాలు ఇప్పటి ఆర్థిక పరిస్థితులు, సంపద సృష్టి తదితరంశాలు చర్చించామన్నారు. కేంద్ర ఆర్థిక ప్రణాళికలో మన రాష్ట్రానికి కీలకంగా అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణ వేగానికి సహకరించే విధంగా రూ.15వేల కోట్లు కేటాయించింది. నీతి ఆయోగ్ సమావేశంలో తాము పోలవరం నిర్మాణానికి రూ.12500కోట్లు నిధులు కేటాయింపుతో పాటు, కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణానికి ప్రతిపాదన చేసామన్నారు. గత ప్రభుత్వ హయంలో పెట్టుబడులు ఆగిపోయాయి. సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోయాయన్నారు. ప్రాజెక్టులపై మూలధన వ్యయం 56శాతం తగ్గించారన్నారు. శ్వేత పత్రాలతో ఏపీకి జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. రివర్‌టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర నష్టం చేసారు. మూడు రాజధానుల పేరుతో ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. 2018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ మారింది. 2019-24 మధ్య ఏపీ ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది. ఇసుక, ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలును ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉన్నామన్నారు.

16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. లాండ్‌టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసామన్నారు. ఆదాయ వృద్ధి పరిమితంగా ఉన్నప్పటికి ఖర్చులు అపరిమితంగా ఉన్నాయన్నారు. అప్పులు చెల్లింపు బాధ్యతలు బాగా పెరిగాయన్నారు. సామాజిక భద్రత పెన్షన్లను రూ.4వేలు పెంచామన్నారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలన్నారు అమరావతి, పోలవరం, ఇంధనశాఖ, రెవెన్యూ, ఆర్థికశాఖ, శాంతిభద్రతలు, ఇసుక అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేసామన్నారు. ప్రజలందరికి అందుబాటులో ఉంచేందుకు వీలుగా అంతర్జాలం ఉంచామన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా తమ ప్రభుత్వ అభ్యున్నతి బాటలో అడుగులు ముందుకు వేస్తోందన్నారు, ఎపి అంటేనే అమరావతి, పోలవరమన్నారు. ఈ విషయాన్ని అందరు గమనించి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

# స్టడీ సెంటర్‌లోకి వరద నీరు

>> మృతుల్లో శ్రేయా యాదవ్‌పేరు ఉన్న పేపర్‌ని చూపించాని వాపోయారు. ఇదిలా ఉంటే కోచింగ్ సెంటర్‌లో ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతి ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీపోలీసులు వేరువేరు బృందాలు ఏర్పాటుచేసారు. కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను పోలీసులు అరెస్టు చేసారు. హత్యానేరంతోపాటు పలు సెక్షన్లకింద రాజేందర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదుచేసినట్లు డిసిపి హర్షవర్ధన తెలిపారు. అభిషేక్‌గుప్తా, కోఆర్డినేటర్ దేశ్‌పాల్‌సింగ్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. బేస్‌మెంట్ నుంచి మూడు మృతదేహాలను తీసామన్నారు. మృతుల కుటుంబాలకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. స్టోర్‌రూమ్‌ను లైబ్రరీగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. భారీ వర్షాలతో వరదసంభవించిన సమయంలో 18 మందికిపైగా విద్యార్థులు అక్కడ ఉన్నారని, బేస్‌మెంట్‌గేట్ మూసివేసినా వరదనీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో నీరు లోపలికి ప్రవేశించిందన్నారు. ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజి పరిశీలిస్తున్నామని, ఇన్‌స్టిట్యూట్‌కు సమీపంలోని వ్యక్తులను గుర్తించి వారిని ప్రశ్నిస్తున్నట్లు డిసిపి తెలిపారు. స్టడీ సర్కిల్‌వద్ద వందల సంఖ్యలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కోచింగ్‌సెంటర్ నిర్వాహ కులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఐదు ఫైరింజన్ల సాయంతో వరదనీటిని తొలగించారు. కొన్ని గంటల తర్వాత తానియా, శ్రేయ నవీన్‌ల మృతదేహాలను వెలికి తీసారు.



పారిస్ ఒలింపిక్స్‌కు హాజరైన నటుడు రామ్‌చరణ్ అభిమానులతో కలిసి ఫోటోకు ఫోజ్ ఇచ్చిన దృశ్యం

# మార్పులు చేయొద్దు

>> బియ్యం ఇస్తున్నదని ఇందులో ఏ ఆహారపదార్థాన్ని పెంచకూడదు తగ్గించకూడదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అన్ని రాష్ట్రాల్లో నూరుశాతం అమలుచేయాలని, కానీ కేంద్ర పథకాల్లో ఎలాంటి మార్పులుచేయవద్దని బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులు, డిప్యూటి సిఎంలకు సూచించారు. ప్రభుత్వపథకాలు నిశితంగాపరిశీలించి ప్రజలపై ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సిద్ధంచేస్తుందని అందుకే అందులో ఎలాంటి మార్పులు చేయవద్దని ప్రధాని వెల్లడించారు. బిజెపి పాలితరాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమపథకాలు విస్తృత వ్యాప్తిలో ఉండాలని ఆ అవసరం పార్టీకి ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని చెప్పారు. వీటిని సుపరిపాలనకు ఉదాహరణలుగా చెప్పాలని తెలిపారు. సమాజంలోనివివిధ వర్గాలకు ముఖ్యంగా పేదలకు సాయం చేసేందుకు బిజెపిపాలిత ప్రభుత్వాలుచేస్తున్న ప్రయత్నాలను ప్రధాని ప్రస్తావించినట్లు సంబంధిత వర్గాలుతెలిపాయి. ముఖ్యమంత్రుల మండలి సమావేశానికి యుపినుంచి యోగి ఆదిత్యనాథ్, అస్సాం నుంచి హిమంతబిశ్వశర్మ, రాజస్థాన్‌నుంచి భజన్‌లాల్‌శర్మ, ఒడిశానుంచి మోహన్‌చరణ్‌మాఝీ, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, హర్యానా, మణిపూర్, ఛత్తీస్‌ఘర్ సిఎంలు హాజరయ్యారు.

# కాలిఫోర్నియాలో ఆగని కార్చిచ్చు!

**కాలిఫోర్నియా, జులై 28:** ఉత్తర కాలిఫోర్నియాలో ఒక వ్యక్తి చేసిన పనితో మొదలైన కార్చిచ్చు 'ది పార్క్‌ఫైర్' అంత్యంత వేగంగా వ్యాపిస్తోంది. గంటలకు 20 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం చొప్పున అడవిని కాల్చి బూడిద చేస్తోంది. ఒక వ్యక్తి కావాలని అడవికి నిప్పు పెట్టడంతో నాలుగు రోజుల క్రితం ఈ కార్చిచ్చు. మొదలైనట్లు అనుమానాలున్నాయి. ఓ వ్యక్తి కాలిపోతున్న కారును రోడ్డు పక్కకు దొర్లించడంతో మంటలు మొదలైనట్లు సమాచారం. దాంతో 42ఏళ్ల అనుమానితుడిని అరెస్టు చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకు ఇది ఈశాన్య చికోలో 3,48,000 ఎకరాలను దహనం చేసింది. కాలిఫోర్నియాలోని బుట్టే టెహమ్మా కౌంటీ స్టేట్ ఎమర్జెన్సీ ప్రకటిస్తున్నట్లు గవర్నర్ గవిన్ న్యూసమ్ ప్రకటించారు. ఇప్పటి కార్చిచ్చును అర్పేందుకు దాదాపు 2,500మంది అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నా పెద్దగా పురోగతి లేదు. 16 హెలీకాప్టర్లను మోహరించారు. ముఖ్యంగా ఎత్తైన కొండలు, గాలుల కారణంగా అదీనిని అడ్డుకోవడం కష్టంగా మారింది. కొన్ని చోట్ల మంటల సుడులు ఏర్పడుతున్నాయి. ఈ ఏడాది కాలిపోర్నియాలో రాష్ట్రంలో ఎదుర్కొన్న అదిపెద్ద కార్చిచ్చు ఇదే. కాల్‌ఫైర్ సంస్థ కమాండర్ బిల్లీ సీ మాట్లాడుతూ ఈ మంటలు గంటకు పైగా 5,000 ఎకరాలకు వ్యాపిస్తున్నాయని చెప్పారు. అగ్నిమాపక సిబ్బంది సంఖ్యను మూడు రెట్లు పెంచినట్లు వెల్లడించారు అయినా సరిపోవడం లేదని చెప్పారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో భారీగా గడ్డి పెరగడంతో దళాలు ముందుకు వెళ్లలేకపోతున్నాయి. ఒక్కరోజు 1.5 లక్షల ఎకరాలు కాలిపోయినట్లు వెల్లడించారు. కాగా, ప్రస్తుతం వందల సంఖ్యలో కార్చిచ్చులు అమెరికా, కెనడాల్లో వ్యాపించాయి. ది నేషనల్ ఇంటర్ ఏజెన్సీ ఫైర్ సెంటర్ ప్రస్తుతం అమెరికాలోని పశ్చిమ తీరంలో వ్యాపించిన 102 కార్చిచ్చులపై దృష్టి పెట్టింది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 28/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 921565
2nd Prize Rs.7000/- 27294
3rd Prize Rs.3500/-
24042 36828 48911 52584 57229
60352 70169 77500 80299 98540
4th Prize Rs.200/-
1092 1692 3177 3922 4530
4867 6293 6444 7747 8914
5th Prize Rs.100/-
0213 0610 1998 4887 6053
7085 7483 7885 8367 8964
6th Prize Rs.50/-
0079 1734 3420 5354 6946 8307
0113 1812 3470 5419 6947 8312
0118 2341 3526 5425 7138 8558
0387 2405 3563 5484 7158 8746
0587 2436 3689 5588 7185 8848
0658 2451 3927 5648 7289 8940
0760 2462 4178 5714 7385 9177
0855 2640 4227 5767 7573 9201
1044 2714 4291 6000 7643 9278
1128 2719 4307 6054 7648 9283
1202 2810 4478 6358 7728 9332
1245 2846 4512 6485 7763 9336
1296 2906 4782 6684 7821 9568
1602 3153 4860 6701 7867 9610
1604 3316 5167 6791 7935 9925
1679 3337 5281 6816 8020
1717 3374 5340 6865 8282

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 985504
2nd Prize Rs.7000/- 79666
3rd Prize Rs.3500/-
04936 15380 20168 20814 21462
34330 56349 73323 80904 97946
4th Prize Rs.200/-
0231 1582 2725 2831 3880
4258 4782 5500 6300 9071
5th Prize Rs.100/-
0679 3076 3338 4472 5384
5411 5911 7334 8110 8700
6th Prize Rs.50/-
0040 1511 3407 5426 7898 8926
0097 1634 3419 5618 7972 8956
0264 2010 3562 5951 8033 9045
0452 2074 3657 6109 8243 9072
0458 2234 3855 6173 8264 9153
0665 2366 4413 6256 8272 9406
0680 2502 4489 6318 8322 9485
0751 2560 4559 6345 8347 9531
0829 2606 4861 6512 8359 9574
0886 2635 4901 6851 8380 9656
0887 2706 4930 6889 8526 9760
0969 2766 5090 7072 8573 9771
0976 2925 5105 7133 8626 9774
1085 2944 5225 7141 8661 9956
1329 3003 5247 7362 8724 9999
1419 3018 5259 7678 8725
1449 3215 5313 7762 8903

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 548983
2nd Prize Rs.7000/- 60014
3rd Prize Rs.3500/-
01387 03410 16767 28906 38023
41286 66502 68064 75631 99462
4th Prize Rs.200/-
0521 1857 2138 2249 3499
6495 6933 8465 9754 9849
5th Prize Rs.100/-
0715 1032 1065 1717 1781
2667 4856 6276 7649 7833
6th Prize Rs.50/-
0033 2011 3809 5897 7147 9069
0088 2270 4026 5974 7181 9168
0295 2485 4079 6052 7318 9176
0600 2544 4287 6062 7349 9262
0664 2604 4434 6180 7678 9277
0682 2790 4437 6237 7877 9448
0728 2801 4628 6248 7921 9475
0987 2851 4824 6268 8228 9513
1006 2917 4899 6305 8270 9537
1024 2988 5074 6383 8474 9646
1105 3118 5206 6462 8597 9699
1199 3204 5210 6534 8599 9702
1262 3215 5353 6582 8651 9913
1352 3328 5576 6698 8655 9983
1423 3336 5804 6986 8748 9985
1592 3416 5850 6999 9021
1686 3629 5886 7001 9068

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 412415
2nd Prize Rs.7000/- 12394
3rd Prize Rs.3500/-
15041 42361 46736 60079 69689
72280 75696 83707 92762 95845
4th Prize Rs.200/-
0598 1266 4427 4517 4631
4758 4861 6025 6332 6433
5th Prize Rs.100/-
0102 1773 2841 2901 4651
6272 7090 7966 8585 9687
6th Prize Rs.50/-
0021 2309 3896 5134 6793 8928
0042 2375 3954 5294 6971 9059
0196 2647 4128 5405 7130 9102
0473 2659 4173 5440 7253 9129
0677 2665 4219 5530 7388 9171
0729 2689 4253 5569 7629 9179
0891 2868 4367 5584 7734 9303
0907 2884 4370 5700 8070 9476
0995 2949 4402 5936 8171 9507
1018 2988 4508 6008 8275 9512
1090 2995 4522 6009 8403 9659
1115 2997 4549 6110 8413 9700
1144 3155 4563 6349 8502 9898
1171 3445 4641 6573 8587 9903
1275 3456 4738 6576 8661 9960
1360 3548 4899 6587 8776
1584 3734 5093 6599 8814

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 472663
2nd Prize Rs.7000/- 98347
3rd Prize Rs.3500/-
20133 22519 26744 27838 58311
67854 69815 82298 84611 91205
4th Prize Rs.200/-
0648 1324 1663 2314 3182
3193 5565 6278 7620 9953
5th Prize Rs.100/-
0057 0402 1110 1635 1963
2334 2834 4542 8049 8186
6th Prize Rs.50/-
0580 2252 4495 6464 7424 8435
0724 2385 4758 6612 7575 8541
0781 2430 4813 6703 7583 8780
0961 2469 4834 6748 7715 8896
1003 2634 4991 6830 7860 9049
1230 2681 5099 6844 7907 9163
1576 2800 5108 6878 8048 9165
1672 3056 5319 6881 8053 9322
1687 3087 5361 6926 8069 9476
1733 3222 5626 6955 8101 9526
1752 3589 5770 7012 8134 9656
1817 3776 5815 7064 8194 9753
1921 3817 5946 7096 8212 9780
1954 3972 6112 7130 8388 9835
2035 4211 6145 7196 8390 9898
2069 4335 6238 7206 8394
2160 4461 6353 7255 8398

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 316262
2nd Prize Rs.7000/- 18979
3rd Prize Rs.3500/-
02423 07440 30573 55008 63584
67493 82412 92143 97396 99958
4th Prize Rs.200/-
2294 3626 3657 3992 5396
6452 8601 8974 9336 9929
5th Prize Rs.100/-
0226 0295 3201 3951 7248
8001 8174 8747 9228 9880
6th Prize Rs.50/-
0007 2058 3579 4935 6780 8408
0043 2246 3588 4971 6899 8421
0194 2431 3754 5055 6913 8424
0460 2542 3824 5104 7032 8667
0579 2599 3843 5316 7237 8768
0654 2621 3902 5412 7313 8873
0877 2758 4101 5431 7372 8877
0992 2771 4119 5656 7457 8955
1165 2843 4121 5771 7481 9115
1171 2959 4130 5900 7557 9207
1206 3293 4135 5984 7634 9233
1502 3357 4259 6030 7908 9278
1537 3363 4372 6263 7921 9353
1566 3415 4482 6408 7943 9568
1668 3549 4559 6594 7982 9708
1746 3552 4717 6653 7987
2040 3555 4751 6769 7999

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 136942
2nd Prize Rs.7000/- 84648
3rd Prize Rs.3500/-
05349 44292 45905 50759 54080
60314 74658 75768 79929 83769
4th Prize Rs.200/-
0544 1395 1596 1885 3119
3603 3754 4866 7368 8764
5th Prize Rs.100/-
0344 3187 4872 6720 7049
7267 7523 8179 8382 9904
6th Prize Rs.50/-
0004 1745 3216 4863 6883 8711
0028 1846 3236 4958 6905 8755
0102 1869 3240 5300 7177 8839
0166 1875 3308 5376 7207 8860
0181 1933 3459 5439 7224 9027
0412 2080 3690 5456 7424 9069
0677 2088 3950 5842 7658 9121
0740 2304 4026 5865 7855 9195
0752 2456 4090 5934 7874 9268
0864 2458 4124 5962 7886 9401
1146 2489 4188 6000 8059 9408
1181 2538 4383 6091 8110 9461
1203 2766 4630 6269 8231 9591
1333 2835 4749 6353 8262 9694
1480 2960 4796 6407 8414 9991
1690 2985 4837 6624 8536
1693 3151 4842 6722 8622

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 965530
2nd Prize Rs.7000/- 38235
3rd Prize Rs.3500/-
06011 27947 29714 36268 55361
57442 73057 92206 92652 97809
4th Prize Rs.200/-
0567 0705 2189 3553 4638
6349 6841 7436 8066 9915
5th Prize Rs.100/-
0338 1982 2434 2876 5014
5876 6873 7573 8534 9401
6th Prize Rs.50/-
0010 1528 3700 5401 6848 8985
0091 1923 3876 5467 7003 9007
0183 2096 3902 5485 7110 9022
0223 2242 3929 5516 7136 9167
0305 2257 3940 5521 7139 9238
0384 2295 4084 5525 7228 9275
0402 2466 4157 5754 7667 9278
0505 2636 4273 5778 7718 9309
0545 2779 4366 5861 8050 9348
0653 2867 4372 6147 8136 9443
0938 3131 4709 6328 8345 9473
0946 3237 4711 6393 8386 9502
0947 3347 4937 6467 8391 9506
1131 3485 5053 6502 8420 9970
1275 3548 5065 6592 8449 9993
1291 3572 5091 6778 8621
1502 3601 5382 6843 8679

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 638549
2nd Prize Rs.7000/- 95447
3rd Prize Rs.3500/-
16132 16534 27385 49592 49796
51492 62456 73520 84395 95245
4th Prize Rs.200/-
0176 0879 1039 3293 4646
6585 7463 8091 8297 9128
5th Prize Rs.100/-
1435 3142 3460 5117 5223
6546 8370 8674 8834 9607
6th Prize Rs.50/-
0221 1866 3695 5045 6310 8519
0234 2224 3803 5214 6463 8683
0280 2290 3848 5270 6500 8684
0357 2517 4079 5460 6996 8835
0659 2656 4092 5550 7007 8924
0708 2693 4407 5649 7304 8968
0757 2718 4537 5691 7426 8979
0895 2759 4539 5731 7538 9362
0910 2760 4593 5778 7547 9455
0990 2893 4628 5822 7575 9467
1023 2933 4649 5839 7717 9499
1291 2937 4683 5843 7750 9631
1339 3093 4742 5908 7803 9760
1366 3246 4752 5913 7861 9872
1451 3430 4766 5963 8002 9997
1493 3437 4888 5993 8106
1590 3629 4969 6125 8208

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 761931
2nd Prize Rs.7000/- 94519
3rd Prize Rs.3500/-
15821 26572 37949 48423 48890
59626 61325 72292 72645 83510
4th Prize Rs.200/-
0625 1260 1278 3682 3741
3900 7290 8067 8281 8451
5th Prize Rs.100/-
0292 1223 2069 3981 4944
5169 5989 6068 6741 7477
6th Prize Rs.50/-
0216 2447 4257 5873 7551 8966
0530 2483 4304 5874 7605 9061
0741 3120 4316 6101 7716 9072
0745 3247 4345 6140 7845 9098
0790 3425 4509 6214 7910 9107
1450 3505 4759 6273 8040 9131
1545 3530 4782 6346 8178 9375
1699 3607 4867 6548 8203 9430
1909 3699 5026 6982 8298 9549
1976 3722 5044 7054 8459 9566
1986 3828 5295 7058 8521 9708
2205 3904 5423 7097 8578 9711
2238 3962 5448 7143 8621 9809
2260 3994 5494 7277 8622 9824
2280 4018 5511 7397 8668 9861
2310 4053 5532 7402 8694
2362 4213 5759 7412 8877

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:28/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 288906
2nd Prize Rs.1000000/- 656331
3rd Prize Rs.7000/- 27684
4th Prize Rs.3500/-
09810 22769 24987 45305 53460
54229 67460 70520 83663 83747
5th Prize Rs.200/-
3239 3669 4060 4187 5001
7680 8626 8635 9046 9658
6th Prize Rs.100/-
1194 3225 5309 6007 7864
9053 9249 9762 9777 9981
7th Prize Rs.50/-
047 184 204 364 450
524 672 711 867 955
8st Prize Rs.100000/- 288906
9st Prize Rs. 50000/- 88906
10st Prize Rs. 30000/- 8906
11st Prize Rs. 1000/- 906
12st Prize Rs. 100/- 06
13st Prize Rs. 10/- 6

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 857918
2nd Prize Rs.1000000/- 742249
3rd Prize Rs.7000/- 43522
4th Prize Rs.3500/-
10938 12752 15995 28500 44590
50029 61510 64757 67195 97155
5th Prize Rs.200/-
1823 2022 2807 3975 6009
6338 6655 7301 7931 8071
6th Prize Rs.100/-
0013 0833 4329 4350 5638
6696 6994 7473 9582 9812
7th Prize Rs.50/-
017 109 213 339 485
560 643 712 879 911
8st Prize Rs.100000/- 857918
9st Prize Rs. 50000/- 57918
10st Prize Rs. 30000/- 7918
11st Prize Rs. 1000/- 918
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8


# పాత పథకాలకు కొత్త పేర్లు..

>> మహనీయుల పేర్లు పెట్టడం సముచితమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు మహనీయులు పేర్లు పెట్టిన సిఎం చంద్రబాబు, మానవ వనరుల మంత్రి లోకేష్‌కు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. తమ నిర్ణయాన్ని స్వాగతించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యామంత్రి నారాలోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలం నుంచి అధికారంలో ఉన్న నేతల పేర్లుతోనే ఆయన సంక్షేమ పథకాలను కొనసాగించడం ఆనవాయితీగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం ఆ ఆనవాయితీకి స్వస్తి చెప్పింది. దేశాధ్యక్ష పదవితో పాటు, ఆంధ్రా విశ్వవిద్యాలయం ఉపసంచాలకునిగా వ్యవహరించిన సర్వేపల్లి రాధాకృష్ణ పేరు పెట్టడం స్వాగతించదగిన విషయంగానే చెప్పాలి. విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చారు. ఆయన పేరిట జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించబడుతుంది. డొక్కా సీతామ్మ గోదావరి జిల్లా ప్రాంతానికి చెందిన ఈ మహనీయురాలు అడిగిన వారికికాదనకుండా అన్నదానం చేసి. ఖ్యాతి గడించారు. తమిళనాడుకు చెందిన వారైనప్పటికి అబ్దుల్ కలామ్ అజాద్ మన రాష్ట్రంలోనే కేంద్రీకరించి, విజ్ఞానరంగంలోను అంతరిక్ష రంగంలో అనేక అద్భుతాలు సృష్టించారు. రాష్ట్రపతిగా చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారు.

# 'ఉచిత బస్సు'పై నివేదిక రెడీ

>> కల్లో గతంలో ఆర్టీసి బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియా 65-70 శాతం ఉండగా మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాక 95 శాతానికి చేరింది. ఎపిఎస్‌ఆర్టీసిలో ఒఆర్ 69-70 శాతం మధ్య ఉంది. ఉచిత ప్రయాణం అమలైతే అది 95 శాతానికి చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలంగాణ కర్ణాటకల విధానమే ఇక్కడా అమలుచేస్తే ఎపిఎస్‌ఆర్టీసికి నెలకు రూ.250 కోట్ల వరకు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. టికెట్ల రూపంలో వచ్చే రాబడి, స్టూడెంట్, సీజనల్ పాస్‌లు, తదితరాలన్నింటి రూపంలో ప్రతి నెలా ఆర్టీసికి రాబడి తగ్గుతుంది. మరోవైపు ఆర్టీసికి టికెట్ల ద్వారా నెలకు సగటున రూ.500 కోట్లు వస్తుండగా, ఇందులో రూ.220 కోట్ల వరకు డీజిల్‌కే వెచ్చిస్తారు. ఆర్టీసి ఉద్యోగుల జీతాలను ప్రభుత్వం చెల్లిస్తున్నందున రాబడిలో నెలకు సగటున రూ.125 కోట్లు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తే ప్రభుత్వం ఆర్టీసి నుంచి ప్రతి నెలా 25% సొమ్ము తీసుకోకుండా వదులుకోవాలి. మరో రూ.125 కోట్ల వరకు ఆర్టీసికే ప్రభుత్వం రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది. ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం ఎంత పరిధి వరకు అమలు చేయాలి, ఏయే సర్వీసులకు వర్తింపజేయాలనేది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

# ఉద్యోగులకు అండగా ఉంటాం

>> పాస్ కాని పరిస్థితి ఉండేదని దీంతో ఆ పరీక్షను రద్దు చేసేందుకు ఎపిజిఇఎ ముందుండి పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. వివిధ అసోసియేషన్లకు సంబంధించి తాము తప్పుడు మాటలు చెప్పానని, ఎప్పటికీ ఎన్నటికీ ఉద్యోగుల పక్షాన పోరాడిన ఏకైక అసోసియేషన్ తమదేనని స్పష్టం చేశారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగుల గౌరప్రదమైన జీవన విధానానికి ప్రత్యేక దృష్టితో చూడాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వ హాయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన వచ్చింద న్నారు. తనను చంపడానికి కూడా గత ప్రభుత్వం వెనుకాడలేదన్నారు. అన్ని ఒడిదడుకులను ఎదు ర్కొని తాను బలంగా నిలబడి ఆనాటి ప్రభుత్వంతో పోరాటం చేశానన్నారు. నాయకుడికి ఉండాల్సిన ప్రధాన లక్షణాలలో అన్ని లక్షణాలు కలిగి ఉండి ఉద్యోగులకు గౌరవ ప్రదమైన ఔన్నత్యాన్ని అందించే లక్ష్యంతో తాను ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన నిలబడతానన్నారు. ఇతర సంఘాల లాగా ప్రభుత్వాలకు కొమ్ముకాయడం, వారు చెప్పినట్లు తల ఊపడం తనకు చేతకాదన్నారు. కొందరు ప్రభుత్వ పెద్దల మన్ననల కోసం ఉద్యోగులను తాకట్టు పెట్టిన అంశాలు అనేకం ఉన్నాయని, వాటిని ఏనాటికి లెక్కచేయకుండా ప్రభుత్వంతో పోరాడి తమ సమస్యలను పరిష్కరించుకోవడమే లక్ష్యంగా పోరాటాలను సాగిద్దామని పిలుపు నిచ్చారు. ఇతర సంఘాల నాయకుల తప్పుడు మాటలను నమ్మకూడదని పిలుపునిచ్చారు. వివిధ సంఘాలను ఏర్పాటు చేసుకొని ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడడం సబబు కాదన్నారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేం దుకు పోరాడుతానన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు వివిధ శాఖల్లోని రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి కేవలం సచివాలయ వ్యవస్థ ద్వారా 1.36 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి మిగతా ఉద్యోగాలను భర్తీ చేయకుండా మోసం చేసిందన్నారు. సచివాలయ వ్యవస్థ ఏ ఒక్క శాఖకు సంబంధం లేకుండా అనేక శాఖలతో ఏర్పాటు చేయడం ద్వారా వీటికి ఎలాంటి విధి విధానాలు లేకుండా రూపొందించడం ద్వారా 12 శాఖల అధికారులు సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులపై తమ పెత్తనాన్ని చెలాయిస్తున్నారని మండిపడ్డారు. దీనిని అధిగమించేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని సచివాలయ ఉద్యోగుల కోసం పోరాడుతానన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఉద్యోగులు తమ ఎపిజిఇఎకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏన్‌టిఎ రాష్ట్ర అధ్యక్షులు కె.హరికృష్ణ, ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామునాయక్, నగర ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి నాగరాజు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సాంబశివమ్మ, నాగార్జున, ఓబిరెడ్డి, సుధాకర్, మౌలా సాహెబ్, ఈశ్వరయ్య, సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్, వివిధ జిల్లాలకు చెందిన సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-07-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
నవమి సా.5.56
భరణి ఉ.10.54
వర్జ్యం రా.10.38-12.12
దు.ము.12.48-1.40, 2) మ.3.23-4.15
శుభసమయం : ఉ9.00-9.40,
సా.4.30-5.10
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** రుణాలు కొంతవరకు తీరుస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం:** ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** వివాదాలకు కోపతాపాలకు దూరంగా వుండండి. నూతన వస్తు, వస్త్రా, ఆభరణాలు కొనుగోలు.

**కర్కాటకం :** శ్రమపడ్డా ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి వ్యాపారాలు లాభిస్తాయి.

**తుల :** శుభవార్తలు అందుకొంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. విందు, వినోదాలు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

**ధనుస్సు:** వ్యవహారాలలో పురోగతి పొందుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మకరం:** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**మీనం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 41సి నోటీసులిచ్చి మోహిత్‌రెడ్డి పంపేసిన పోలీసులు

## 100 కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదు

## అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసారు

## తుడ మాజీ చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మోహిత్ రెడ్డి

**తిరుపతిరూరల్, జూలై 27 ప్రభాతవార్త:** స్నేహితుడు పెళ్లికి దుబాయి వెళుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని శనివారం బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో తిరుపతి పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. బెంగళూరు ఎయిం పోర్ట్‌లో 4గంటల విచారణ అనంతరం కర్ణాటక పోలీసు స్టేషన్‌లోను విచారణ చేసి ఆదివారం ఉదయం ఎస్వీ యూనివర్శిటీలో పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ పోలీసుస్టేషన్‌లో కొద్దిసేపు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని విచారించి, 41సి నోటీసు జారీ పంపించి వేసారు. ఎప్పుడు విచారణకు పిలిచినా అందుబాబులో ఉండాలని పోలీసులు మోహిత్‌రెడ్డికి సూచించారు. విదేశాలకు వెళ్ళరాదనే షరతులతో విడుదల చేసారు. హైకోర్టు ఉత్తర్వులను గౌరవించి 41సి నోటీసులు జారీ చేసి, పంపడం జరిగిందని డియస్పీ రవిమనోహ రాచ్చారి తెలిపారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అరెస్ట్ తెలిసాక పెద్దఎత్తున వైకాపా శ్రేణులు ఎస్వీ యూనివర్శిటీ పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. అభిమాన నేత అరెస్ట్ నుండి బయటకు రావడంతో వైకాపా శ్రేణులు ఆనందం వ్యక్తం చేసారు.

**100 కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదు: మోహిత్‌రెడ్డి:** అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసి, భయాందోళన కలిగించేలా పోలీసులు వ్యవహరించారని ఇలాంటి కేసులు వందపెట్టిన భయపడే ప్రసక్తే లేదని తుడ మాజీ చైర్మెన్ స్పష్టం చేసారు. ఆదివారం ఎస్వీ యూనివర్శిటీ పోలీసు స్టేషన్ నుండి బయటకు వచ్చిన మోహిత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, తీవ్రవాదికి, ఆర్థిక నేరస్థుడికి జారీ చేసినట్టుగా లుక్ అవుట్ నోటీసులు ఇవ్వడం బాధాకర మన్నారు. ఎన్నికల ఫలితాలు అనంతరం 52రోజు లుగా ఇంట్లో, బెంగళూరు, ఢిల్లీలో ఉన్నానని, ఏ ఒక్కరూ తనను విచారణకు పిల వలేదన్నారు. కేసులకు భయపడనని, ప్రజా పోరాటానికి సన్నద్ధమైతామని తెలిపారు.

# అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి మాజీ సిఎం గారు

## పిసిసి అధ్యక్షురాలు షర్మిళ



**విజయవాడ, జూలై 28, ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీకి వెళ్ళకపోతే మాజీ సీఎం జగన్మోహనరెడ్డి రాజీనామా చేయాలని ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ (పీసీసీఏపీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ "ఎక్స్" వేదికగా చేసిన ట్వీట్‌లో డిమాండ్ చేసారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే జగన్ అసెంబ్లీకి వెళ్తాననడం సరికాదన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను జగన్ గౌరవిం చాలన్నారు. ఆయన ఎంఎల్ఏగానైనా ప్రజల గొంతుకను అసెంబ్లీలో విన్పించాలన్నారు. ఆయన తన ఇంట్లో ఉండి కుడా అసెంబ్లీ సమావేశాలకు హజరుకాకపోవడం ఎంత వరకు సరైందన్నారు, ఇది సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. ప్రతిపక్షహోదాతో అసెంబ్లీలో అడుగుపెడతాననడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. ఇంతకు మించి పిరికితనం, చేతగాని తనం, అహంకారం ఎక్కడ కనపడవు, వినపడవు, మోసం చేయడం మీకు కొత్తేమీ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లిందన్నారు. అసెంబ్లీకి పోకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాళాకోరు తనం అన్నారు. మీ అయిదేళ్ళ పాలర అంతా అవినీతి, దోపిడి అని రాష్ట్రాన్ని మీరు అప్పులు కుప్ప చేసి పెట్టారని నిండు సభలో అధికార పక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తుంటే, తాపీగా ప్యాలస్‌లో కూర్చుని మీడియా మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేను చేసింది. గత మీ పాలనపై విమర్శలకు, అసెంబ్లీలో ఆన్ రికార్డు సమాధానం ఇచ్చుకునే బాధ్యత మీది కాదా ? ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ అఫ్‌ది హౌస్‌లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా ?, అసెంబ్లీకి పోనని చెప్పే మీరు ప్రతిపక్ష హోదాకేకాదు, ఎమ్మెల్యే హోదాకు కుడా అర్హులు కారు. వెంటనే రాజీనామా చేయండి అంటూ షర్మిల ట్వీట్ చేసారు.

# వందేభారత్‌కు అదనపు హాల్టింగ్..



**గుంతకల్లు రైల్వే, జులై 28 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 22232/31 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు అదనంగా యాద్గీర్ స్టేషన్‌లో హాల్టింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు రైల్వే అధికార ప్రతినిధి తెలిపారు. ఆగస్టు 03, 04 తేదీల నుంచి గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో యాద్గీర్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం హాల్టింగ్ కల్పించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 22232 వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 03న రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్న రిమోట్ వీడియో లింగ్ ద్వారా జరిగే కార్యక్రమంలో జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే తిరుగు ప్రయాణంలోఓ గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22231 వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 04 నుంచి య ఆద్గీర్ స్టేషన్లఓ హాల్టింగ్ కల్పిస్తున్నట్లు సంబంధిత ఉన్నతాధజకారులు తెలిపారు.

**వందేభారత్ తాజా వేళలు :** బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరుల మధ్య తిరిగే వందేభ్హారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించి తాజా వేళలు. ఆగస్టు 03న బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 22232 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రాయచూరుకు రాత్రి 07:45/47, యాద్గీర్ 09:44/45, గుల్బర్గాకు 11:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22231 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 04 నుంచి గుల్బర్గా నుంచి ఉదయం 05-15 గంటలకు బయల్దేరి యాద్గీర్ 05:54/55, రాయచూరు 06:53/55 గంటలకు బయల్దేరి బెంగుళూరు వెళ్తుంది.

# ఏకతాటిపై పద్మశాలీసంఘాలు

**విజయవాడ, జూలై 28, ప్రభాతవార్త :** ఇకపై రాష్ట్రం లో పద్మశాల సంఘాలన్నీ ఏకతాటిపై నిలిపి పద్మశాలీల అభ్యున్నతికి పాటుపడుతామని పద్మశాలీ సంఘం త్రిసభ్య కమిటీ నేతలు ముట్టె శ్రీరామచంద్రరావు, మెరువ వేంకటేశ్వరరావు, కౌతవరపు ప్రసాద్‌లు వెల్లడించారు. ఆదివారం విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా వున్న పద్మశాలీ ప్రముఖులతో జరిగిన సమావేశంలో అన్ని పార్టీలకు చెందిన పద్మశాలీ సంఘు నేతలతో కలిసి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రాజకీయంగా పద్మశాలీలకు న్యాయం జరిగేలా పయనిస్తామన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న పద్మశాలి సంఘ నేతలు శ్రీరామచంద్రరావు, వేంకటేశ్వరరావు తదితరులు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి డా సింగరి సంజీవ్‌కుమార్, గంజి చిరంజీవి, వైకె, పద్మశాలి ఇంటర్నేషనల్ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు తదితర 300 మంది ప్రముఖులు పాల్గొన్నారు.



ఆదివారం గుత్తిలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# ఎన్‌డిఎ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

## మంత్రి సత్యకుమార్ యాదవ్

**గుత్తి, జూలై 28 ప్రభాతవార్త:** వైకాపా అరాచకపాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ఎన్‌డిఎ కూటమి నేతృత్వంలో రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన అనంతపురం జిల్లా గుత్తిలోని పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్‌తో కలిసి ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం కోలుకోలేని రీతిన అప్పుల కుప్పలా మారిందన్నారు. రాష్ట్రాన్ని గాడినపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు, ఔటర్ రింగ్‌రోడ్డు, అమరావతికి రైల్వేలైన్, జాతీయ విస్తరణ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన వివరించారు. రాబోయే కాలంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్య క్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, తెలుగుయువత కన్వీనర్ కరిడికొండ సుధాకర్‌నాయుడు, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కాకినాడలో అల్లరిమూకలు దాడి

# ముమ్మిడివరం వాసి మృతి

## మరో ముగ్గురికి గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 28, ప్రభాతవార్త:** కాకినాడలో శనివారం అర్థరాత్రి అల్లరి మూకలు దాడిచేసిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి గాయాలు అయ్యాయి. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముమ్మిడివరం మండలం సోమదేవరపాలెం పంచాయతీ సూరయ్య చెరువు గ్రామానికి చెందిన సుమారు 10 మంది టాటా మేజిక్ వాహనంలో శనివారం రాత్రి తలుపులమ్మ లోవకు బయలు దేరారు. రాత్రి సుమారు 11.55 గంటలకు జగన్నాథపురం మునుసుబు సెంటర్ శివాలయం వద్దకు వచ్చేసరికి బైక్‌మీద ముగ్గురు వ్యక్తులు వచ్చి వారి వాహనాన్ని ఆపారు. తూరంగి శివాలయం దగ్గర మమ్మల్ని డాష్ ఇచ్చింది మీరే కదా అని కేకలు వెయ్యడం ప్రారంభించి గొడవ చేశారు. మాకు తెలియదు అని చెబుతున్నా వినిపించుకోకుండా మీతో పాటు మరో రెండు వాహనాలు కూడా ఉంటాయి అని గట్టిగా అరుస్తూ ఎవరికో ఫోన్ చేయగా కొద్ది సేపటికే నాలుగు బైకుల మీద మరి కొంతమంది వచ్చి టాటా మేజిక్ వాహనం అద్దం పగులకొట్టారు. వాహనంలో ఉన్న వారు కిందకి దిగగానే బైక్‌మీద వచ్చిన వాళ్లు రాళ్లతో వీరిని కొట్టి పరార్ అయ్యారని బాధితులు తెలిపారు. గాయపడిన వారిని ఆటోలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా అప్పటికే చేట్ల గాలి దేవుడు (46) మృతిచెందాడు. ముగ్గురిలో ఉందుర్తి సాయి రామకృష్ణకు తలమీద, ఉందుర్తి వెంకట కుమారస్వామి కుడి కన్ను కింద మట్టపర్తి నాగేశ్వరరావుకు నుదుటి మీద గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అల్లరి మూకల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.



:మచిలీపట్టణం గిలకలదిండి వద్ద సముద్రంలో మత్స్యకారులకు చిక్కిన భారీ టేకు చేప

# మత్స్యకారులకు చిక్కిన 1500కిలోల భారీ చేప

**విజయవాడ, జూలై 28, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్టణం గిలకలదిండి వద్ద సముద్రంలో మత్స్యకారులకు భారీ చేప చిక్కింది. గిలకలదిండి వద్ద సముద్రంలో వేటకు వెళ్ళిన మత్సకారులకు సుమారు 1500ల కిలో ఉన్న టేకు చేపచిక్కింది. ఈ చేపను ఒడ్డుకు చేర్చడానికి మత్స్యకారులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. చివరికి క్రేన్ సహాయంతో ఈ టేకు చేపను బయటకు దీసారు. భారీ చేపకావడం, టేకు చేపలకున్న డిమాండ్ ఉన్న రీత్యా దీన్ని కొనుగోలు చేయడానికి పలువురు చేపల వ్యాపారులు ఆసక్తి చూపించారు. చివరికి చెన్నయికి చెందిన చేపల వ్యాపారులు ఈ టేకు చేపను కొనుగోలు చేసారు.

గిలకలదిండిలో మత్స్యకారులకు గతం లో భారీ చేపలు చిక్కినా, ఈ మధ్య కాలంలో ఇంత పెద్దచేప దొరకడంతో వారిలో ఆనందం వెల్లివిరిసింది. సముద్రంలో భారీ చేప చిక్కిందని తెలియడంతో స్ధానికులు చేపను చేసేందుకు భారీగా తరలివచ్చారు.

# టెట్ పరీక్షకు గడువు పెంపు లేదు

## స్పష్టం చేసిన పాఠశాల విద్యాశాఖ

**విజయవాడ, జూలై 28, ప్రభాతవార్తప్రతినిధి:** టెట్ పరీక్షకు ఎటువంటి గడువు పెంపు అవకాశం ఇవ్వలేదని ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. టెట్ గడువు పెంచుతున్నా రంటూ కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. దీంతో నిరుద్యోగ ఉపాధ్యాయులు గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు దరఖాస్తుకు ముందు ప్రకటించినట్లు ఆగస్టు 3వ తేదితో ముగుస్తుందని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఎటువంటి గడువు పొడిగింపు ఉండదని తెలిపింది. అర్హత కలిగిన అభ్యర్థులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఏపీ ప్రభుత్వం త్వరలో మెగా డీఎస్సీని నిర్వహిస్తుంది.

# కావలిలో బాలికపై అత్యాచారం

## కావలిలో తీవ్ర సంచలనం

**కావలి, జులై 28 ప్రభాతవార్త:** సభ్య సమాజం తల దించుకునేలా 9 ఏళ్ల బాలికపై 53 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి చేసిన అత్యాచారం కావలిలో తీవ్ర సంచలనం సృష్టించింది. 4వ తరగతి చదువుతున్న ఈ బాలికపై జరిగిన అత్యాచారం కావలి నివ్వెరపోయింది.

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబంధించి ఆదివారం టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొండవీటి శ్రీనివాసరావు కథనం మేరకు కావలి పట్టణ వెంగళరావు నగర్ లో నివసిస్తున్న ఈ దంపతులకు 9 సంవత్స రాల బాలిక, 11 సంవత్సరాల బాలుడు వున్నా డు. బాలిక ఒక్కతే ఉన్న సమయంలో ఇంటి పక్కన బేల్దారి పనికి వచ్చిన 53 సంవత్సరాల మహబూబ్‌బాషా కళ్లు ఆ బాలికపై పడింది. శనివారం మధ్యాహ్నం బాలిక చేతిలో వున్న సెల్‌ఫోన్‌ను లాక్కొని అరవకుండా నోట్లో గుడ్డలు కుక్కాడు. ఆ బాలిక సెల్‌ఫోన్‌లోనే అర్ధనగ్న ఫోటోలు తీశాడు.

అనంతరం అత్యాచారానికి పాల్పడ్డట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు. రాత్రి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు బాధితురాలు జరిగిన వివరాలు తెలియజేసింది. వెంటనే బాలికను తీసుకొని తుఫాన్‌నగర్‌లో నివసిస్తున్న మహబూబ్‌బాషా ఇంటికి వెళ్లారు. అత్యాచారం చేసిన నిందితుడిని బాలిక గుర్తించడంతో టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలి కను వైద్య పరీక్షలు నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఈ విషయం తెలుసు కున్న కావలి డిఎస్పీ వెంకట రమణ బాధితు రాలు నివాసానికి వెళ్లి వివరాలు సేకరించారు. కావలిలో 9 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగిం దన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో తీవ్ర సంచలనం సృష్టించింది.

# తిరుమల సమాచారం



# భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు

## వీలైనంత త్వరగా దర్శనం చేయించాలి

## ఆకస్మిక తనిఖీల్లో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల, జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు దర్శనం చేయించడంలో అసౌకర్యం కలగకుండా చూడాలని, వీలైనంత త్వరగా సామాన్యభక్తులకు దర్శనం కల్పించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి నిర్దేశం చేశారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్, ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, కాలినడక దివ్యదర్శనం భక్తులకు ఏమేరకు దర్శనం చేయిస్తున్నారనేది ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుపథం మార్గంద్వారా చిన్నపిల్లల తల్లిదండ్రులు, దాతలతోబాటు వివిధ దర్శనాలకు సంబంధించి అనుమతిస్తున్న విధానాన్ని తెలుసుకుని స్వయంగా పరిశీలించారు. ఏప దర్శనాలకు ఎంత సమయం పడుతోంది, ఈ సమయంలో మార్పులుచేయాల్సిన విషయంపై ఆయన అధికారులతో చర్చించారు. అదనపు ఇఒగా బాధ్యతలు చేపట్టిన 24గంటల్లో ఆయన ఆదివారం సాయంత్రం తిరుమలలోని వైకుంఠమ్ క్యూలైన్లు, సుపథం మార్గం, టైమ్‌స్లాట్ సర్వదర్శనం క్యూలైన్లను, భక్తులు టోకెన్లు స్కానింగ్‌ను పరిశీలించారు. ఈ దర్శనాల్లో ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు కొన్ని నిర్దేశం చేశారు. అన్ని రకాల దర్శనాలకు ఎంత సమయం పడుతుందనేది ఆయన ఆయా ప్రాంతాల్లో ఎఇఒల నుండి వివరాలు సేకరించారు. ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్లను, ఫోటో క్యాప్చర్ విషయాలను పరిశీలించారు. భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, నిరంతరాయంగా పాలు, తాగునీరు. అన్నప్రసాదాలు పంపిణీ జరగాలని అధికారులకు వెంకయ్యచౌదరి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అనంతరం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి వెంట ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విఎస్ఒలు నందకిశోర్, గిరిధర్ , ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒఆశాజ్యోతి, రవాణా జిఎం శేషారెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఉన్నారు.



# భక్తులకు త్వరగా గోవిందుని దర్శనం!

## గంటల తరబడి నిరీక్షణ లేకుండా చూడటంపై అదనపు ఇఒ దృష్టి

**తిరుమల, జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** "ఏడుకొండల వాడ వేంకటరమణా గోవిందా ...గోవింద" అంటూ దేశం నలుమూలల నుండి తిరుమలకు ప్రతిరోజూ వస్తున్న లక్షమందికిపైగా భక్తులకు సకాలంలో, త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు నూతన అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారించారు. ఏప దర్శనాలకు ఎంత సమయం పడుతోంది అస్సలు దర్శనాలకు గంటల తరబడి సమయం ఎందుకు నిరీక్షణ ఉంటుంది క్యూలైన్లు నియంత్రణ తదితర అంశాలపై ఆయన బాధ్యతలు చేపట్టిన 24గంటల్లోనే కసరత్తుచేపట్టారు. ఆదివారం సాయంత్రం అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ఆకస్మికంగా తిరుమలలోని సుపథం ప్రవేశ మార్గం, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు క్యూలైన్లు, టైమ్‌స్లాట్ ఎస్ఎస్‌డి, దివ్యదర్శనం క్యూలైన్లను తనిఖీ చేశారు. అక్కడ భక్తులు ఎన్ని గంటలకు వచ్చారు? వారికి ఎన్ని గంటలకు దర్శన సమయం కేటాయించారు అనే వివరాలు ఆరా తీశారు. స్వయంగా భక్తులతో మాట్లాడి దర్శనాలకు ఎప్పుడు కంపార్టుమెంట్లలోనికి చేరారు అంటూ తెలుసుకున్నారు. గంటల తరబడి సామాన్యభక్తులు నిరీక్షించకుండా వీలైనంత త్వరగా దర్శనమ్ కల్పించడంలో ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు. వీలైనంత వరకు క్యూలైన్లను నియంత్రించి భక్తులకు సంతోష, సాఫీగా దర్శనం చేయించా లనేది ఆయన తొలిప్రాధాన్యతగా చెప్పారు. రోజువారీగా తిరుమలకు ఎంతమంది భక్తులు చేరుకుంటున్నారు, ఎంతమందికి స్వామివారి దర్శనం చేయిస్తున్నారనేది వివరంగా పరిశీలించారు. తిరుమలలో పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా పనిచేస్తానని, భక్తులకు మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం, సేవలు అందిస్తామని చెప్పిన మాటప్రకారం పనితీరు మొదలు పెట్టారు. 2013లో అప్పట్లో టిటిడి ఇఒగా పనిచేసిన డాక్టర్ దొండపాటి సాంబశివరావు తరహాలో ప్రస్తుతం అదనపు ఇఒ వెంకయ్య చౌదరి సామాన్యభక్తులకు త్వరగా దర్శనం చేయించడం, క్యూలైన్ల నియంత్రణపై తొలిప్రాధాన్యతగా భావిస్తున్నారు. దర్శనాల్లో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా ఆయన కదులుతున్నారు. స్వామివారి దర్శనాలు సులభంగా, సంతోషంగా చేసుకునేలా చూడాలని ఆయన యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. సామాన్యభక్తులకు తక్కువ సమయంలో సంతోష దర్శనమ్ చేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయనేది స్పష్టమవుతోంది. లక్షమందికిపైగా భక్తులు తిరుమలకు వస్తున్నా రోజుకు సరాసరి 75వేలమంది వరకు భక్తులకు మాత్రమే దర్శనం చేయించగలుగుతున్నారు. అయితే ఈ సంఖ్యను పెంచడంతోబాటు టైమ్‌స్లాట్, దివ్యదర్శనమ్ భక్తులకు మరింత త్వరగా సులభంగా దర్శనం చేయించాలనేది ఆయన ఫోకస్ చేస్తున్నారు. తిరుమలకు చేరుకున్నభక్తులు క్యూలైన్లలో వేచిఉండే సమయం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బాధ్యతలు చేపట్టిన 24 గంటల్లోనే సామాన్యభక్తులకు మరింత త్వరగా దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. స్వామివారి దర్శనం సంతృప్తి కరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తాననేది ఆయన మాటనిజం కాబోతోంది.

# అందరికీ మంచి జరగాలని ప్రార్ధించా

## చెన్నై హైకోర్టు సిజె జస్టీస్ కృష్ణకుమార్



**తిరుమల, జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తమిళ ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు చెన్నై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ కృష్ణకుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసిదర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు.

# సూర్యనారాయణను బహిష్కరించామనడం హాస్యాస్పదం

**విజయవాడ, జూలై 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నుండి బహిష్కరించబడిన జి ఆస్కారరావు, డి శ్రీకాంత్ రాజులు మీడియా సమావేశం పెట్టి రాష్ట్రాధ్యక్షులుగా కెఆర్ సూర్యనారాయణను రాష్ట్రాధ్యక్షులుగా బహిష్కరించామనడం హాస్యాస్పదంగా వుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు రవీంద్రరాజు పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆస్కారరావు ను బహిష్కరించిన తరువాత ఇటువంటి ప్రకటనలు చేయడం చెల్లనేరదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలపై గత వైసిపి ప్రభుత్వంతో పోరాటంచేసి కేసు ఎదుర్కొన్న కెఆర్ సూర్యనారాయణ పట్ల సంపూర్ణవిశ్వాసం వుందన్నారు.

ఇకపై కూడా కెఆర్ సూర్య నారాయణ అధ్యక్షతన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

వార్త

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలప్‌మాసింగర్

# భారత్‌పై పెద్దన్న కలవరం!

నాటో కూటమితో సమానంగా భారత్‌ను పరిగణించాల్సిందేనని అమెరికా సెనేటర్లు భావించడం భారత్‌కు అంతర్జాతీయంగా పెరుగుతున్న ప్రతిష్టకు నిదర్శనం అని చెప్పాలి. మిత్రదేశాలుగాఉన్న జపాన్, ఇజ్రాయిల్, దక్షిణ కొరియాలతోపాటు నాటో కూటమితో సమానంగా భారత్‌ను చూడాలని అమెరికా సెనేటర్ చట్టసభలో బిల్లునుకూడా ప్రవేశపెట్టారు. అందులోని సారాంశం ఏమిటంటే భారత్‌తో సైనిక సహకారాన్ని మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని వివరించారు. అంతేకాకుండా భారత ప్రాదేశిక సమగ్రతకు ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని ఈ బిల్లులో సెనేటర్ విశ్లేషించారు. అంతటితో ఆగకుండా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తేలితే పాకిస్థాన్‌కు అమెరికా అందిస్తున్న భద్రతా సాయాన్ని తక్షణమే నిలిపివేయాల్సిన అవసరం కూడా ఉందని స్పష్టంచేసారు. సాంకేతికత బదిలీ, ఆయుధాల సహకారంలో భారత్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనాఉందని ఈ బిల్లులో ప్రతిపాదించడం విశేషం. అలాగే ఇండో పసిఫిక్‌ప్రాంతంలో చైనా దురాక్రమణ వైఖరిని అనుసరిస్తోందని అమెరికా కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో సెనేటర్ ఆందోళన కూడా వ్యక్తంచేసారు. ఇది ఆసియా పసిఫిక్‌ప్రాంతంలోని అమెరికా భాగస్వామ్యదేశాల సార్వభౌమాధికారం, స్వయం ప్రతిపత్తికి కలిగించే ప్రయత్నాలేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈక్రమంలో చైనాను కట్టడిచేయాలంటే భారత్‌తో సత్సంబంధాలు కొనసాగించడం చాలా కీలకమని ఆయన బిల్లులో పొందుపరిచి సభలోప్రవేశపెట్టారు. కానీ ఎన్నికల వేళ ఈ బిల్లు చట్టరూపం దాలుస్తుందా అన్నది అనుమానంగా ఉంది. నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నందున ప్రస్తుతం డెమొక్రాట్లు, రిపబ్లికన్లమధ్య నువ్వానేనా అన్నట్లు పోటీనెలకొంది. కొత్తగా కమలాహ్యారిస్ డెమొక్రాట్ అధ్యక్ష అభ్యర్థిగా రంగంలోకి రావడంతో ఈపోటీ మరింత పెరిగింది ఎన్నికల ఉత్కంఠలోఅమెరికా పాలకులు నిండా మునిగిపోయారు. ఈ తరుణంలో ఈ బిల్లు గట్టెక్కి చట్టరూపంలోకి రావడం అనేది ఎన్నికల తర్వాతకానీ చెప్పలేమని కొందరు కాంగ్రెస్ ప్రతినిధుల సభ పెద్దలు సందేహాలు వ్యక్తంచేసినా సెనేటర్ విశ్లేషించిన అంశాలన్నీ నూటికి నూరుపాళ్లు వాస్తవమే. సెనేటర్ మార్కోరుబియో ఈబిల్లును ప్రవేశపెట్టి భారత్‌తో సత్సంబంధాలు కొనసాగించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. భారత్ ప్రపంచదేశాల్లో సత్సంబంధాలున్న దేశమని, ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో తన సార్వభౌమత్వం ఉనికికి ముప్పు ఏర్పడుతుందంటే అగ్రరాజ్యంగా అమెరికాజోక్యం అనివార్యం అనిభావించాలని సెనేటర్ సూచించారు. వ్యూహాత్మక సంబంధాల్లోను, దౌత్యపరంగాను, ఆర్థిక, మిలిటరీ రక్షణరంగపరంగా భారత్‌తో బలమైన సంబంధాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని సెనేటర్ తేల్చిచెప్పారు. చైనా దురాక్రమణ ప్రాబల్యాన్ని కట్టడిచేయాలంటే భారత్ లాంటి దేశాలతో మైత్రి అమెరికాకు ఎంతో అవసరమని చైనా అనుసరించే హేయకరమైన జిమ్మికులు, సరిహద్దుల్లో చొరబాట్లు వంటివాటిని కట్టడిచేసేందుకు భారత్‌మైత్రి అనివార్యం అవుతుందని కూడా సెనేటర్ చెపుతూ అమెరికాకు మిత్రదేశాలుగా ఉన్న జపాన్, ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, నాటో సభ్యదేశాలతోపాటే భారత్‌ను కూడా బహుళ అంశాల్లో సమానప్రాతిపదికన చూసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని సెనేటర్ సూచించారు. అలాగే ప్రస్తుత భారత్ మిలిటరీ కోసం రష్యానుంచి ఆయుధాలు కొనుగోలుచేస్తున్న భారత్‌పై పరిమిత ఆంక్షలు మాత్రమే ఉంచాలని, కాట్సా నుంచి భారత్‌కు మినహాయింపు కూడా అవసరమని సెనేటర్లు పలువురు వివరించారు. ఇరాన్, ఉత్తరకొరియా, రష్యా వంటి దేశాలపై ఆంక్షలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. అయితే భారత్‌కు మాత్రంఅమెరికా ఆర్థికపరమైన ఆంక్షల నుంచి మినహాయింపు నిచ్చిందనే చెప్పుకోవాలి. రష్యానుంచి ఎస్-400క్షిపణుల కొనుగోలుకు కాట్సా నుంచి మినహాయింపులు రావడంవల్లనే ఈ క్షిపణులను భారత్‌కొనుగోలు చేసుకుంది. భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్న పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరపాలని, లేదంటే తగినవిధంగా చర్యలు ఉంటాయన్న హెచ్చరికలు కూడా ఈతరుణంలో అనివార్యమవుతాయని అగ్రరాజ్యం చట్టసభల పెద్దలు వెల్లడించిన అభిప్రాయంలో కూడావాస్తవాలు లేకపోలేదు. ఇప్పటికీ పంజాబ్, జమ్ముకాశ్మీర్ ప్రాంతాలనుంచి పాకి స్థాన్ సైన్యమే దగ్గరుండి ఉగ్రమూకలను భారత్‌లోకి ప్రవేశపెడుతుందని మనదేశ నిఘావ్యవస్థలు ఛాయాచిత్రా లతో సహాసమాచారం రాబట్టిన సంగతి తెలిసిందే. జమ్ము కాశ్మీర్‌లోని మిలిటెంట్లకు మద్దతివ్వడం ఇందుకోసంభారత్ సరిహద్దుల్లో అంటేఆక్రమిత కాశ్మీర్‌లో స్థావరాలుఏర్పాటు చేసిమరీ ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదసంస్థలను ప్రోత్సహిస్తున్నదని భారత్‌చేస్తున్న వాదనలపై అమెరికా జోక్యంకూడా అనివార్యమవుతుందని ఈబిల్లు చెపుతోంది. ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు భారత్ అమెరికాలు ఇప్పటికే సమిష్టి కార్యాచరణ అమలుచేస్తున్నాయి. 2017 లోనే ఈ కార్యాచరణ అమలుకువచ్చింది. ఈ బిల్లువల్ల భారత్‌కు అంతర్జాతీయ మిలిటరీ విద్య, శిక్షణ, పరస్పర సహకారంపొందేందుకు అవకాశాలు పెరుగుతాయి. అలాగే రక్షణరంగ ఉత్పత్తులు, రక్షణరంగ సేవలు, డిజైన్, నిర్మాణలో సహకారం, భారీ రక్షణరంగ ఉత్పత్తులు భారత్‌కు అందించే వీలుంటుందని అమెరికా చట్టసభలప్రతినిధులుభావిస్తున్నారు. ఫ్లోరిడానుంచి మూడుపర్యాయాలు సెనేటర్‌గా గెలిచిన రుబియో అమెరికా నిఘావ్యవస్థకమిటీకి వైస్‌చైర్మన్‌గా కూడా వ్యవహరించారు. అంతేకాకుండా విదేశీవ్యవహారాలు సంబంధాలకు నిర్దేశించి న కమిటీలో సీనియర్ సభ్యుడు. అందులోనూ ఈ బిల్లు కనుక ఆమోదంపొందితే అగ్రరాజ్యంలో లక్షలాదిగాఉన్న ప్రవాసభారతీయుల ఓట్లు కూడా కొల్లగొట్టే లక్ష్యం కూడా ఉందనిచెప్పవచ్చు. రాజకీయ ప్రయోజనాలమాట అటుంచితే ఈ బిల్లు చట్టరూపంలోకి వస్తే ఆసియా ప్రాంతంలో ఇక భారత్‌కు రక్షణ, భద్రత పరంగా తిరుగే ఉండదన్నది నిజమే.

అతిథి అంటే ఇంటికొచ్చిన బంధువు మాత్రమేకాదు. ఆకలి బాధతో మిమ్మల్ని ఆశ్రయించిన ప్రతిజీవి, పశుపక్ష్యాదులు సైతం అతిథులే.



వి.జాన్సన్

ఒక మనిషి అభివృద్ధికి, దిగజారడానికి స్వయంకృతమే కారణం అవుతుంది.



అబ్రహాంలింకన్

# ప్రజావాక్కు



## వరద నీరు వృధాగా పోనీయవద్దు!

ఎగువ రాష్ట్రాల్లో మన రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాలు నిండేస్థితికి చేరుకుంటున్న నేపథ్యంలో, వస్తున్న నీటిని మళ్లించడానికి సత్వర చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లోని జలాశయాలకు నెల్లూరు జిల్లాలోని సోమశిల, చెన్నై నగర తాగునీటి అవసరాలకు వరదనీటిని గరిష్టంగాతరలించాలి. రానున్న నెలల్లో మంచి వర్షాలుపడే అవకాశం ఉంది. కనుక ఇప్పుడు జలాశయాలు నిండే వరకు వేచి చూడకుండా వచ్చిన నీటిని వచ్చినట్లు తరలించాలి. అలాగే చెరువులు, కుంటలను పూర్తిగా నింపే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా నీరు వృధాగా సముద్రంలోకి పోకుండా సద్వినియోగం చేసుకోవాలి. ఇందువలన భూగర్భజలాలు పెరుగుతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఇష్టం వచ్చినట్లు ట్వీట్‌లు చేయకూడదు

ఒక బాధ్యతా పదవిలో ఉంటూ ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ట్వీట్‌లు చేయడం సివిల్ సర్వెంట్‌కు భావ్యంకాదు. ఎంతోమంది దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. వారికి ప్రత్యేక ఆటల పోటీలు దేశంలో, అంతర్జాతీయంగా ఒలింపిక్స్ కూడా నిర్వహిస్తున్నారు. వారి సేవలను చాలారంగాల్లోసమాజం వినియోగించుకుంటుంది. ఎస్ జయపాల్ రెడ్డి తన వైకల్యంతో ఎన్నో పదవులు నిర్వహించి ప్రజల, ప్రభుత్వ ఆదరణ పొందారు. ఇది అర్థం చేసుకోక పిచ్చి పట్టినట్లు ట్వీట్ పెట్టడంతో సమాజమంతా నిరసన తెలిపింది. అంతగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడదలచుకుంటే ఉద్యోగానికి రాజీనామా చేసి స్వతంత్రంగా వ్యవహరించవచ్చు కదా. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆ అధికారిపై తీవ్ర చర్యలు తీసుకోవాలి. వీలుంటే ఉద్యోగం నుండి తొలగించాలి.

-డాక్టర్‌జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

## మట్టి విగ్రహాలనే వాడాలి

పర్యావరణాన్ని పరిరక్షణ కొరకు నీరు కాలుష్యం నుండి మనం కాపాడుకోవాలని, మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా కలర్స్‌లేని పెద్ద వినాయక విగ్రహాలు మట్టితోనే చేసి నీటిలో కరిగేవిధంగా తయారీదారులకు చైతన్యం చేయాలి. దీంతో ప్రజలను కాపాడడమేకాకుండా పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## యాప్‌ల ద్వారా కరెంట్ బిల్లులు

పేటీఎం, గూగుల్‌పే, ఫోన్‌పైలు మన జీవితంలో అత్యంత ఉపయుక్తంగా మారాయి. ప్రధానిమోడీ డిజిటల్ లావాదేవీలను చెల్లించుటకు వీటిని వినియోగించాలని నాడు కోరారు. నిత్యం ఎన్నో సందర్భాల్లో ఈ పేమెంట్ యాప్స్ మన అవసరాలను తీరుస్తున్నాయి. పట్నం మొదలు పల్లెల్లో కూడా వీటి ద్వారా ప్రజలకు సులువుగా లావాదేవీలు చేస్తున్నారు. బిల్లులు చెల్లింపు కూడా వీటి ద్వారా చాలా సులభతరంగా చెల్లించే విధంగా ఉంటుంది. అయితే ఇటీవలి కరెంట్ బిల్లుల చెల్లింపునకు ఈ యాప్‌లు వాడవద్దని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ప్రజలకు ఎంతో అసౌకర్యం కలుగుతుంది. ఎన్నో యేళ్ల నుండి ఈ యాప్స్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లింపు చేస్తున్న వారికి ఇప్పుడు ఇబ్బంది అవుతుంది. కావునా అధికారులు తక్షణం వీటిపై నిషేధం ఎత్తివేయాలి. యధావిధిగా ఈ యాప్స్‌ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపులు చేపట్టాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## డయల్ యువర్ ఇఒ

తిరుమల శ్రీవారి దర్శనార్థమై వచ్చే భక్తులకు టిటిడి వారు కల్పిస్తున్న సౌకర్యాలు భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను, అలాగే తిరుమల క్షేత్ర అభివృద్ధికి సంబంధించి సలహాలు, సూచనలను నేరుగా టిటిడి కార్యనిర్వహణాధికారితో ప్రతినెల మొదటి శుక్రవారం నాడు'డయల్ యువర్ ఈ.ఓ' కార్యక్రమంలో ఫోన్‌లైన్ ద్వారా భక్తులు తెలియచేసేవారు. తిరుమల క్షేత్రానికి సంబంధించి నెలవారీ కార్యక్రమాల వివరాలు, భక్తులకు అందుతున్న సేవలు గురించి శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా టిటిడి కార్యనిర్వహణాధికారి తెలియచేసేవారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమం గత కొద్ది నెలలుగా నిర్వహించడం లేదు. దీనిని మళ్లీ నిర్వహించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## పనుల్లో జాప్యం తగదు

పలు చోట్ల జరుగుతున్న నిర్మాణపు పనులలో జాప్యం జరుగుతుంది. ఒకరకంగా చెప్పాలంటే పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు. ఇలాంటి నిర్మాణపు పనులలో వేగం పెంచవలసిన అవసరం ఉంది. ఇందుకు సంబంధించిన అధికారులుపర్యవేక్షణ పెంచిగుత్తేదారులతో పనులు వేగంగా అయ్యేటట్లు చూడాలి. ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జరుగుతున్న నిర్మాణపనులు పూర్తి చేయాలి.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యువతకు నైపుణ్యాలతో కూడిన విద్య అవసరం!

**రేపటి ప్రపంచానికి నైపుణ్యాలతో కూడిన యువత అత్యంతావశ్యకం. ఇటువంటి యువత భవిష్యత్ నాయకులుగా ఎదిగేందుకు విద్యాసంబంధమైన జ్ఞానాన్ని అందించడమే కాకుండా వృత్తిపరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించే విద్యావ్యవస్థ అవసరం. చేసే పని తీరులో ఒకరి జ్ఞానాన్ని సమర్థవంతంగా సులభంగా ఉపయోగించగల సామర్థ్యాన్ని నైపుణ్యం అంటారు. నైపుణ్యాల అభివృద్ధి అనేది యువత చేసే పనిని సాఫీగా మారడానికి ఉపయోగపడే ఒక ప్రాథమిక సాధనం. నైపుణ్యాలతో కూడిన ఆవిష్కరణల ద్వారా మాత్రమే ఉజ్వల భవిష్యత్తును నిర్మించగలం. ఉపాధి, వ్యవస్థాపకత, వ్యక్తిగత అభివృద్ధి కోసం యువతకు నైపుణ్యాలను సమకూర్చుకోవడం ఎంతో అవసరం.**

**డి.జె. మోహనరావు**

డిజిటల్ యుగంలో యువత ముందజంలో ఉన్నారు. సమకాలీన సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అందచేస్తున్నారు. శాంతి నిర్మాణం, సంఘర్షణల పరిష్కారంలో కూడా యువకుల కీలక పాత్ర పోషిస్తున్నారు. రేపటి ప్రపంచానికి నైపుణ్యాలతో కూడిన యువత అత్యంతావశ్యకం. ఇటువంటి యువత భవిష్యత్ నాయకులుగా ఎదిగేందుకు విద్యాసంబంధమైన జ్ఞానాన్ని అందించడమే కాకుండా వృత్తిపరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించే విద్యావ్యవస్థ అవసరం. చేసే పని తీరులో ఒకరి జ్ఞానాన్ని సమర్థవంతంగా సులభంగా ఉపయోగించగల సామర్థ్యాన్ని నైపుణ్యం అంటారు. నైపుణ్యాల అభివృద్ధి అనేది యువత చేసే పనిని సాఫీగా మారడానికి ఉపయోగపడే ఒక ప్రాథమిక సాధనం. నైపుణ్యాలతో కూడిన ఆవిష్కరణల ద్వారా మాత్రమే ఉజ్వల భవిష్యత్తును నిర్మించగలం. ఉపాధి, వ్యవస్థాపకత, వ్యక్తిగత అభివృద్ధి కోసం యువతకు నైపుణ్యాలను సమకూర్చుకోవడం ఎంతో అవసరం. సాంకేతిక విద్య, శిక్షణ, ప్రపంచ ఆర్థికవ్యవస్థలకు సంబంధించిన ఇతర నైపుణ్యాల అభివృద్ధి గురించి అవగాహన కలిగి ఉండాలి. శాంతితో కూడిన అభివృద్ధి కోసం యువత నైపుణ్యాలు ఉపయోగపడాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఎజెండాలో 2030 నాటికి యువతకు నైపుణ్యాలతో కూడిన ఉద్యోగాలను కల్పించాలనేది ప్రధాన లక్ష్యంగా ఉంది. సంబంధిత నైపుణ్యాలు కలిగిన యువతతోపాటుగా పెద్దల సంఖ్య కూడా గణనీయంగా పెరగాలని సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4.4 లక్ష్యించింది. యువతను ప్రభావితం చేసే అనేక సవాళ్లను ప్రపంచం నేడు ఎదుర్కొంటోంది. విద్యలో అసమానతలు, స్థిరత్వానికి భంగం కలిగించే హింసాత్మక సంఘర్షణలు, ప్రతికూలతను పెంపొందించే ఆన్‌లైన్ వాతావరణం లాంటివి నిరంతర ఆర్థిక అసమానతలకు దారితీస్తాయి. ఈ సమస్యలు వ్యక్తిగత భవిష్యత్తునే కాకుండా సమాజం మొత్తం స్థిరత్వాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. శాంతి సంస్కృతిని, బాధ్యతాయుతమైన ప్రపంచ పౌరులను పెంపొందించడానికి, అందరికీ మరింత న్యాయమైన స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి సాంకేతికతతో కూడిన నైపుణ్యాలు కలిగిన యువతను తయారు చేయడం చాలా కీలకం. ప్రపంచ అత్యవసర నైపుణ్యాలతో ఉన్న యువత లేమిని ఎదుర్కొంటోంది.

ప్రపంచంలోని నలుగురి యువకులలో ఒకరు మాత్రమే ఉపాధి, మంచి జీవనోపాధికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునే మార్గంలో ఉన్నారు. ఇవే పరిస్థితులు కొనసాగితే మిగిలిన ముగ్గురూ పేదరికంలోకి నెట్టబడతారు. ఇది ఆర్థిక అసమానతలకు దారితీస్తుంది. యువకులు పెద్దవారి కంటే నిరుద్యోగులుగా ఉండే అవకాశం దాదాపు మూడు రెట్లు ఎక్కువ. కొందరు తక్కువ నాణ్యత గల ఉద్యోగాలతో అసమానతల లేబర్‌మార్కెట్లలో తక్కువ జీతంతో పార్ట్ తాత్కాలిక ఒప్పందాల కింద పని చేయవలసి ఉంటుంది. రాబోయే



పదిహేనేళ్లలో యువత ఉపాధి అవసరాలను తీర్చేందుకు దాదాపు అరవైకోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా 2021సంవత్సరంలో దాదాపు 7.5కోట్ల యువత నిరుద్యోగులుగా ఉన్నారు. 40.8 కోట్లమంది ఉపాధిపొందారు. 73.2 కోట్ల మంది శ్రామిక శక్తికి దూరంగా ఉన్నారు. 2020లో ఉపాధి, విద్య లేదా శిక్షణలోలేని యువత వాటా 23.3 శాతానికి పెరిగింది. ఇది ముందరి సంవత్సరంకంటే 1.5 శాతం ఎక్కువ. ఇది గత 15యేళ్ల గరిష్టస్థాయి. 2021 నుండి 2030 మధ్య యువ జనాభా 7.8 కోట్లకుపైగా పెరుగుతుంది. ఈ పెరుగుదలలో దాదాపు సగం తక్కువ ఆదాయం గల దేశాలలో ఉంటారు. విద్య, శిక్షణ వ్యవస్థలు ఈ సవాలుకు ప్రతిస్పందించాల్సిన అవసరం ఉంది. మంచి నాణ్యత కలిగిన అప్రెంటిస్‌షిప్‌లు, చక్కగా రూపొందించబడిన ఇంటర్న్‌షిప్‌లు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అటు కొత్త ఉద్యోగార్థులకు ఇటు యువ గ్రాడ్యుయేట్‌లకు లేబర్ మార్కెట్‌లోకి ప్రవేశాన్ని అందిస్తాయి. ఆర్థిక వ్యవస్థలోని యజమానులు కోరుకున్న నైపుణ్యాలతో కార్మికులు లేకపోవడాన్ని నిర్మాణాత్మక నిరుద్యోగమని అంటారు. దీనిని నైపుణ్యాల అంతరం అని కూడాపిలుస్తారు. నిర్మాణాత్మక నిరుద్యోగం తరుచూగా సాంకేతిక మార్పులవల్ల అనేక మంది కార్మికుల ఉద్యోగ నైపుణ్యాలను వాడుకలో లేకుండా చేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాలను ప్రభావితం చేస్తుంది. ఇది ఆర్థికవ్యవస్థలను మాత్రమే కాకుండా 2030 సుస్థిర అభివృద్ధిఅజెండాలో ఊహించిన సమానమైన సమ్మిళితమైన సమాజాల పరివర్తనకు ఆటంకం కలిగిస్తుంది. సంఘర్షణలు, హింస, మరింత అస్థిరతకు దోహదం చేస్తాయి. ఇవి ఉద్యోగకల్పనకు అవరోధాలవుతాయి. అనేక కార్యాలయాల్లో లింగ ఆధారిత హింస, వేధింపులు ఎక్కువ అవుతున్నాయి. వేధింపులు, హింస, సంఘర్షణలు లేని కార్యాలయాలు అవసరం. నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విద్య, ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించాలి. వేగవంతమైన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పురోగతి, ఆర్థిక ప్రాధాన్యతలను మార్చగలిగే నైపుణ్యాలు గల యువత అవసరం. కార్మికులు యువత పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చెందాలి. వివిధ పరిశ్రమలలో కృత్రిమమేధ సాంకేతికతల వేగవంతమైన ఏకీకరణ పనిదృశ్యాన్ని మారుస్తుంది. భవిష్యత్తు ఉద్యోగాల కోసం యువతను సిద్ధం చేయడానికి వారికి అవసరమైన నైపుణ్యాలను సమకూర్చడం చాలా ముఖ్యం. ఆర్థిక వ్యవస్థలో యజమానులు కార్మికులకు డిమాండ్ చేసే నైపుణ్యాలను అందించాలి. మనదేశంలో కూడా యువత నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ ఇండియా మిషన్ 15 జులై 2015 నాడు ప్రారంభించబడింది. ఇది అనేక నైపుణ్య పథకాలు కార్యక్రమాలతో కలిగిఉన్నపథకం. దేశంలోని యువతకు సంబంధిత రంగాలలోఉపాధి కల్పించడంతోపాటు ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు తగిన నైపుణ్యంతో సాధికారత కల్పించడం ప్రధాన లక్ష్యం. ఈ మిషన్ స్వల్పకాలిక, దీర్ఘకాలిక శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉన్న నైపుణ్యాలను మెరుగుపరచడం, కొత్త నైపుణ్యాలను అందించడంపై దృష్టి పెడుతుంది. 2024 ఫిబ్రవరి 1 మధ్యంతరం బడ్జెట్ సమావేశాలలో ఆర్థిక మంత్రి తెలిపిన సమాచారం ప్రకారం స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల మంది యువత శిక్షణ పొంది నైపుణ్యం పొందారు. •

# విభజన సమస్యల పీటముడి విడివడనుందా?

**మేకిరి దామోదర్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యలు దశాబ్దకాలం గడిచిపోయినా పరిష్కరించబడకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. దీనికి ప్రధాన కారణం ఈ గడిచిన కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యల పరిష్కారం కన్నా రాజకీయ ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రతిష్టకి ప్రాముఖ్యతనిస్తూ స్వప్రయోజనాలనుమాత్రం నెరవేర్చుకున్నట్లు రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. అదే విధంగా కేంద్రంలోని అధికార బిజెపి పార్టీ తెలుగుప్రజల శ్రేయస్సు, ప్రయోజనం కోసం విభజన ఒప్పందనిర్ణయాలను పరిష్కరించుటకు చిత్తశుద్ధితో ప్రయత్నాలుచేసిన దాఖలాలు తక్కువే. రెండు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడినప్పుడల్లా పరిష్కార కమిటీలు వేస్తామని హడావుడి చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చింది. అదే వేళ కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను వారు ఎన్నుకున్న ప్రభుత్వాలను ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ అధికార బిజెపి పార్టీని విస్తృత పరుచుకోవాలనే దానిలో ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంలో చూపలేకపోయిందని మేధావులు భావిస్తున్నారు. ఇలా రాజకీయ పార్టీల, అధినాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం అసలు సమస్యలు పరిష్కరించలేదు. వాస్తవంగా ఎప్పుడో పరిష్కారం చేసుకోవలసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యలు జాప్యం జరిగింది. దీని మూలంగా రెండు తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. తద్వారా ప్రయోజనాలు 'అందని ద్రాక్ష'గానే ఊరిస్తున్నాయి. విభజన జరిగిన తొలినాళ్లలోనే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి చంద్రబాబు కావడం తెలంగాణ రాష్ట్రంలో టిఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ముఖ్యమంత్రి కెసిఆర్ కావడం జరిగింది. రెండు రాష్ట్రాల్లో నూతన ప్రభుత్వాలు కావడంతో ఆనాటి ఉద్యమ భావోద్వేగాలు, నిధుల కొరత లాంటి సమస్యలతో పరిష్కారంపై దృష్టిపెట్టలేకపోవచ్చు. వాస్తవంగా ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ ప్రతిష్టంభనతో నేటికీ రాజధాని లేదు. ప్రధాన కార్యాలయాలు లేవు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ఆ తర్వాత కాలంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం, తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు టిఆర్‌ఎస్ పార్టీకెసిఆర్‌నే ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. కానీ విభజన సమస్యలపై 'ఒక్క అడుగు ముందుకేస్తే మూడు అడుగులు వెనక్కి' అన్నట్లుగానే కాలం గడిచిపోయింది. ఈ సమస్యలు పరిష్కరించుకోలేనివా? అంటే చర్చల ద్వారా అనేక అంతర్జాతీయ సమస్యలే పరిష్కరించుకున్న అనుభవాలు ఎన్నో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల్లో కానీ కేంద్రప్రభుత్వంలో కానీ విభజన సమస్యలను పరిష్కరించుకోవాలనే చిత్తశుద్ధి, ఇచ్చిపుచ్చుకునే ధోరణులు లేకపోవడమే కారణం. తెలుగు ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టినంత తీవ్రంగా ఉమ్మడి సమస్యల పరిష్కారాలకు చర్చలు జరగలేదనేది కాదనలేని వాస్తవం. ఉమ్మడిఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 9వ, 10వ షెడ్యూల్‌ల్లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ, వీటిలో ప్రధానమైనది కృష్ణానదీ జలాల వివాదం. ఇదిచాలా కాలంగా నడుస్తుంది. అసలు కృష్ణానది జలాల్లో రెండు రాష్ట్రాల వాటాను అటు కేంద్రంగాని సంబంధిత ట్రిబ్యునల్ గాని తేల్చలేకపోయారు. ఇదొక్కటే కాదు? భద్రాచలం విలీన గ్రామాల వివాదం విభజన జరిగిన రోజుల్లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం సమీపాన గల ఏడుమండలాలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారు. దీనిపై తెలంగాణ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. వీటితోపాటు విభజన జరిగిన నాటికీ ఉన్న ఉమ్మడిరాష్ట్రంలోని ఆస్తులపంపకం సరిగా జరగలేదని వాదనలున్నాయి. అలాగే విద్యుత్ బకాయి అంశం కూడా ఉంది. దీనికి ప్రధాన కారణం ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే. మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో టిడిపిపార్టీ అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం జరిగింది. వీరు ముఖ్యమంత్రి స్థాయిలో విభజన సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా. ఆ దశగా కలిసి చర్చలకు హైదరాబాదులో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెండు కమిటీలను ఏర్పాటు చేశారు. ఒకటి అధికారుల కమిటీ, రెండవది మంత్రులస్థాయిలో కమిటీలను ఏర్పరిచారు. ఎప్పుడో జరగాల్సిన పని నేడు జరగడం శుభపరిణామంగా భావించాలి. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 9వ, 10వ షెడ్యూల్లో అంశాలను ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించారు. ముందుగా ఉన్నతస్థాయి అధికారుల కమిటీలో ఇరురాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో కలిసిముగ్గురు ఉన్నతాధికారులు ఉంటారు. వీరు వారి పరిధిలోని సమస్యల పరిష్కారానికి రెండు వారాల్లో సమావేశం జరుపుతారు. చాలా వరకు వీరి పరిధిలోని సమస్యలు ఈ కమిటీ పరిష్కరించగలరని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆశిస్తున్నాయి. ముఖ్యమంత్రుల సమా వేశంలో ప్రధానమైన కృష్ణానది జలాలతోపాటు ప్రధాన సమస్యలు చర్చించినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వాల వలె తప్పిదాలు పునరావృతం కారాదు. ఎంత పెద్ద సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చనే చిత్తశుద్ధితో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యవహరించి కేంద్రప్రభుత్వం కూడా స్వార్థ రాజకీయ ప్రయోజనాలు దృష్టిలో ఈ విభ జన సమస్యలను చూడకుండా, ఇన్నాళ్లు పీటముడిగా మారిన తీరును చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. •

# మహిళల స్వయం సమృద్ధికోసం ప్రభుత్వం చేయూత

**బండ్రు శోభారాణి**

సమానత్వం లేని చోట స్వాతంత్ర్యానికి అర్థముండదు. లింగపరమైన అసమానతలు రాజ్యమేలుతున్న సమాజం స్వేచ్ఛాయుతం కాలేదు. దేశంలో దశాబ్దాల తర బడి మహిళా ఉద్యమాలు కొనసాగుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 75యేళ్లలో చాలా వరకు మార్పు వచ్చి మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయడం స్వాగతించాల్సిన అంశం. స్త్రీలు అన్ని రంగాల్లో సాధికారత సాధిస్తేనే సమాజం అభివృద్ధి సాధిస్తుంది. దాని వలనమెరుగైన జీవనోపాధి, కుటుంబ శ్రేయస్సు సాకారమవుతాయి. దీనికోసం మహిళలకు వృత్తి ఉపాధుల్లో పెద్దఎత్తున శిక్షణనిచ్చి ప్రోత్సహించాలి. ఆర్థిక కార్యకలాపాల్లో వారు పాలు పంచుకొనేలా మరిన్ని కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలి. ఇంటికే పరిమితమైన మహిళలను బయటకు తెచ్చి వ్యాపార రంగంలో అవకాశాలు కల్పించడం ద్వారా దేశ ఆర్థిక పురోగతికి సాధ్యమవుతుంది. దానిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల శక్తిసామర్థ్యాలను ఉపయోగించుకోవడానికి విస్తృత కార్యక్రమాలను అందుబాటులోకి తెచ్చింది. మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని సుమారు 64 లక్షల మంది స్వయం సహాయ బృందాల సభ్యులకు మరిన్ని బాధ్యతలు అప్పగించి వారికి ఆర్థికంగాచేయూతను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో దాదాపు 1050 మీ సేవా కేంద్రాలు, ఆధార్ కేంద్రాల అవసరం ఉన్నదని అధికారులు గుర్తించారు. వీటిని మహిళ సంఘాలకు ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రిని కోరారు. మహిళల శక్తి సామర్థ్యాలను వెలికి తీసి వ్యాపారాలు స్థాపింపచేసి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేటట్లు చేయడం కోసమే మహిళా శక్తిప్రోగ్రామ్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. వచ్చే ఐదేళ్లలో మహిళా సంఘాల సభ్యుల సంఖ్యను 64లక్షల నుంచి కోటి వరకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వ సహకారంతో బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా లక్షల కోట్ల రుణాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో యేటా ఐదువేల గ్రామ సంఘాలకు రూ. కోటి చొప్పున రూ.5వేల కోట్ల లోన్లుఇవ్వనున్నారు. వీటితోపాటు బ్యాంకుల నుంచి వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నారు. అలాగే మహిళా సంస్థలు తయారుచేస్తున్న వస్తువులను కొన్ని సైట్లలోఅందుబాటులో ఉంచుతారు. ట్రేడ్ ఎగ్జిబిషన్‌లలో సైతం పాల్గొనేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 151 మహిళాశక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొదటగా మహిళా శక్తి క్యాంటీన్‌ను సచివాలయంలో ఏర్పాటుచేశారు. ఈ క్యాంటీన్లలో మహిళలు తయారు చేసిన అనేక వంటలను విక్రయిస్తున్నారు. ఇందిర మహిళాశక్తి క్యాంటీన్లను నిర్వహించేవారికి ఆహార పదార్థాల తయారీ, శుచీశుభ్రతపై గ్రామీణాభివృద్ధిపై అధికారులు శిక్షణను ఇప్పించారు. ఈ క్యాంటీన్లు రాష్ట్ర సచివాలయం,



జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, ఆస్పత్రులు, జిల్లా కోర్టులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, పారిశ్రామికవాడలు, ఆర్టీసీ బస్టాండ్లలో ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకైన రూ.25 లక్షల పెట్టుబడిలో 10 శాతం పెట్టుబడి మాత్రమే లబ్ధిదారులు సమకూర్చుకోవాలి. మిగిలిన 90శాతంలో 70శాతం బ్యాంకు రుణం, 20 శాతం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రాయితీలు ఇవ్వనున్నాయి. తెలంగాణలో మహిళ శక్తి పథకం కింద ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను మహిళ స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా సంఘాల వారికి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సభలు, సమావేశాల నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించింది. వీరికి స్టేజ్ అలంకరణ, ఆతిథ్యం, స్క్రీన్‌లు, సౌండ్ బాక్సులు, వీడియోగ్రఫీ, ఫొటోగ్రఫీ, కేటరింగ్ తదితర అంశాలలో నిపుణులు శిక్షణనిస్తారు. అనంతరం అవసరమైన సామాగ్రి సమకూర్చుకునేందుకు రూ.15 లక్షల వరకు సాయం అందిస్తారు. ఇవేగాక రాష్ట్రంలోని 4.32 లక్షల సంఘాల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ని తయారు చేశారు. శాశ్వత ప్రాతిపదికన మహిళ సంఘాలకు నిరంతరం ఆదాయం సమకూరేలా పథకాలను రూపొందించారు. ఈయేడాది స్కూల్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను ఈ మహిళ సంఘాలకే అప్పగించారు. వీరు మొత్తం 63,44,985 జతల స్కూల్ యూనిఫామ్‌లు స్టిచ్చింగ్ చేసే బాధ్యతనుప్రభుత్వం వారికి అప్పగించింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కుసుమ్ అనే పథకం కింద మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ యూనిట్లను కూడా నడపనున్నారు. ఎకరం, రెండు ఎకరాల స్థలంలో కోటి, రెండుకోట్ల ఖర్చుతో సోలార్ యూనిట్లు స్థాపించనున్నారు. ఇక్కడ తయారయ్యే విద్యుత్‌ను పవర్‌గ్రిడ్‌కు అమ్ముతారు. స్వయం సహాయక మహిళలకు మహిళా శక్తి పథకం కింద పాడి పశువులు, దేశవాళి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తులు విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతిజిల్లాకు రూ.450 కోట్లతో 500 మంది మహిళా సమాఖ్యల సభ్యురాళ్లకుపాడి పశువుల యూనిట్లు ఇస్తారు. రూ.90వేల రుణసాయంతో ఒక్కో సభ్యురాలికి ఒకటి లేదారెండు పాడిపశువులను కొనుగోలు చేసి ఇస్తారు. ఇక్కో జిల్లాలో రూ.3 కోట్లతో 2వేల మందికి నాటుకోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేస్తారు. ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రుణసాయం చేస్తారు. ప్రతి జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున కోళ్ల ఫారాలు మంజూరు చేస్తారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికలహామీల్లో మొదటి హామీగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేసింది. అదే విధంగా ఒక్కో గ్యాస్ సిలిండర్‌ను రూ.500కు అందించడంతో కట్టెల పొయ్యితో వంట చేసే బాధ మహిళలకు తప్పిపోయింది. ఈపథకం ద్వారా సుమారుగా 40లక్షల మంది మహిళలకు లబ్ధిచేకూరుతుంది. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకోవడానికి ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల చొప్పున ప్రభుత్వం చేస్తున్న సహాయం మహిళల పేరుమీదే ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఈకార్యక్రమాల ద్వారా మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పుసాధ్యపడుతుంది. •

(రచయిత: చైర్‌పర్సన్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకారసంస్థ)

## క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**బాపట్ల, జూలై 28, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం వద్ద జరిగిన రోడ్డ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ వైద్యాధికారులకు సూచించారు. స్థానిక ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అధివారం ఆయన మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్, జాయింట్ కలెక్టర్ సుబ్బారావులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షతగాత్రులకు ధైర్యం చెప్పారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పూర్తిగా కొలుకునేంతవరకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. ప్రమాదానికిగల కారణాలు తెలుసుకుని మరళా ఇటువంటి సంఘటలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ మురళీ కష్ణకు సూచించారు.

## అంతరించిపోతున్న కళలను యువత ప్రోత్సహించడం ఎంతో అభినందనీయం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి




**చిలకలూరిపేట, జూలై 28, ప్రభాతవార్త:** అంతరించిపోతున్న కళలను యువత ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ కళ్యాణమండపంలో డివైఎఫ్ఐ, యస్‌యఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన పల్నాడు స్టూడెంట్ యూత్ కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత జీవితంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ ఎంతో ముఖ్యమైనవని, కనుకనే మన పూర్వికులు అన్నిరంగాలను ప్రోత్సహించేవారని తెలిపారు. అన్నిరంగాలు ముందుంటేనే సమాజం ముందుకు పోతుందని వివరించారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడటం యువత అదృష్టమని, ఆయన ఎప్పుడూ యువత భవిష్యత్ గురించే ఆలోచిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపియం జిల్లా కార్యదర్శి జి విజయకుమార్, కాళిదాస్, జన విజ్ఞానవేదిక నాయకులు ఎవి శివయ్య, సాహితీవేత్త డాక్టర్ పివి సుబ్బారావు, యూటిఎఫ్ పల్నాడుజిల్లా కార్యదర్శి తిరుమలస్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అంజనేయరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేక్ ఇన్ ఇండియా నిర్మాణానికి ఇంజనీరింగ్ విద్యార్థుల ఆలోచనలే కీలకం

### - ఇస్రో డైరెక్టర్ బి.ఎన్.రామకృష్ణ

**గుంటూరు విద్య,జూలై 28,ప్రభాతవార్త :**



ప్రతి సమస్య ఒక అవకాశంగా భావించి వాటి పరిష్కార మార్గానికి విద్యార్థుల ఆలోచనలు చేయాలని ఇస్రో డైరెక్టర్ బి.ఎన్.రామకృష్ణ పేర్కొన్నారు.ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో జరిగిన 36వ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్యఅతిధిగా ఇస్రో డైరెక్టర్ బి.ఎన్.రామకృష్ణ,గౌరవాతిధిగా ఏఎన్‌యు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధర్ పాల్గొన్నారు.అతిధులను కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,పాలకమండలి సభ్యులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.తొలుత కళాశాల ప్రాంగణంలోని రాయపాటి వెంకట రంగారావు,జాగర్లమూడి చంద్రమౌళి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కళాశాల ఎన్‌సిసి విభాగ విద్యార్థులు గౌరవ వందనం,కవాతుతో అతిధులు సభాస్థలికి చేరుకొని జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రారంభించారు.ముఖ్యఅతిధి ఇస్రో డైరెక్టర్ బి.ఎన్.రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఏఐ అన్ని రంగాలపై అధిక ప్రభావం చూపుతుందని,విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా ఎంచుకున్న రంగాల్లో ఉత్తమ ఫలితాల సాధన దిశగా నిత్యం కృషిచేయాలని కంప్యూటర్ కోర్సులతో పాటుగా సివిల్,కెమికల్,మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు కూడా ఉజ్వల భవిష్యత్తు ఉందని అంతరిక్ష పరిశోధనల్లో ఇస్రో కీర్తి అగ్రస్థానంలో ఉందని,స్పేస్ ఇండస్ట్రీ లో 300బ్రిలియన్ డాలర్ల వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయని,దానిలో భారత్ వాటా కేవలం 2శాతం మాత్రమే ఉండడం బాధాకరమన్నారు.ఎలక్ట్రానిక్ పరికరాలు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసేస్థాయికి విద్యార్థులు అంకుర పరిశ్రమల స్థాపనలు వైపు దృష్టి సారించాలన్నారు.కార్యక్రమంలో ఏఎన్‌యు ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భారతదేశ అభివృద్ధే లక్ష్యంగా వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు చేయాలని,ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్,క్లౌడ్,సైబర్ సెక్యూరిటీ కోర్సులకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు నెలకొన్నాయని,విదేశాల్లో ఉన్నత విద్య నభ్యసించినా కూడా విద్యార్థులు తమ విజ్ఞానాన్ని స్వదేశ అభివృద్ధికి వినియోగించాలని ఆయన పేర్కొన్నారు.2020-24సంవత్సరం 36వ బ్యాచ్ విద్యార్థులు వివిధ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసుకున్న 1066మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ డిగ్రీ పట్టాలను,161మంది పోస్టు గ్రాడ్యుయేట్‌లకు పిజి పట్టాలను,అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను అతిధులు,పాలకమండలి సభ్యుల చేతుల మీదుగా అందించారు.కళాశాల యాజమాన్యం అతిధులును ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్‌కుమార్,కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దాడులకు గురైన వైసిపి కార్యకర్తలకు చెక్కులు పంపిణీ

**అమృతలూరు, జూలై 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దుర్మార్గం, ధౌర్జన్యం, అరాచకం రాజ్యమేలుతుందని వైయస్ఆర్‌సిపి వేమూరు నియోజకవర్గం సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు విమర్శించారు. కూచిపూడి వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 5మండలాల వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ఆదివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో అశోక్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో వైసిపి నాయకులు, కర్యకర్తలపై టిడిపి నాయకుల, కర్యకర్తలు దాడులకు తెగబడడం దారుణమన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం చట్టం అమలు జరుగుతుందని ఇదే చట్టాన్ని అందరూ అమలు చేస్తే రాష్ట్రం ఏమౌతుందో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. పేదలకు సంక్షేమాన్ని అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమౌతుందని, ఎన్నికల్లో ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి, ఇంటింటికి తిరిగి చంద్రబాబు సంతకం చేసిన బాండ్లు పంపిణీ చేశారు ఆ బాండ్ల పరిస్థితి ఏమిటన్నారు. 14సం.రాలు సిఎంగా చేసిన చంద్రబాబునాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియకుండానే అమలు కాని హామీలు ఇచ్చావా అని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని తెలిపారు. గత 5సం.రాలు ప్రజలకు మైక్రోఫైనాన్స్ గురించి తెలియదని, ఇప్పుడు గ్రామాల్లో అధిక వడ్డీలు వసూలు చేసే మైక్రోఫైనాన్స్ సంస్థలు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో కొంతమంది టిడిపి నాయకులు ఆనంద బాబు పేరు చెప్పుకొని ఇసుక దోపిడి, కోడిపందెలు, పేకాట ఆడిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని ఆ డబ్బు ఆనందబాబుకు చేరుతుందో లేదో తెలియదని చెప్పారు. ఇప్పటికే ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. త్వరలో ప్రజలు చంద్రబాబును ఛీదరించుకొనే పరిస్థితి వస్తుందని చెప్పారు. అనంతరం నియోజకవర్గంలో టిడిపి నాయకుల దాడులకు గురైన 5గురికి ఒక్కొక్కరికి రూ.50వేలచెక్కులను వైసిపి పార్టీ ఇవ్వగా వాటిని అశోక్‌బాబు, నాయకులు అందించారు. కార్యక్రమం లో చుండూరు ఎంపిపి జాలాది రూబేను, నాయకులు యలవర్తి సురేష్‌బాబు, మోదుకూరి హరిబాబు, అన్నపు వీరరాఘవయ్య, లవకుమార్, ఏడుకొండలూ,పద్మారావు, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలి..ఎమ్మెల్యే తంగిరాల

**చందర్లపాడు, జూలై 28, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో పెట్టే ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలియజేశారు. చందర్లపాడు మండల పరిధిలోని ముప్పాళ్ళ గ్రామమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం శంకర కంటి ఆసుపత్రి పెదకాకానీ, భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, నందిగామ శ్రీ సత్యసాయి భజన మండలి, ముప్పాళ్ళ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే పేద ప్రజల కంటికి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. కంటి చూపులేని వారికి శాస్త్ర చికిత్సలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

# అమరావతి వార్త



## టీకాతో పాటు సమతుల ఆహారంతో హెపటైటిస్ నివారణ

**విజయవాడ, జూలై 28, ప్రభాత'వార్త' :** వైరల్ హెపటైటిస్‌కు టీకా తీసుకోవడంతో పాటు సమతుల ఆహారం తీసుకోవడం ప్రధానమని గాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.బి సందీప్ అన్నారు. జీర్ణక్రియ, నిర్విషీకరణ మరియు పోషకాల నిల్వకు బాధ్యత వహించే శక్తివంతమైన అవయవమైన కాలేయం ఆరోగ్యంపై దృష్టిపెట్టడం చాలా అవసరమని సంపూర్ణ ఆరోగ్యం పొందటంలో ఇది మన జీవన నాణ్యతను గణనీయంగా మెరుగు పరుస్తుందన్నారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లతో కూడిన సమతుల్య ఆహారం కాలేయ పనితీరు మెరుగు పరుస్తుందన్నారు. తగినంత నీరు తాగితే కాలేయ నిర్విషీకరణ ప్రక్రియ పరిపూర్ణంగా వుంటుందన్నారు. ఈ ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా కాలేయం స్థిరంగా వుంటుందని, కానీ అజేయమైనది కాదని గుర్తుంచుకోవాలన్నారు.

# దైవ దర్శనానికి వెళుతూ అనంత లోకాలకు









*- బస్‌ను తప్పించబోయి పల్టీ కొట్టిన ట్రాక్టర్*

*- ప్రమాద స్థలంలో ముగ్గురు మృతి, 11 మందికి గాయాలు*

*- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వేగేశన*

**కర్లపాలెం,జులై 28,ప్రభాతవార్త:** దైవ దర్శనానికి వెళుతూ ప్రమాదవ శాత్తు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలోముగ్గురు మృతి చెందగా,11 మందికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిదిలోని దమన్నవారిపాలెంలో అదివారం చోటు చేసుకుంది.బాధితుల కథనం ప్రకారం నిజాంపట్నం మండలం గట్టువారిపాలెం గ్రామానికి చెందిన సుమారు 17 మంది పత్తిపాడు నియోజకవర్గం కాకుమానుమండలం కొండపాటూరు అమ్మవారి దర్శనానికి ట్రాక్టర్‌లో బయలు దేరారు. ఈ క్రమంలో కర్లపాలెం మండలం దమన్నవారిపాలెం గ్రామ రహదారిలో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న బస్‌ను తప్పించబోవడంతో ట్రాక్టర్ అదుపు తప్పి పక్కన ఉన్న పోలాల్లో బోల్తా పడింది.ఈ సంఘటనలో ట్రాక్టర్‌లో ఉన్న గట్టు కోటేశ్వరరావు(65), గద్దం శివనాగులు(60), గద్దం లక్ష్మి(40)లు అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. మిగిలిన వారిలో సుమారుగా 11 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు మెరుగైన చికిత్స నిమ్మిత్తం క్షతగాత్రులకు 108 సహాయంలో ఏరియావైద్యశాలకు తరలించారు. అ ప్రాంతంలో గతంలో కూడా అనేక మంది మృత్యువాత పడిన సందర్భాలు అనేకం ఉన్నాయని స్థానికులు తెలియజేసారు.పలు మార్లు రహదారి శాఖ అధికారుల దృష్టికి తీసుకువెల్లినా ఫలితం లేదని స్థానికులు అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలో అనేక మలుపులు లతో పాటు రోడ్డు మార్జిన్ లేకపోవడం ,చెట్టు కోమ్మలు రోడ్డుకు అడ్డంగా ఉండటం ప్రమాదానికి ప్రధాన కారణాలు,ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా సంబందిత శాఖ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడంతో ఎందరో ప్రమాదాలకు గురై మరణించారని అవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డు ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి:**

కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం వద్ద అధివారం మద్యాహ్నం జరిగిన రోడ్డ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడంతో ఎమ్మెల్యే వేగేవన నరేంద్రవర్మ దిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు. గట్టువారిపాలెం నుంచి కొండపాటూరు వెళుతున్న సంఘటనలో ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు మృతి చెందడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని బాదితులను పరామర్శించారు. గాయపడిన వారిని మెరుగైన వైద్యం అందించాలని సిప్సార్సు చేశారు.

# తాగునీటి సమస్య లేకుండా చేయడమే నా ప్రధమ లక్ష్యం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

- మంచినీటి చెరువుకు వస్తున్న సాగర్‌జలలాను కౌన్సిలర్లు, అధికారులతో కలసి పరిశీలించిన ప్రత్తిపాటి
- టిడ్కో గృహాలను స్వంత గృహాలులేని నిరుపేదలకు అందిస్తాం : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూలై 28, ప్రభాతవార్త:** గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 2,3 నెలలనుంచి పట్టణ వాసులకు ఏర్పడిన తాగునీటి సమస్యకు చరమగీతం పాడనున్నామని, పట్టణ వాసులకు తాగునీటి సమస్యలేకుండా చేయడమే నా ప్రధమ లక్ష్యమని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణ ప్రజలకు మంచినీరు అందించే రెండు మంచినీటి చెరువులకు వస్తున్న సాగర్‌జలాలను అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్స్‌తో కలసి పరిశీలించారు. రెండు చెరువుల వద్ద మోటార్లతో నీటిని నింపుతున్న



పనులను షుమారు రెండు గంటలపాటు పరవ్యవేక్షించారు. ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ పేట తాగునీటి సమస్యను ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు. 5టిఎంసిల నీరు పట్టణ వాసుల త్రాగునీటి అవసరాలకు సరిపోవని, మరో 3 టిఎంసిల నీరు అదనంగా కావాలని మంత్రితో చెప్పి ఒప్పించడం జరిగిందని ప్రత్తిపాటి ఈ సందర్బంగా తెలిపారు. గత బుధవారం నుంచి సాగర్‌జలాలు మంచినీటి చెరువులకు వస్తున్నాయని, వచ్చేనెల6వ తేదివరకు ఈ నీటి సరఫరా కొనసాగుతుం దని వివరించారు. ఇకనుండి పట్టణంలోని మెరక ప్రాంతాలలో కూడా నీటి సమస్య లేకుండా పరిమాణాన్ని పెంచి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా ఎన్‌టిఆర్ సుజల ద్వారా రూ2కే 20లీటర్ల మంచినీటిని అందివ్వనున్నట్లు వివరించారు. ఆగస్టు 15వ తేదినుంచి 25 ఔట్‌లెట్లు ద్వారా వీటిని అందిస్తామని ప్రత్తిపాటి వివరించారు. కిన్లే వాటర్‌తో సమానంగా నాణ్యత గలిగిన మినరల్ వాటర్‌ను కేవలం రూ2కే 20 లీటర్లు ప్రజలకు అందించి తద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమం చేపట్టనున్నట్లు ఈసందర్బంగా తెలియచేశారు. టిడ్కో నివాస గృహాల విషయంలో కూడా ప్రత్యేకపర్యవేక్షణ తీసుకుంటున్నామని, అందులో బాగంగానే పట్టణ సిఐను పల్లె నిద్రచేయమని ఆదేశించగా వారు చేయడం జరిగిందని అన్నారు. త్వరలో కౌన్సిలర్లతో కలిసి తానుకూడా టిడ్కో గృహాల వద్ద పల్లెనిద్ర కార్యక్రమం చేపడతామని వివరించారు. టిడ్కో గృహాల వద్ద ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలు జరిగినా ఇక ఉపేక్షించమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. టిడ్కో గృహాల వద్ద పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేశామని, గృహాలలో నివసించేవారి రేషన్ కార్డులు పట్టణంలో ఎక్కడ ఉన్నా ఇక్కడకు మారుస్తామని వివరించారు. రేషన్




షాపును కూడా టిడ్కో గృహాలలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆసుపత్రి, పాఠశాలను కూడా టిడ్కో గృహాల సముదాయంలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆర్‌టిసి ఈడితో మాట్లాడటం జరిగిందని, ఒక ఆర్‌టిసి బస్‌ను కూడా టిడ్కో గృహాల వరకు పట్టణంనుంచి తిప్పడం జరుగుతుందన్నారు. నాడు జిల్లాలో ఎవరికి సాధ్యం కాని విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 52 ఎకరాల సముదాయంలో పూర్తిగా నిర్మించిన 4,500 గృహాలను అర్హులకే అందించి ఒక ప్రశాంతమైన వాతావరణంలో నివసించే విధంగా అన్నిచర్యలు తీసుకోనున్నట్లు ప్రత్తిపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, డిఈ తోట వెంకటరమణ, ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, కొత్తకుమారి, రాయని హరిత, కంచర్ల కరుణ, కూనల ప్రమీల, కె లక్ష్మీ తీరుమల, జంగా సుజాత, బేరింగ్ మౌలాలి, పార్వతిదేవి, టిడిపి నాయకులు షేక్ కరి ముల్లా,కందుల రమణ, మురకొండ మల్లిబాబు, షేక్ అజారుద్దిన్, నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ మాయాజాలం

- లక్షల రూపాయలు నిధులు స్వాహా
- గతంలో చేసిన సీసీ రోడ్ల పనులకు వైకాపా నేతలు బిల్లులు డ్రా
- పనులకు రాని ప్రజాప్రతినిధులకు మస్టర్లు








**కారంపూడి, జులై 28 ప్రభాతవార్త:** జాబ్‌కార్డులు కలిగిన ప్రతిఒక్కరికీ పనులు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది. 100 రోజులు పని కల్పించి పనికి తగిన వేతనం కూడా అందజేస్తూ నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తున్నప్పటికీ కొందరు అధికారులు ఉపాధిహామీ పథకాన్ని నీరు గారుస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.7 కోట్ల 80 లక్షలతో పనులు జరిగినట్లు తెలుపుతున్నారు. మండలంలోని 15 గ్రామాల్లో పంట కాలువలు, చెరువు పూడిక పనులు జరిగాయి. గ్రామ సచివాలయాలు, విలేజి క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాల భవనాలను నిర్మించారు. ఒప్పిచర్ల, మిరియాల, పేటసన్నెగండ్ల, కారంపూడి, చింతపల్లి గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల్లో లక్షల రూపాయల అవినీతి జరిగినట్లు తెలుస్తుంది. పనులు చేయకుండానే 20 లక్షల రూపాయలు స్వాహా జరిగినట్లు సమాచారం. పేటసన్నెగండ్ల గ్రామంలోనే పనులు చేయకుండా వైకాపా నేత 8 లక్షలను అధికారులు చెల్లించినట్లు తెలుస్తుంది. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండటంతో నేతలు అధికారులకు వత్తాసు పలుకుతూ నిధుల అవినీతికి పాల్పడినట్లు సమాచారం. 2018-19 సంవత్సరం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వేసిన సీసీ రోడ్లకు వైకాపా ప్రభుత్వం వేసినట్లు బిల్లులు డ్రా చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒప్పిచర్ల 10 లక్షలు, చింతపల్లి 3 లక్షల 50 వేలు, గాదెవారిపల్లె 3 లక్షల 50 వేలు డ్రా చేసినట్లు సమాచారం. ప్రజాప్రతినిధులకు అధికారులకు వత్తాసు పలకడంతో నిధులు దుర్వినియోగం చేశారనే విమర్శలు ఉన్నాయి. జాబ్‌కార్డు కలిగి పనికి రాకపోయినా వారి ఖాతాలో పనికి వచ్చినట్లు సంవత్సరానికి 25 వేల రూపాయలు జమయ్యాయి. అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం వారి ఉదాసీనతకు నిదర్శనం. గ్రామాల్లో లేనివారికి, చనిపోయిన వారికి కూడా మస్టర్లు వేసి నిధులు దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తుంది. ఉపాధిహామీ పనుల్లో అవినీతి జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అధికారులకు టార్గెట్ ఇస్తూ పలానా సమయానికి పనులు జరిగాయా ఎందుకు చేయలేదు అని అంటటారు కానీ అవినీతిని మాత్రం నిరోధించలేకపోతున్నారు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై లక్షల రూపాయలను స్వాహా చేస్తున్నారనేది సత్యం. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వైకాపా ప్రముఖుడు, వారి కుటుంబ సభ్యులు ఉపాధి పనికి వెళ్లారని వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేశారు. కానీ వారు ఏనాడూ కరవు పనికి పోయిన దాఖలాలు లేవని కొందరు జాబ్‌కార్డు దారులు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులను సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో పరిశీలించారు. గ్రామసభలు నిర్వహించి మండల కేంద్రంలో ప్రజావేదికను నిర్వహించారు. అవినీతి బయట పడకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు గోప్యంగా ఉంచారు. ఉపాధిహామీ పథకంలో అవినీతి జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామాల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఉపాధిహామీ పథకంపై నిఘా వేసి అవినీతికి పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


### ఉపాధిహామీ పథకంలో అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

కారంపూడి మండలంలోని ఉపాధిహామీ పనుల్లో అవినీతిని వెలికి తీయాలని తెలుగుదేశం పార్టీ నేతలు కోరుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో జరిగిన పనుల వివరాలను సేకరిస్తున్నామన్నారు. ఎంత నిధులు మంజూరయ్యాయి, ఎంత పనులు జరిగాయనే దానిపై పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు తెలిపారు. నిధులు స్వాహా జరిగితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

29-7-TERA PAGE 8.qxd:29-7-TERA PAGE 8.qxd 01/01/01 7:58 AM Page 1



# 'సరిపోదా శనివారం' ఫస్ట్‌లుక్ రిలీజ్



నేచరల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్సెస్,సాంగ్స్ సినిమానుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. రీసెంట్‌గా రిలీజైన నాట్ ఏ టీజర్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

ఈ రోజుమేకర్స్ సినిమాలోని కీలక పాత్రల ఫస్ట్ లుక్స్‌ని రిలీజ్ చేశారు. భద్రగా అదితిబాలన్, గోవర్ధన్‌గా అజయ్, కూర్మానంద్‌గా మురళీశర్మ, నారాయణ ప్రభగా అజయ్ ఘోష్, కాలి, మార్టిన్ సుధగా హర్షవర్ధన్, కమలాగా శుభలేక సుధాకర్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేశారు. అలాగే ఈ మూవీలో సోకులపాలెం చాలా క్రూసియల్‌గా వుంటుంది. సోకులపాలెం వరల్డ్‌ని పరిచయం చేస్తూ ఒక స్పెషల్ పోస్టర్ రివిల్ చేశారు.ఫైనల్‌గా మార్ డాలా క్యాప్షన్స్‌తో సూర్యగా నాని బ్రాండ్‌న్యూపోస్టర్‌ని షేర్‌చేశారు. నాని ఇంటెన్స్ లుక్‌లో చూస్తున్న పోస్టర్ అదిరిపోయింది. పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఈచిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య,కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్- అడ్వెంచర్‌కు కార్తిక్ శ్రీనివాస్‌ఎడిటర్. ఆగస్ట్ 29, 2024 తెలుగు, తమిళం,కన్నడ,మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'ఉషాపరిణయం' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

## సక్సెస్ ఫుల్ దర్శకుడు కె. విజయ భాస్కర్



నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె. విజయభాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతోంది. ఉషా పరిణయం అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. కె. విజయ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో శ్రీ కమల్, తార్వీ ఆకాంక్ష, సూర్య ముఖ్య తారలు. ఆగస్టు ప్రేక్షకుల ముందు రాబోతోంది. ఈ సందర్భంగా ఆకె. విజయ భాస్కర్ మీడియాతో ముచ్చటించారు. ఈ విశేషాలి.

**చాలా విరామం తరువాత 'ఉషా పరిణయం'తో రాబోతున్నారు ఇది ఎలాంటి కథ?**

ఉషా పరిణయం ప్రేమకు నేను ఇచ్చే నిర్వచనం. ఈ మధ్య ప్రేమకు అర్థం మారిపోయింది. ప్రేమ పేరుతో అమ్మాయిలపై దాడులు జరగడం ఎక్కువైపోయింది. అసలు అది ప్రేమ కాదు. అందరు అలాంటిది జరిగినప్పుడు అందరూ ప్రమోన్మాదం అని రాస్తుంటారు అలా రాయకండి. అది ఓన్లీ ఉన్మాదం. అలాంటివారు శాడిస్ట్. వారు లవర్‌కాదు. లవ్ అనేది ఎప్పుడూ హింసాత్మకంగా వుండదు. హింసాత్మకంగా వుంటే అది ప్రేమే కాదు. అలా నా స్టయిల్‌లో చెప్పాలనుకున్నా చెబుతున్నాను. ఇట్స్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్ ఇది మేసెజలా వుండదు. ఎంటర్‌టైనింగ్ వుంటుంది. అండర్ కెరీర్‌తో టూ లవ్‌ను చూపించాలనుకున్నాను.

**ఈ కథ మీ తనయుడు శ్రీకమల్ కోసం అనుకున్నారా?**

జిలేబి తరువాత నాకు సరిపోయే కథతో సినిమా చేయండి అని కమల్ అడిగారు.ఇది కమల్ వయసు మ్యాచ్ అయ్యేకథ అనిపించింది.

**మీ వారసుడంటే దర్శకత్వం వైపు వస్తాడని అందరూ అనుకుంటారు? కానీ హీరోగా చేయడానికి రీజన్?**

మొదట్లో దర్శకత్వం చేస్తానాన్నాడు. లేదు. నీకు యాక్టింగ్‌కరెక్ట్ అని నేను చెప్పాను.

**ఈచిత్రంలో పాటలకు మంచి స్పందన వస్తోంది. పాటలపై శ్రద్ధ పెట్టారనిపిస్తోంది?**

- చాలా రోజులు తరువాత అన్ని మంచి పాటలు ఆడియెన్స్‌కు ఇచ్చామనే ఫీలింగ్ ఈసినిమాతో కలిగింది.

**ఉషా పరిణయంతో యూత్‌ఫుల్ ఆడియన్స్ టార్గెట్ చేస్తున్న సినిమా అనిపిస్తుంది. ప్యామిలీ ఆడియన్స్ ఆకట్టుకును అంశాలు?**

ఈ సినిమా యూత్‌ఫుల్‌గా వుంటుంది. కానీ టార్గెట్ మాత్రం ఫ్యామిలీ ఆడియోన్స్, ఈ సినిమా తప్పకుండా అందరూ ఫ్యామిలీతో కలిసి చూసే విధంగా వుంటుంది.

# 'మెకానిక్ రాకీ' ఫస్ట్ గ్లింప్స్ లాంచ్



విశ్వక్‌సేన్, రవితేజ ముళ్లపుడి ,రామ్‌తాళ్లూరి, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ మెకానిక్ రాకీ ఎంటర్టైనింగ్ యాక్షన్ - ప్యాక్డ్ గ్లింప్స్ లాంచ్. టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ 'మెకానిక్ రాకీ'గా అలరించబోతున్నారు. ఈ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్‌ను నూతన దర్శకుడ రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ని మేకర్స్ ఈ రోజు లాంచ్ చేశారు. విశ్వక్‌సేన్, మీనాక్షి చౌదరి,శ్రద్ధా శ్రీనాథ్ ట్రయాంగిల్ లవ్ ట్రయాంగిల్ ప్రజెంట్ చేస్తూ.. సినిమాలోకి కీలక పాత్రలను రివిల్ చేసేలా ఫస్ట్ గేర్ డిజైన్ చేశారు. మెకానిక్ రాకీగా విశ్వక్‌సేన్ మ్యాసీవ్, ఇంటెన్స్‌గా కనిపించారు. ఎల్ బోర్డు స్వీక్వెన్స్ హీలేరియస్‌గా వుంది. సునీల్, నరేష్ రఘురామ్ ఇంపార్టెంట్ క్యారెక్టర్‌లో కనిపించారు.గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మాట్లాడుతూ ఇది జస్ట్ గ్లింప్స్ మాత్రమే. నా క్యారెక్టర్ చాలా కనెక్టింగ్‌గా వుంటుంది. మంచి కామెడీ టైమింగ్ వుంటుంది. మెకానిక్ రాకీ రొమాంటిక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్ అందరూ ఫ్యామిలీతో వచ్చి ఎంజాయ్ చేయండి అన్నారు.నిర్మాత తాళ్లూరి మాట్లాడుతూ, మెకానిక్ సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైన్ మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరోయిన్ మీనాక్షి మాట్లాడుతూ. మీ అందరి ప్రేమకు థాంక్‌యూ ఈ సినిమా అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది. నేను చేస్తున్న క్యారెక్టర్ రిలేబబుల్‌గా వుంది. అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు. డైరెక్టర్ రవితేజ్ మాట్లాడుతూ, నాకు అవకాశం ఇచ్చిన నిర్మాత రామ్ తాళ్లరి, హీరో విశ్వక్ థాంక్‌యూ అన్నారు.

# 'అలనాటి రామచంద్రుడు' థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్



యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ, మోక్ష లీడ్ రోల్స్‌లో నటిస్తున్న లవ్ ఎంటర్‌టైనర్ 'అలనాటి రామచంద్రుడు' చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి,శ్రీరామ్ జడపోలు నిర్మాస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ఇది ఒక అమ్మాయిని గాఢంగా ప్రేమించే నిజాయితీ గల యువకుడి కథ, తను ఆమెతో గడిపిన ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేస్తాడు. చుట్టుపక్కల ఉన్నవారందరూ తన ప్రేమ గురించి అమ్మాయికి చెప్పమని బలవంతం చేస్తారు. కానీ ఆమె నో చెబితే ఏమౌతుందో అని భయపడతారు. అయితే వీరి మధ్య కొన్ని అనుకోని సంఘటనలు చోటు చేసుకున్నాయి. కథలోని డ్రామా, ఎమోషనల్ రిచ్‌నెస్‌ని ట్రైలర్ అద్భుతంగా క్యాప్చర్ చేసింది. అర్థవంతంగా రాసిన డైలాగ్‌లు, హత్తుకునే సన్నివేశాలతో మంచి రొమాంటిక్ డ్రామాతో కంప్లీట్ లవ్‌స్టోరీని చూడబోతున్నామనే భరోసా ఇచ్చింది ట్రైలర్. కృష్ణవంశీ డెబ్యూటెంట్‌లా కాకుండా మంచి అనుభవం వున్న నటుడిలా ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్‌తో అలరించాడు. మోక్ష కూడా తన పాత్రని పర్ఫెక్ట్‌గా పోషించింది. ట్రైలర్‌లో బ్రహ్మాజీ, సుధ, ప్రమోదిని, వెంకటేష్ కాకమును, చైతన్య గరికపాటి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించారు.

# 'యావరేజ్ స్టూడెంట్ నాని' టీజర్ రిలీజ్

మెరిసే మెరిసే సినిమాతో దర్శకుడిగా మొదటి సినిమాతోను తన సత్తా చాటుకున్నారు. పవన్‌కుమార్ తన రెండో సినిమా 'యావరేజ్ స్టూటెంట్ నాని'తో హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. పవన్‌కుమార్ తన రెండో సినిమా 'యావరేజ్ స్టూటెంట్ నాని'తో హీరోగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.



శ్రీ నీలకంఠం మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న విడుదల కాబోతోంది. పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం థియేటర్లోకి రానుంది. ఆల్రెడీ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్, మోషన్ పోస్టర్, ఫస్ట్‌లుక్ పోస్టర్, ఫస్ట్ సింగిల్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను రీలీజ్ చేశారు.మోస్ట్ రొమాంటిక్‌గా సాగిన ఈ టీజర్ ఆడియోన్స్‌ను ఆకట్టుకునేలా ఉంది.

'మనం ఆర్డినరీ అయినా మనం ట్రై చేసే అమ్మాయి ఎక్స్‌ట్రార్డినరీగా ఉండాల్లి, 'కాలేజ్‌లో ఉన్నంత వరకే స్టూడెంట్ నాని.. ఆ తరువాత కూకట్‌పల్లి నాని' అంటూ సాగే డైలాగ్స్‌తో యావరేజ్ స్టూడెంట్ నాని మోస్ట్ రొమాంటిక్ అండ్ యూత్‌ఫుల్ ఎంటర్టైనర్‌గా సాగింది. ఈ టీచర్‌లో యూత్‌కి కావల్సిన ప్రతీ అంశం ఉంది. రొమాన్స్, కామెడీ, యాక్షన్ ఇలా అన్ని యాంగిల్స్‌నుటచ్ చేస్తూ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ఈ టీజర్‌లో విజువల్స్, ఆర్ఆర్ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రానికి సజీవ రాజేంద్రన్ సినిమాటోగ్రఫీ అందించారు.

# దుల్కర్ సల్మాన్ హీరోగా 'ఆకాశంలో ఒక తార'



మలయాళ సూపర్‌స్టార్ దుల్కర్ సల్మాన్ .. తెలుగు ప్రేక్షకులకే కాదు, ఇండియన్ సినీ ఇండస్ట్రీకి పరిచయం అక్కర్లేని పేరు. వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో తనదైన ముద్ర వేశారీ అగ్రకథానాయాకుడు. తెలుగులోనూ మహానటి, సీతారామం వంటి సూపర్ హిట్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఈయన అలరించిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా విడుదలైన పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌కల్కి 2898 ఏడీలోనూ అతిథి పాత్రలోనూ దుల్కర్ అలరించారు. ఇప్పుడు ఈయన కథానాయకుడిగా తెలుగులో ఓ సినిమా ప్రారంభమైంది. తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. దుల్కర్ సల్మాన్ ఇప్పుడు యూనిక్ సినిమాలు, విలక్షమైన కథాంశాలతో దర్శకుడిగా గుర్తింపు సంపాదించుకున్న పవన్ సాధినేనితో చేతులు కలిపారు. దుక్కర్‌సల్మాన్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

'ఆకాశంలో ఒక తార్లగా తెరక్కెబోత్తున్న ఈ మూవీ పోస్టర్‌లో దుల్కర్ సల్మాన్ లుక్ చాలా సింపులుగా ఉంది. ఓ రైతులా కనిపిస్తున్నారు. అదే పోస్టర్లలో ఓ అమ్మాయి స్కూల్ బ్యాగ్ వేసుకుని వెళుతుండటాన్ని చూడొచ్చు. దుల్కర్ మరో డిఫరెంట్ రోల్‌తో అలరించబోతున్నారనే విషయం పోస్టర్ ద్వారా స్పష్టమైంది. ఆడియెన్స్‌లో ఓ క్యూరియాసిటీ క్రియేట్ అవుతుంది.హృదయాన్ని హత్తుకునే ఎంటర్‌టైనర్‌గా సినిమా మెప్పించనుందనే విషం స్పష్టమవుతుంది.టాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థలైన గీతాఆర్ట్స్, స్వప్న సినిమాలతో పాటు లైట్‌బాక్స్ మీడియా బ్యానర్ సమర్పణలో సందీప్ గుణ్ణం, రమ్యగుణ్ణం ఈ మూవీని నిర్మిస్తున్నారు. అగ్ర నిర్మాణ సంస్థలు ఈ మూవీ నిర్మాణంలో భాగమవుతుండటం అందరి లోనూ ఆసక్తిని పెంచుతోంది.





# 'పురుషోత్తముడు' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

రాజ్‌తరుణ్ హీరోగా నటించిన కొత్త సినిమా 'పురుషోత్తముడు'. ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డా. రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయమయ్యారు. 'ఆకతాయ, హమ్‌తుమ్, చిత్రాలతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రామ్‌భీమన 'పురుషోత్తముడు' సినిమా రూపొంది చారు. ప్రకాష్‌రాజ్, మురళీశర్మ, రమ్యకృష్ణ, బ్రహ్మానందం, ముకేష్ ఖన్నా వంటి స్టార్ కాస్టింగ్‌తో రూపొందిన ఈసినిమా ప్రపంచ వ్యాప్తంగా అన్నిచోట్ల సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది. ఈసినిమా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనే ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో 'పురుషోత్తముడు' సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. దర్శకుడు భీమన మాట్లాడుతూ, 'పురుషోత్తముడు' సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది.మీడియా నుంచి కూడా మంచి రివ్యూస్ వచ్చాయి.పూల రైతుల సమస్యను తెరపైకి చూపడం అనేది కొత్త నేపథ్యం అనే ప్రశంసలు దక్కుతున్నాయి.మేము కంటెంట్‌ను బిలివ్ చేశాం. అది బాగుంటే ప్రేక్షకులు మిగతా విషయాలేవి పట్టించకోరని నమ్మా. ఇవాళ థియేటర్‌లో ప్రేక్షకులు అదే విషయాన్ని ప్రూఫ్ చేస్తున్నారు. మాకు ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకి కృతజ్ఞతలు చెబుతున్నాం అన్నారు.



నిర్మాత డా.రమేష్ తేజావత్ మాట్లాడుతూ, మా పురుషోత్తముడు సినిమా అన్నిచోట్ల సూపర్‌టాక్ వస్తోంది. ఒక మంచి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్ సినిమా చేశారనే ప్రశంసలు ప్రేక్షులనుంచి వస్తున్నాయి. మా డైరెక్టర్ రామ్, ఇతర టీమ్ అందరికీ థ్యాంక్స్. హీరోయిన్ హాసినీ సుధీర్ మాట్లాడుతూ, 'పురుషోత్తముడు' సినిమాలో నేను అమ్ములు క్యారెక్టర్ చేశాను. ఈ పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ మూవీలో అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్, మా ప్రొడ్యూసర్‌సనకు థ్యాంక్స్ అన్నారు. సినిమాటోగ్రాఫర్ పి.జి. విందా మాట్లాడుతూ, 'పురుషోత్తముడు' సినిమా కథ విన్న ప్పుడు చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుందని అనుకున్నాను డైరెక్టర్ ప్లానింగ్ వల్లే 'పురుషోత్తముడు' సినిమా విజువల్స్‌కు అంత మంచి పేరు వస్తోంది అన్నారు.

# అల్లరి నరేష్ 'ప్రొడక్షన్ నెం. 29' ప్రారంభం



హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, వైవిధ్యభరితమైన చిత్రాలతో అలరిస్తున్నారు. ఇటీవల ఆయన మరో వైవిధ్యమై చిత్రంతో అలరించడం కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్ టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం.29గా రూపొందనున్న ఈ సినిమా అల్లరినరేష్ పుట్టినరోజు సందర్భంగా జూన్ 30న ప్రకటించారు. ఆ సమయంలో విడుదలైన సంకేతభాషతో కూడిన కాన్సెప్ట్ పోస్టర్, ఎంతో సృజనాత్మకంగా ఉంది, సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలోనూ పోస్టర్ వైరల్ అయింది. ఇప్పుడు చిత్ర బృందం అధికారికంగా జులై 27న పూజా కార్యక్రమాలతో సినిమాను ప్రారంభించింది. 'ఫ్యామిలీ డ్రామా' చిత్రంతో ప్రశంసలు అందుకున్న రచన - దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. వారంలోజుల్లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. నూతన కాన్సెప్ట్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించి,ఘన విజయం సాధిస్తుందని ఆ సందర్భంగా నిర్మాతలు నమ్మకం వ్యక్తం చేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫర్చూన్ ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంటక్ ఇప్పుటూరి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అందాల తార రుహాని శర్మ ఈ చిత్రంలో అల్లరినరేష్‌తో తెరను పంచుకోనున్నారు. ప్రముఖ స్వరకర్త జిబ్రాన్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. జిజు సన్నీ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, రామకృష్ణ అర్రం ఎడిటర్‌గా, విశాల్ అబానీ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

29 -7pg 9 cheli.qxd:29 -7pg 9 cheli.qxd 01/01/01 6:33 AM Page 1



# ఒలింపిక్స్ బరిలో ఎమ్మెల్యే !




పారిస్ వేదికగా ఒలింపిక్ క్రీడాపోటీలు అట్టహాసంగా ఆరంభమయ్యాయి. మనదేశం తరఫున 117 మంది క్రీడాకారులు పాల్గొంటుండగా, వారిలో బిహార్‌కి చెందిన ఎమ్మెల్యే కూడా ఒకరు. అలాగని అందులో రాజకీయ నాయకులకు స్పెషల్ ఎంట్రీ ఉందనుకునేరు. అలాంటిదేమీ లేదు. ఎందుకంటే, బిహార్‌లోని జముయ్ శాసనసభ్యురాలిగా ఎంపిక కాకముందే శ్రేయసి సింగ్ షూటింగ్ క్రీడాకారిణి. అర్జున అవార్డు గ్రహీత కూడా. డబుల్ ట్రాప్ విభాగంలో 2014లో గ్లాస్గోలో జరిగిన కామన్‌వెల్త్ గేమ్‌తో రజత పతకాన్ని, 2018లో గోల్డ్‌కోస్ట్‌లో జరిగిన పోటీల్లో బంగారు పతకాన్నీ అందుకున్నారామె.

శ్రేయసి స్వస్థలం గిదౌర్. ఢిల్లీలోని హన్స్‌రాజ్ కాలేజీ నుంచి ఆర్ట్స్‌లో డిగ్రీ చదివారు. ఆపై ఫరీదాబాద్‌లోని మానవ్‌రచనా యూనివర్సిటీలో ఎంబిఎ చేశారు. శ్రేయసి 2020లో జరిగిన ఆ రాష్ట్ర ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే విజయ్ ప్రకాష్‌పై 41వేల ఓట్ల మెజారిటీ సాధించారు. ఆమె బిహార్ మాజీ ఎంపి దిగ్విజయ్ సింగ్ కుమార్తె. తల్లి పుతుల్ సింగ్ బంకా నియోజకవర్గ ఎంపి. అమ్మానాన్నలిద్దరూ రాజకీయాల్లో రాణించడంతో తనూ ఆ దిశగా అడుగులు వేశారు. తాత కుమార్ నెరేందర్ సింగ్, తండ్రి దిగ్విజయ్.. ఇద్దరూ నేషనల్ రైఫిల్ అసోసియేషన్‌కి అధ్యక్షులుగా వ్యవహరించారు. ఆ ప్రేరణతో షూటింగ్‌లో కెరియర్ నిర్మించుకోవాలనుకున్నారు. అయితే, ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఎక్కువ సమయం నియోజకవర్గంలో ఉండాల్సి వచ్చేది. అక్కడ షాట్‌గన్ రేంజ్ లేకపోవడంతో సాధనకోసం ఢిల్లీ వెళ్లాల్సిన పరిస్థితి. ఇది కొంత కష్టమే అయినా.. రెండింటినీ సమన్వయం చేసుకుంటూ తరచూ రైలు ప్రయాణించేవారు శ్రేయసి. మరోపక్క స్పష్టమైన లక్ష్యం, దూరదృష్టితో తమ ప్రాతినిధ్యం వహిస్తోన్న ప్రాంతాల్లో అభివృద్ధినీ పరుగులు పెట్టిస్తున్నారు. మరి మనమూ ఆల్‌ది బెస్ట్ చెబుదామా! ▫

# కొబ్బరి ఉత్పత్తులతో కోట్లు..

**పెళ్లైతే కెరీర్ ముగిసిపోతుందనుకుంటారు కొందరు.. అమ్మగా బాధ్యతలందుకున్నాక అభిరుచుల పైనా దృష్టి పెట్టే సమయం ఉండదనుకుంటారు. కానీ ఈ రెండూ అపోహలే అని నిరూపిస్తున్నారు సుమీలా జయరాజ్. పెళ్లై పిల్లలు పుట్టాకా నచ్చిన రంగంలో రాణించచ్చని తన జీవితాన్నే ఉదహరిస్తున్నారామె. ఒకానొక సమయంలో గృహిణిగా, అమ్మగా తీరిక లేకుండా గడిపిన ఆమె.. ఆపై వ్యాపారవేత్తగా మారారు.**

ప్రస్తుతం దేశవ్యాప్తంగానే కాదు..ప్రపంచ దేశాలకూ తమ ఉత్పత్తుల్ని ఎగుమతి చేస్తూ పాపులారిటీని సంపాదించుకున్నారు. మనలోని అభద్రతల్ని అధిగమించినప్పుడే అందలమెక్కగలమం'టోన్న సుమీల సక్సెస్‌ఫుల్ బిజినెస్ జర్నీ ఇది! కేరళ త్రిస్సూర్‌లోని చవకనకడ్ అనే చిన్న పట్టణం సుమీలది. భవిష్యత్తులో డాక్టర్ కావాలని కలలు కన్న ఆమె.. ఈ లక్ష్యంతోనే జంతు శాస్త్రంలో డిగ్రీ పూర్తిచేశారు. ఆపై ఆంగ్ల సాహిత్యంలో పిజి చేశాక వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. పెళ్లయ్యాక భర్తతో కలిసి ముంబయిలో స్థిరపడిన సుమీల.. కవలలకు జన్మనిచ్చారు.

ఇలా గృహిణిగా, అమ్మగా జీవితంలో బిజీగా మారిపోయారామె.

**ఉద్యోగాలనుభవం పనికొచ్చింది....** ఇలా పిల్లల బాధ్యతల్లో మునిగిపోయిన సుమీలకు తన అభిరుచులపై దృష్టి సారించే సమయం ఉండేది కాదు. అయితే వాళ్లు పెరిగే కొద్దీ ఆమెకు కాస్త సమయం మిగిలేదు. ఇక వాళ్లకు ఆరేళ్లొచ్చి స్కూలుకెళ్లాక.. ఖాళీగా ఇంట్లో ఉండలేక ఏదైనా ఉద్యోగం చేయాలనుకున్నారామె. ఇంతలోనే తన భర్తకు దుబాయ్‌లో ఉద్యోగం రావడంతో తిరిగి కేరళకొచ్చిన ఆమె.. ఇక్కడే ఓ నూనె తయారీ సంస్థలో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగంలో చేరారు. మావారు దుబాయ్ వెళ్లాక నేను, పిల్లల కేరళ వచ్చి స్థిరపడ్డాం. పిల్లల్ని స్కూల్లో చేర్పించి నేనూ జాబ్‌లో జాయినయ్యా. వర్జిన్ కోకొనట్ ఆయిల్ తయారుచేసే సంస్థలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేశా. ఈ క్రమంలోనే దేశ, విదేశీ కస్టమర్ల ఆయిల్ తయారుచేసే సంస్థలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేశా. ఈ క్రమంలోనే దేశ, విదేశీ కస్టమర్ల ఆర్డర్స్‌ని బట్టి వారితో కాల్స్ మాట్లాడేదాన్ని. వాళ్ల సందేహాల్ని నివృత్తి చేసే క్రమంలోనే ఈ నూనె ప్రాముఖ్యం, దీని ఉపయోగాల గురించి లోతుగా తెలుసుకున్నా. ఈ మూడేళ్ల ఉద్యోగానుభవం కొబ్బరి ఉత్పత్తులపై నాకు మరింత అవగాహను, ఇష్టాన్ని పెంచింది. ఈ మక్కువతోనే కొబ్బరి ఉత్పత్తుల్ని తయారుచేసే వ్యాపారం ప్రారంభిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేశా. నిజానికి గతంలో నేను వ్యాపారం గురించి ఎప్పుడూ ఆలోచించలేదు.. వ్యాపారవేత్త కావాలన్న ఆలోచనా, ఈ రంగంలో నాకు అనుభవం కూడా లేదు. అయినా ప్రయత్నించాలనిపించింది. ఇదే 'గ్రీన్ ఆరా ఇంటర్నేషనల్ పేరుతో సంస్థను ప్రారంభించేలా చేసింది అంటారు సుమీల.



**13 రకాల 'కొబ్బరి' ఉత్పత్తులు :** 2012లో 'గ్రీన్ నట్ ఇంటర్నేషనల్' పేరుతో తన ఇంటి పక్కనే ఓ షెడ్డులో చిన్న మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ని ప్రారంభించారు సుమీల. ఆపై దాన్ని క్రమంగా అభివృద్ధి చేశారు. కొన్నేళ్ల తర్వాత 'నసగ్రీన్ ఆరా ఇంటర్నేషనల్‌గా పేరు మార్చిన ఆమె.. ఈ వేదికగా పలు రకాల కొబ్బరి ఉత్పత్తుల్ని తయారు చేస్తున్నారు. వీటిలో వర్జిన్ కోకొనట్ ఆయిల్, పాల పొడి, కోకొనట్ వాటర్ వెనిగర్, కర్రీ, పౌడర్, చట్నీ, పచ్చడి, కొబ్బరి పొడి, హెయిర్ క్రీమ్..వంటి 13 రకాల ఉత్పత్తులున్నాయి.

**అదే మా ప్రత్యేకత :** సాధారణంగా వర్జిన్ కోకొనట్ ఆయిల్‌ను 'హాట్ ప్రెస్డ్ పద్ధతి'లో తయారు చేస్తారు. ఈ క్రమంలో కొబ్బరి చిప్పల్ని కాల్చి లేదంటే ఉడికించి.. ఇలా అధిక వేడిని ఉపయోగించి నూనె తయారుచేస్తారు. దీని వల్ల వాటిలోని పోషకాలు తరిగిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే తాము ఓ ప్రత్యేకమైన కోల్డ్ ప్రెస్డ్ పద్ధతిని పాటిస్తున్నామంటున్నారు సుమీల. వర్జిన్ కోకొనట్ ఆయిల్ తయారీకి సెంట్రీఫ్యూగల్ పద్ధతి'ని అనుసరిస్తున్నాం. ఇందుకోసం సెంట్రీఫ్యూగల్ మెషీన్ ఒకటి ఉంటుంది. అందులో కొబ్బరిని వేసి ఎలాంటి వేడి ఉత్పత్తి చేయకుండా.. కోల్డ్ ప్రెస్డ్ పద్ధతిలో ఈ నూనెను తయారుచేస్తున్నాం. దీనివల్ల కొబ్బరిలోని పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు తరిగిపోకుండా నిలిచి ఉంటాయి.

సాధారణంగానే కేరళలో కొబ్బరి ఎక్కువగా పండుతుంది. అందుకే స్థానిక రైతుల దగ్గరనుంచి కొబ్బరి కొనుగోలు చేసి ఈ ఉత్పత్తుల్ని తయారుచేస్తున్నా. అంతేకాదు.. మా వద్ద తయారయ్యే ఉత్పత్తులన్నీ ఆయా ఆహార సంస్థల నుంచి సర్టిఫికేషన్ పొందినవే! అంటోన్న ఈ బిజినెస్ లేడీ. ▫

## పంజాబీ ఛోలే..




**కావలసినవి :** శనగలు–2 కప్పులు, టొమాటో గుజ్జు– రెండున్నర కప్పు, ఉల్లి తరుగు కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద– ఒకటిన్నర చెంచా, యాలకులు –5, బిర్యానీ ఆకులు–2. దాల్చినచెక్క–అంగుళం ముక్క మిరియాలు పావు చెంచా , లవంగాలు –4, ఉప్పు–తగినంత, ఛోలే మసాలా–3 చెంచాలు, గరం మసాలా – పావు చెంచా, కారం–అర చెంచా, కొత్తమీర, తరుగు–అర కప్పు, జీలకర్ర పొడి–ఒకటిన్నర చెంచా, సన్నగా తరిగిన అల్లం పాదుచెంచా,మెంతి ఆకుల పొడి–అర చెంచా, నూనె–2 చెంచాలు, నెయ్యి–ఒక టేబుల్ స్పూన్.

**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి నానబెట్టి, ఆ నీళ్ల తీసేయాలి. వాటికి ఐదు కప్పుల నీళ్ల, ఉప్పు జతచేసి కుక్కర్‌లో ఐదు విజిల్స్ వచ్చేవరకూ ఉడికించాలి. కడాయిలో నూనె వేడయ్యాక బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క మిరియాలు, యాలకులు, లవంగాలు వేయాలి. మంచి వాసన వస్తుండగా అల్లం వెల్లుల్లి ముద్ద, ఉల్లి తరుగు వేసి బంగారు రంగు వచ్చేవరకూ వేగనివ్వాలి. అందులో టొమాటో గుజ్జు వేసి ఉడికించాలి. మధ్యలో అడుగంటకుండా కలియబెడుతుండాలి. పావు గంట తర్వాత ఛోలే మసాలా, కారం ఉప్పు, జీలకర్ర పొడి, ఉడికించిన శనగల, కప్పు నీళ్ల ఇంకో ఆరేడు నిమిషాలు ఉడికించాలి. నీళ్ల ఇగిరి, చక్కగా ఉడికిందనుకున్నాక.. నెయ్యి, అల్లం తరుగు, గరం మసాలా, మెంతి ఆకులు పొడి, కొత్తిమీర తరుగు వేసి కలియబెట్ట దించేయాలి. అంతే ఘుమఘుమలాడే పంజాబీ ఛోలే తిని ఆనందించడమే తరువాయి. ▫

# ఆ ఆహారంతో అతివలకు దీర్ఘాయుష్షు!

**దీర్ఘాయుష్షు! ప్రపంచంలో ది బెస్ట్ ఆహార విధానమేదీ?** అని ప్రశ్నిస్తే మెడిటెరేనియన్ పుడ్డే అనేస్తున్నారు ఇప్పుడు ఏ ఆహార నిపుణులైనా. ఆ ఆహారం మగవాళ్లందరికీ అందించే మేలుని అటుంచితే– ఆడవాళ్ల విషయంలో నిజంగా అద్భుతమే చేస్తుందని చెబుతోంది తాజా పరిశోధన ఒకటి. హృద్రోగం, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులొచ్చే ప్రమాదాన్ని కూడా 23 శాతం తగ్గిస్తోందని అంటోంది. రోజువారీ ఆహారంలో పండ్లూ కాయగూరలూ, ధాన్యాలూ, గింజల్ని తీసుకోవడమూ.. చేపలకి, గుడ్లకీ ప్రాధాన్యం ఇవ్వడమూ. వంటల్లో ఆలివ్ నూనెనే ప్రధానంగా వాడటమూ.. ఎప్పుడోకానీ మటన్ లాంటివాటిని ముట్టక పోవడమూ.. క్లుప్తంగా ఇదే మెడిటెరేనియన్ ఆహార విధానమంటే కచ్చితంగా ఇలాగే ఉండాలని లేదు. దీనికి కాస్త దగ్గరగా ఉన్న ఆహారాన్ని తీసుకున్నా సరే మహిళల ఆరోగ్యాల్లో చక్కటి మార్పులు వచ్చాయంటున్నారు ఈ పరిశోదకులు. అమెరికాలోని నరబిగమ్ అండ్ విమెన్స్ హాస్పిటల్ శాస్త్రవేత్తలు ఇందుకోసం 25 వేల మంది స్త్రీలని.. పాతికేళ్ల పాటు పరిశోదించారు. వాళ్లలో ఈ ఆహారాన్ని తీసుకుంటున్నవారిలో జీవక్రియ (మెటబాలిజం) రేటు చక్కగా ఉండటం, నడివయసు దాటినా సహజం ఇన్సులిన్ తగ్గక పోవడం, చెడు కొవ్వు పెరగక పోవడం చూశామంటున్నారు. ఆ కారణంగానే ప్రాణాంతక వ్యాధులు వాళ్ళదరికి రాలేదని చెబుతున్నారు.







# చిన్నారి తలపై పాపిట పువ్వు !

చిన్నారుల చిట్టిపొట్టి జుట్టుకు ఒక క్లిప్పు పెట్టో లేదంటే పోనీ కట్టో హెయిర్‌లుక్కును మారుస్తుంటాం. కానీ ఇకనకడున్న ఫొటోల్ని చూశారా.. ఉన్న ఆ కొంచెం జుట్టులోనే ఎన్నెన్నో కొత్త హెయిర్ స్టైళ్లనీ చూపించేశారు. హెయిర్ పిన్నులూ, క్లిప్పులు, పెట్టడంకన్నా ముందు జుట్టుతోనే అందమైన అలంకరణ తీసుకొస్తే అదిరిపోదూ అనుకున్న హెయిర్‌స్టైలిస్టులు ఈ సరికొత్త ప్రయోగాల్ని చేస్తున్నారు. నిటారు పాపిటకు అటూ ఇటూ చిన్న చిన్న పాయలల్లి ఒక హెయిర్‌స్టైల్‌ను చూపిస్తే, రకరకాల జడల అల్లికలతో పూలూ, ఆకులూ ఇంకా ఇతర డిజైన్లనీ తీసుకొస్తున్నారు. నల్లని కురులపైన కొట్టొచ్చే తెల్లని పాపిట దారులూ, సనన్నని జడల పాయల అల్లికలు–చూసేందుకు ముదొచ్చినా.. అసలు తలలో దువ్వెన పెడితేనే పరుగులు తీసే పిల్లలే ఇంత ఓపిగ్గా వైరెటీ జడల్ని ఎలా వేయించుకున్నారబ్బా అని ఆశ్చర్యమూ కలగకమానదు.







## పిల్లల అల్లరి తగ్గాలంటే..

ఇంట్లో శుభకార్యాలు జరిగేటప్పుడు ముందురోజు పిల్లలను ఎక్కువసేపు మేలుకోనీయరాదు. ఎందువల్లనంటే అసటవచ్చి మర్నాడు వారి ప్రవర్తనలో మార్పు వస్తుంది.

- ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలుంటే విడివిడిగా వారితో తల్లిదండ్రులు కొంతసేపు గడపాలి. వారిమధ్య పోట్లాటలు లేకుండా బుజ్జగించడం అలవాటు చేసుకోవాలి. ▫
- పిల్లలు భరించ లేనంత అల్లరి చేస్తే చికాకు కలిగిస్తే వారిని తిట్టికొట్టి అణచివేయకుండా వారి ప్రవర్తనకు కారణాలు తెలుసుకోవాలి.

# శివుడి అనుమతి ..



**సీతాపరహరణం తర్వాత** రామలక్ష్మణులు దండకారణ్యంలో సంచరిస్తుంటే.. వాళ్లకో మనోహరమైన ప్రాంతం కనిపించింది. సీతమ్మ వారి జాడ తెలిసేవరకూ అక్కడే నివసించాలనుకున్నాడు శ్రీరాముడు. అతడి సంకల్పాన్ని బలపరిచాడు లక్ష్మణుడు. సోదరా! నాతో ఏకీభవించినందుకు సంతోషం. అయితే ఇదెవరిదో తెలుసుకోవాలి. వారి అనుమతి లేకకుండా ఉండటం భావ్యం కాదు కదా! కనుక చుట్టుపక్కల ఎవరైన ఉన్నారేమో చూడు, వారితో మాట్లాడుదాం అన్నాడు రాముడు. వెంటనే లక్ష్మణుడు పరిసరాలను పరిశీలిస్తూ కొంత దూరం వెళ్లగా.. ఉసిరి మారేడు చెట్ల మధ్యన శివాలయం కనిపించింది. కాని అక్కడెవరు లేదు. తిరిగొచ్చి సంగతి తెలియజేశాడు. అయితే ఈ ప్రాంతానికి పరమ శివుడే అధినతి ఉంటారు. అనుమతి తీసుకో లక్షణా అన్నాడు రాముడు. లక్ష్మణుడు శివాలయం వద్దకు వెళ్లి, శివుడి ఆజ్ఞకై అర్థించాడు. వెంటనే శివలింగం నుంచి ఉజ్వలంగా ఉన్న మూర్తి వెలువడి, అద్భుతంగా నృత్యం చేసి అదృశ్యమైంది. అలా ఎందుకు జరిగిందో దాని భావం ఏమిటో లక్ష్మణుడికి అర్థం కాలేదు. సోదరుడి వద్ద వచ్చి విషయం చెప్పాడు. రాముడు చిన్నగా నవ్వి. సోదరా శివుడి ఆజ్ఞ లభించింది. కుటీరం నిర్మించు అన్నారు. ఆజ్ఞ ఎప్పుడు లభించింది ఆశ్చర్యంగా అడిగాడు లక్ష్మణుడు. లక్ష్మణా మితిమీరిన స్వార్థం, జివ్వా చాపల్యం, కామ వికారాలే కష్టాలకు మూలం. వీటిని గనుక నియంత్రించుకోగలిగితే.. ఇక్కడే కాదు ఎక్కడైనా సుఖంగా జీవించవచ్చు. ఈ మూడింటినీ మనం నిగ్రహించుకోగలమని పరమశివుడు గ్రహించాడు. కనుకనే నృత్యభంగిమలో దర్శనమిచ్చి తన అంగీకారాన్ని తెలియజేశాడు అంటూ వివరించాడు శ్రీరాముడు. ▫

ఆధ్యాత్మికం

# అన్నంతో సౌందర్యం ..

**చర్మానికి మేలిమి ఛాయను** అందించడంలో బియ్యం కడుగు బాగా పని చేస్తుందనేది తెలిసిన విషయమే. కానీ అన్నంతోనూ ఇది లభిస్తుందని తెలుసా. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ వేసి బ్యూటీ పార్లర్‌లో పొందే గ్లాస్ స్కిన్‌ని పొందవచ్చు. అదెలానో తెలుసుకుందామా..

**పచ్చిపాలతో..** రెండు టేబుల్ స్పూన్ల అన్నాన్ని తీసుకోవాలి. దానికి తగినన్ని పచ్చిపాలు లేదా పెరుగు కలిపి పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి ప్యాక్‌లా చేసి పావుగంటాగి చల్లని నీటితో శుభ్రం చేస్తే సరి. రైస్‌లో ఉండే అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు ముఖచార్మాన్ని తేమగా చేస్తూ వృద్ధాప్య ఛాయలను దరిచేరనివ్వవు.



**తేనెతో...** రెండు చెంచాల చొప్పున అన్నం, పులియబెట్టిన బియ్యం కడుగు, అరచెంచా చొప్పున తేనె, ఆరెంజ్ తొక్కలపొడి తీసుకుని మిశ్రమం చేసుకోవాలి. దీన్ని ముకానికి పట్టించాలి. ఆరిన తర్వాత కడిగితే సరి. పులిసిన బియ్యం నీళ్ల జిడ్డుని తగ్గించి మొటిమలు, వాటి వల్ల ఏర్పడే మచ్చలను దూరం చేస్తాయి. వారానికి కనీసం రెండుసార్లు చేస్తే నిగారింపు మీ సొంతం అవుతుంది.

**కీరాతో..** రెండు చెంచాల మెత్తగా చేసిన అన్నానికి, అదే పరిమాణంలో కీరదోస గుజ్జు కలపాలి. దీన్ని ముఖం, మెడ భాగాలకు పట్టించి పావుగంటాగి కడగాలి. కీరా చర్మ రంధ్రాలను బిగుతుగా చేస్తుంది. విటమిన్– ఐసి, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలను తగ్గిస్తాయి. అలసిన కళ్లకు ఉపశమనం కలిగించడమే కాకుండా కంటి చుట్టూ నల్లటి వలయాలను తగ్గిస్తుంది. అదనపు నూనెలను నివారించి చర్మాన్నిహైడ్రేట్ చేసి కాంతి మంతంగా కనిపిస్తుంది.

**క్యారెట్, అన్నం..** చెంచా చొప్పున క్యారెట్ ముక్కలు, అన్నం తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేయాలి. క్యారెట్‌లో ఉండే బీటా కెరోటిన్,విటమిన్ సి ఫెనోలిక్ ఆమ్లాలు చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. ఎండవల్ల ఏర్పడే డార్క్‌స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఫ్రీరాడికల్‌తో పోరాడి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ▫

# అల్లం పొడి ఇంట్లోనే ..



*డ్రైడ్ జింజర్ పౌడర్ అంటే శొంఠి పొడి అనుకుంటారు కొందరు. నిజానికి అల్లాన్నే ఎండబెట్టి పొడి చేస్తారు. వంటలకు అదనపు రుచి తెప్పిస్తుంది. ఇంతకూ ఈ పొడిని ఎలా తయారు చేయా లంటే పావు కిలో అల్లం కడిగి, పొట్టు తీయాలి. ఎంత మాత్రం తడి లేకుండా ఆరబెట్టాలి. తర్వాత చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వీటిని పొలంలో పరిచినట్లు అమర్చి మూడు రోజులు ఎండలో ఉంచాలి. ఇంకో ఐదు రోజులు నీడలో ఆరబెట్టాలి. అలా పూర్తిగా ఎండిన తర్వాత గ్రైండర్‌లో వేసి పొడి చేయాలి. తడి లేని, గాలి చొరబడని సీసాలో ఉంచితే చాన్నాళ్ల నిలవుంటుంది. అవసరానికి వాడుకోవచ్చు. సూప్స్, కర్రీస్, స్నాక్స్‌లో వేసుకుంటే.. వాటి రుచి రెట్టింపవుతుంది, అనేక అనారోగ్యాల నుంచి కాపాడుతుంది. టీలో చిటికెడు పొడి వేశామంటే ప్రత్యేకంగా ఉండటమేకాదు. శ్వాస ఇబ్బందుల నుంచీ ఉపశమనం కలుగుతుంది.* ▫

## పసుమర్రు గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూలై 28,ప్రభాతవార్త:**



పసుమర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రాజ్యలక్ష్మి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం లో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, టిడిపి సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని దేవస్థాన కమిటి ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, షేక్ కరిముల్లా, కందుల రమణ, జాలాది సుబ్బారావు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని మాజీమంత్రి ఆలపాటి రాజా నివాసంలో కలసిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జులై28,ప్రభాతవార్త:**



గుంటూరు పట్టణంలోని మాజీమంత్రి ఆలపాటి రాజా నివాసంలో ఆయనను ఎపి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుని మాజీ మంత్రి ప్రత్తిపాటి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడిని, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆలపాటి రాజా ఘనంగా శాలువాతో సత్కరించారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా స్థాయిలో పలు అవార్డులు సాధించిన ఇందిరకు సత్కారం

**చిలకలూరిపేట,జులై28,ప్రభాతవార్త:**



చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్‌కు గత సంవత్సరం అధ్యక్షురాలిగా పనిచేసిన మారెళ్ల ఇందిరకు ఆమె చేసిన సేవలకు గాను ఇన్నర్‌వీల్ జిల్లా 315 నిర్వహించిన అసెంబ్లీలో పలు అవార్డులను ఇందిరకు అందచేశారు. వాటిలో క్లబ్ ఆఫ్ ఎక్సలెన్స్, మెంబర్‌షిప్ గ్రోత్, టైటాన్ అవార్డులతో పాటుగా 26 అవార్డులను, డైనమిక్ ప్రెసిడెంట్, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డులను ప్రకటించి అందచేశారు. ఈ సందర్భంగా రోటరి కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆమెను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని మాట్లాడుతూ సెంటినరీ క్లబ్ అధ్యక్షురాలిగా సంవత్సర కాలంలో మారెళ్ల ఇందిర 134 సేవా ప్రాజెక్ట్‌లు రూ25లక్షలతో పూర్తిచేశారని తెలిపారు. కాగా ఇందిరను ప్రస్తుత అధ్యక్షురాలు గట్టు సరోజని దంపతులు ఆ అవార్డులను అందించి సత్కరించారు. క్లబ్‌కు జిల్లాలో మంచిపేరు తీసుకువచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ల ఇందిరతో పాటు క్లబ్ కార్యదర్శి రాయని హరిత, కార్యవర్గసభ్యులైన పి రమాదేవి, ఎడిటర్ సాదినేని పద్మను కూడా క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వజిల్లా మాజీ చైర్మన్ కోలా విజయలక్ష్మి, ఒయాసిస్ అధ్యక్షురాలు, మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, మారెళ్ల అప్పారావు, ప్రస్తుత కార్యదర్శి నార్నె జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సమాచారశాఖ మంత్రి డిఆర్ఎల్ మురుగన్‌ను కలిసిన హైకోర్టు న్యాయవాది బాచిన హనుమంతురావు

**చిలకలూరిపేట,జులై28,ప్రభాతవార్త:**



కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి డిఆర్ఎల్ మురుగన్ విజయవాడలో జరిగిన మేధావులు చర్చా వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది బాచిన హనుమంతురావు కలసి మాట్లాడారు. మేధావుల చర్చావేదికలో కేంద్ర బడ్జెట్‌పై వికసిత్ భారత్‌పై జరిగిన కార్యక్రమంలో బాచిన హనుమంతురావుతో పాటు మరో న్యాయవాది జొన్న శ్రీధర్‌లు చర్చావేదికలో పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు సంగపు సీతయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల,జులై28,ప్రభాతవార్త:**



మండలంలోని సంకురాత్రిపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మండలంలోని సీతయ్య నివాసానికి ఆదివారం వెళ్లి సీతయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు నాదెండ్ల మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికపై వృద్ధుడి అత్యాచారయత్నం - ఫోక్సో కేసు నమోదు

**చిలకలూరిపేట, జులై 28,ప్రభాతవార్త:**

నాదెండ్ల మండల కేంద్రంలో ఓ బాలికపై మౌలాలి అనే వృద్ధుడు (60) లైంగిక దాడికి యత్నించాడు. ఈ ఘటనపై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. చికెన్ దుకాణంలో పనిచేసే మౌలాలి సదరు బాలికను షాపులోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న బాలిక కుటుంబసభ్యులు ఆవృద్ధుడిని నిలదీయగా భయంతో పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రియేటివ్‌గా ఆలోచిస్తే విజయం మీదే

**- విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

**పొన్నూరు, జూలై 28,ప్రభాతవార్త:**



సాధారణ ఆలోచనలతో కాకుండా క్రియేటివ్‌గా ఆలోచిస్తేనే విద్యార్థులు విజయం సాధించగలుగుతారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండల పరిధి, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం డాక్టర్ లావు రత్తయ్య జన్మదినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలోనే విద్యార్థులు సరైన దిశగా ఎదగగలరనే సిద్ధాంతాన్ని తాను మొదటి నుంచి నమ్ముతున్నానని చెప్పారు. అదే సూత్రాన్ని తాము ప్రతి పాఠశాల, కళాశాలల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. కాబట్టే తమ విద్యార్థులు ఎన్నో అద్భుతాలు చేస్తున్నారని చెప్పారు. తమ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విజ్ఞాన్ సిబ్బంది కురిపిస్తున్న అభిమానం వల్లనే తాను దినదినం మరింత ఉత్సాహంగా శ్రమించడానికి కావాల్సినంత శారీరక శక్తిని, మానసిక శక్తిని ఇస్తున్నాయన్నారు. విజ్ఞాన్ సంస్థలు ఇంత అభివృద్ధి చెందడానికి ముఖ్యకారణం ఇక్కడ పనిచేసే ప్రతి ఒక్కరూ ఇష్టపూర్వకంగా, సంతోషంగా పనిచేయడం వల్లనే సాధ్యమైందన్నారు. తొలుత జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్‌పర్సన్ బి.రుద్రమదేవి, వర్సిటీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, సమన్వయకర్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ్, లారా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాసు బ్రహ్మానందరెడ్డికి ఘన నివాళి

**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :**

మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డికి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పల్నాడు రోడ్డులోని కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రముఖులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పల్నాడు ప్రాంతంలో నాగార్జునసాగర్‌తో నీటిని తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని బ్రహ్మానందరెడ్డి అభివృద్ధి చేశారన్నారు. ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. అదే విధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. వారు చూపిన మార్గంలో తాము ముందుకు వెళ్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.

## స్పేస్ పోటీల్లో బాసర విద్యార్థుల ప్రతిభ




గుంటూరువిద్య,జూలై 28, ప్రభాతవార్త : సతీష్ ధావన్ స్పెస్ సెంటర్,శ్రీహరికోట ఆధ్వర్యంలో ఆర్‌విఆర్ అండ్ జేసి కాలేజీలో నిర్వహించిన స్పేస్ ఎగ్జిబిషన్‌లో జరిగిన స్పేస్ క్విజ్‌లో బాసర కాంసెప్ట్ స్కూల్,నల్లపాడు విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. వారిలో ఎస్.కె.సాధిక మొదటి స్థానం,ఎస్.కె.సమీర్ రెండోస్థానం సాధించారు.తదుపరి ఇస్రో శాస్త్రవేత్త మరియు డైరెక్టర్ ఎ.రాజరాజన్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.వారుసాధించిన విజయానికి బాసర విద్యాసంస్థల చైర్మన్ సాదినేని మురళీమోహన్‌రావు,డైరెక్టర్ సాదినేని రాధా అభినందనలు తెలియజేశారు.

## శ్రీమేధ కెరీర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

**గుంటూరు విద్య,జూలై 28,ప్రభాతవార్త :**



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జూలై 25న ప్రకటించిన డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో బికామ్ జనరల్ అండ్ కంప్యూటర్ కోర్సులోని విద్యార్థులు అత్యధిక మార్కులతోపాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని సంస్థ డైరెక్టర్లు శేషసాయి బాబు మరియు సిఎ అన్నా నందకిషోర్ తెలియజేశారు.బికామ్ జనరల్ విభాగంలో టి.ఓలివ్ గ్లోరియానా, ఎస్‌కె సుమయా,జె.మౌని సృజన,రితిక కుమారి,వి.నరేష్‌కుమార్ లు టాప్ మార్కులు సాధించారన్నారు. బికామ్ కంప్యూటర్స్ విభాగంలో బి.షారోనికా,పి.ఆర్షియా,ఏ.మహేశ్వరీ,ఎన్.స్తుతి హర్షిత,ఎస్‌కె క్యూబా హౌసైన్ లు టాప్ మార్కులు సాధించారన్నారు.ఈ ఘనత సాధించడానికి అధ్యాపక,అధ్యాకేతర బృందం సహకారం ఎంతగానో ఉందని వారికి అభినందనలు తెలిపారు.టాపర్లను,ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులను శ్రీమేధ చైర్మన్ సిఏ అనా ్న నందకిషోర్,డైరెక్టర్ శ్రీలక్ష్మి,అధ్యాపక,అధ్యాపకేతర బృందం అభినందించారు.

## వైద్యరంగంలో డాక్టరేట్

గుంటూరు కల్చరల్,జూలై 28,ప్రభాతవార్త : కంచర్ల నాగరాజు కు ఔషధశా స్త్ర రంగంలోని ఫార్మాకాలజి లో డాక్టరేట్ ప్రధానం కాబడింది.చెన్నైలోని శ్రీ రామచంద్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్ ్స నుంచి నాగరాజు ఎవల్యూషన్ ఆఫ్ న్యూరో సైక్రాటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ మెథనొలిక్ ఎక్స్ట్రాక్ట్ ్స ఆఫ్ కైటీరియా అరకులేటా ఇన్ బిహేవిరియల్ మోడల్స్ ఆఫ్ మైస్ అనే సబ్జెక్టు మీద రీసెర్చ్ చేసినందుకుగాను డాక్టరేట్ ప్రధానం కాబడింది.ఈ థిసెస్‌కు గైడ్‌గా శ్రీరామచంద్ర యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాకాలజి ఆచార్యులు డాక్టర్ అనూష గైడ్‌గా వ్యవహరించారు.రాజమండ్రిలోని జిఎస్ఎల్ మెడికల్ కాలేజిలో ఫార్మాకాలజి డిపార్ట్‌మెంట్‌లో నాగరాజు అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తు డాక్టరేట్ సాధించాడు.ఈ సందర్భంగా డాక్టరేట్ ప్రధానం కాబడిన నాగరాజును పలువురు ప్రొఫెసర్లు,అధ్యాపకులు,తోటి స్కాలర్స్ బంధుమిత్రులు,కుటుంబ సభ్యులు అభినందించారు.

## మై బేకరి వార్షికోత్సవ వేడుకలు

**మాచర్ల, జూలై 28 ప్రభాతవార్త:**



మాచర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన మై బేకరి ప్రధమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ నేతలు హాజరయ్యారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావు, బాబుఖాన్, అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెచ్‌ఎం అలెక్స్‌రెడ్డి మృతి

**రెంటచింతల, జూలై 28 ప్రభాతవార్త:**



రిటైర్డ్ హెచ్‌ఎం అల్లం అలెక్స్ రెడ్డి (68) ఆదివారం సాయంత్రం కన్నుమూశారు. ఈయన 35 యేళ్లపాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. కొన్ని సంవత్సరాలపాటు ఎంపీయూపీ ప్రధానోపాధ్యాయునిగా పనిచేశారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న మాష్టారు మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన వారిలో చిన్నమ్మ, లేళ్ల శ్రీనివాసరావు, పుల్లారావు, లింగారెడ్డి, తుమ్మా లూర్థురెడ్డి, చంద్రశేఖరశర్మ తదితరులున్నారు.

## మీ కుటుంబం వెయ్యేళ్లు చల్లగా ఉండాలయ్య జీ.వీ


**వినుకొండ, జులై 28, ప్రభాతవార్త:**



ప్రజలకు మేలు జరిగితే చాలన్న భావనతోనే శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత 25 ఏళ్ళుగా నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని మా కుటుంబం ప్రజా సేవకే అంకితమని పేదల పెన్నిధిగా పేరొందిన ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న పెద్దల మాటను గుర్తించి నియోజకవర్గాన్ని అంధత్వ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రతి మండలం, ప్రతి గ్రామంలో శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిబిరాలకు హాజరైన వృద్ధులకు, ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం కంటి ఆపరేషన్లు చేయాల్సి ఉంటే గుంటూరు శంకర కంటి వైద్యశాలలో ఫౌండేషన్ తరుపున ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఫౌండేషన్ ద్వారా 40 వేల మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించామని చెప్పారు. ఈ నెల 14న నిర్వహించిన మెగా కంటి వైద్యశిబిరంలో ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించిన 1900 మంది శంకర్ కంటి వైద్యశాలలో ఆపరేషన్లు చేయించడానికి ఆదివారం బస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ ఛైర్మన్ గోనుగుంట్ల లీలావతి దంపతులు ఆపరేషన్లు చేయించుకోవడానికి వెళ్తున్న వారిని కలుసుకొని ఆప్యాయంగా పలకరించారు. వృద్ధులు జీ.వీ దంపతులతో కరచాలనం చేసుకొని మీ కుటుంబం నూరేళ్ళు చల్లగా ఉండాలని చేస్తున్ ్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఏ నాయకుడు మీలాగా నిస్వార్ధంగా సేవ చేయలేదని వినుకొండ నియోజకవర్గానికి మీరు చేస్తున్న సేవ అజరామరం అని శ్లాఘించారు. ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు రుణపడి ఉంటామని శివశక్తి ఫౌండేషన్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీ.వీ దంపతులు కోరారు. కార్యక్రమంలో నాయకులు పి.వి సురేష్‌బాబు, ఆయూబ్‌ఖాన్, హరిబాబు, జానీ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డంకులు తొలగి వినుకొండలో అభివృద్ధి శరవేగంగా జరగాలి : ఎమ్మెల్యే జీ.వీ

**వినుకొండ, జులై 28, ప్రభాతవార్త:**



గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక ఎన్ఎస్‌పి కాలనీలోని సాయిబాబా మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జీ.వీ ఆయన సతీమణి లీలావతి దంపతులు ఆదివారం పాల్గొన్నారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి పల్నాడు జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సాయిబాబా ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. అడ్డంకులు తొలగిపోయి వినుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా జరగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## రవికిరణ్ పలువురికి ఆదర్శం కావాలి - ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**కొల్లూరు, జూలై 28,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జువ్వలపాలెంలో విఆర్‌కె ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు సైకిళ్ళను ఆదివారం పంపిణీ చేశారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత తొమ్మిదేళ్ళుగా పార్టీలకు అతీతంగా రవికిరణ్ సేవలందిస్తుండడం అభినందనీయమన్నారు. జన్మనిచ్చిన గ్రామానికి ఎంతోకొంత మేలు చేయాలనే ఉద్దేశంతో రవికిరణ్ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని, ఆయన్ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రవికిరణ్ భట్టిప్రోలు మండలంలో కూడా చాలా గ్రామాలకు తమ సేవలను అందించారన్నారు. శ్రీమంతుడు సినిమా చూశాం కానీ సినిమా మూడు గంటల్లో అయిపోయింతుంది. ఎవరూ చేసేదేమి ఉండదు కానీ రవికిరణ్ మాత్రం నిజమైన శ్రీమంతుడని కొనియాడారు.గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు ఆ నాయకులను ఇంటికి పంపించారన్నారు.అన్ని దేశాల్లో తెలుగు ప్రజలు ఐటి రంగంలో ముందున్నారంటే చంద్రబాబునాయుడు వేసిన పునాది అని చెప్పారు. వేములపల్లి కిరణ్ మాట్లాడుతూ ఆదివారం ఇంటికి వచ్చినప్పుడు నలుగురు పిల్లలు సైకిల్ కావాలని అడిగారన్నారు. అది చూసి ఇలా ఎంతమంది పిల్లలు ఇబ్బంది పడుతున్నారో విచారణ చేయించామన్నారు.అందరూ పాఠశాలకు వెళ్ళేందుకు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి బాల, బాలికలకు వేర్వేరుగా సైకిళ్ళను తెప్పించి ఇవ్వడం జరిగిందన్నారు. 275మంది విద్యార్థులకు రూ.15లక్షలు ఖర్చు చేసి వీటిని సమకూర్చినట్లు చెప్పారు. పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న అన్నం

**బాపట్ల,జులై28,ప్రభాతవార్త:**



సేవా భావం,పేదల అభ్యున్నతి,అపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ఆపన్నహస్తం అందించే వ్యక్తి మాజి శాసన మండలి సభ్యులు,బిజెపి సీనియర్ నాయకులు అన్నం సతీష్‌ప్రభాకర్,బాపట్ల నియోజకవర్గంలో ప్రజలకు ఏవరికి ఏవిధమైన సమస్య ఉత్పన్నమైనా మొదటిగా గుర్తుకు వచ్చేది అన్నం అనే చెప్పాలి, ప్రమాదాలు జరిగినా,ఎదైనా ఇబ్బంది జరిగినా,అది వైద్య పరంగాకాని,ఆర్థిక పరంగా కాని,మాసనికంగా కాని ఏవిషమైనా స్వతం మనిషిగా అందరూ చెప్పుకోవాలని ప్రయత్నించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అని కేవలం అన్నం సతీష్ ప్రభాకర్ మాత్రమే అనే విషయం నియోజక వర్గ ప్రజలందరికి తెలుసు, అందులో బాగంగా బాపట్ల నియోజకవర్గంలో నికర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలె గ్రామంలో జరిగినప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, 11 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. అయితే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం బాపట్ల ఏరాయా వైద్యశాలకు తరలించారు. ఈ క్రమంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిం చాలని వైద్యులు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు సిఫ్సార్సు చేశారు. ఈ క్రమంలో క్షతగాత్రులను మాజీఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ సహాకారంతో అంబులెన్స్‌లను ఏర్పాటు చేసి గంటూరు తరలించారు.

## ఘనంగా గంటా నవీన్ జన్మదిన వేడుకలు

**బాపట్ల,జులై28,ప్రభాతవార్త:**



ప్రముఖ పారిశ్రామిక వేత్త,శ్రీ సాయి తేజ కన్‌స్ట్రక్షన్స్ అధినేత గంటా నవీన్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పటేల్ నగర్‌లో గల శ్రీ సాయితేజ కన్‌స్ట్రక్స్ కార్యాలయంలో గంటా నవీన్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు భారీ కేక్‌ను కట్ చేయించి అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ పాల్గొని నవీన్‌కు కెక్ తినిపించి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు,బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కమిటి అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,మాజి మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రశాషరావు,శీలం రవిలతో పాటు పట్టణ ప్రముఖులు,పత్రికా సోదరులు,మిత్రులు,అభిమానులు భారీ సంఖ్యలో చేరుకుని ఆయన కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

## విస్తారంగా పడుతున్న వర్షాలు

**యద్లపాడు, జులై 28, ప్రభాతవార్త :**



బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా మండలంలో గత కొన్ని రోజుల నుండి విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ఇప్పటి వరకు అతి ఉష్ణోగ్రతల కారణంగా వడలిపోతున్న పంటలకు ప్రాణంపోసిన విధంగా ఉందని రైతులు అంటున్నారు. ఎడతెరపని విధంగా కురుస్తున్న వర్షాలకు పొలాలలో ఉన్న చిన్నపాటి గుంటలు నీటితో కళకళలాడుతన్నాయి. అదేవిధంగా పొలాలకు నీరు సంవృద్ధిగా సరిపోవటంతో పల్లపు పొలాలలో నీరు నిల్వ అవుతుందని, వాటిని బయటికి పంపే పనిలోనిమగ్న మైనామని రైతులు తెలుపుతున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో విద్యా వ్యవస్థకు మహర్దశ : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు మహర్దశ ప్రారంభమైందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. భారతమాత ముద్దుబిడ్డల పేర్లతో ప్రజలు మెచ్చే విధంగా ప్రజలకు నచ్చేటటువంటి పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజలకు ఏం కావాలో, రాష్ట్ర అభివృద్ధికి ఏమి అవసరమో ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. గత ప్రభుత్వం పిల్లల చదువులపై కూడా రాజకీయం చేశారన్నారు. గత ప్రభుత్వ మూర్ఖపు నిర్ణయాలను ప్రక్షాళన చేస్తున్నామన్నారు. అబ్దుల్ కలాం, డొక్కా సీతమ్మ, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుల పేర్లతో తల్లికి వందనం, విద్యార్థి మిత్ర, మధ్యాహ్న బడి భోజనం, మన బడి - మన భవిష్యత్తు, బాలికా రక్షా పథకం, అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం పేర్లతో విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

**సీనియర్ నాయకులు కంకణంపాటి వీరయ్యకు నివాళి...**

నకరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కంకణంపాటి వీరయ్య మృతదేహాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వీరయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాను కప్పారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకున్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## పట్టణంలో అన్న క్యాంటీన్ల పనుల పరిశీలన

**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :**



పట్టణంలో అన్న క్యాంటీన్ల పనులను, ఈ పథకానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పరిశీలించారు. పేదవారి ఆకలి తీర్చినప్పుడే నిజమైన సంతృప్తి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రూ.15లతో మూడు పూటలా అన్నం అందించడం సంతోషమన్నారు. గత టిడిపి ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిందన్నారు. అయితే వైకాపా ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు. కూలీ పనుల కోసం పట్టణానికి వచ్చే ప్రజలకు అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పేదలకు మంచి చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవింద్‌బాబు వెంట టిడిపి నాయకులు అల్లంశెట్టి మోహన్‌రావు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన... పట్టణంలోని కాలువలలో జరుగుతున్న పూడికతీత పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం పరిశీలించారు. వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పట్టణం మొత్తం అధ్వాన్నంగా మారిందన్నారు. బరంపేట బైపాస్ కల్వర్టు పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యలను వదిలేసి గత ప్రభుత్వం ఆర్థిక దోపిడికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రస్తుత టిడిపి ప్రభుత్వం మాత్రం ప్రజలకు మంచి చేసేందుకు పనులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే బాధ్యతను టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలిపారు. కార ్యక్రమంలో పార్టీ నాయకులు కొట్టా కిరణ్, క్రాంతికుమార్, మాజీ కౌన్సిలర్లు, స్థానిక పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :**



నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఆదివార ం చాగంటివారిపాలెం గ్రామంలో నిర్వహించారు. వివరాలను హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నెల్లూరి రమేష్, వైద్యులు డాక్టర్ బెల్లం అనూషలు తెలియజేశారు. మెడికల్ క్యాంప్‌కు గ్రామస్తుల నుండి మంచి స్పందన లభించిందన్నారు. వంద మందికి పైగా ఉచిత వైద్యసేవలను పొందడం జరిగిందన్నారు. మెదడు, నరములు, ఇతర వ్యాధులకు సంబంధించి రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశామన్నారు. ఉచిత మెడికల్ క్యాంప్‌కు గ్రామ పెద్దలు సహకారం అందించారని ఛైర్మన్ డాక్టర్ నెల్లూరి రమేష్ తెలియజేశారు.

## ర్యాగింగ్‌పై అవగాహన

**నరసరావుపేట, జూలై 28 ప్రభాతవార్త :**




నూతన క్రిమినల్ చట్టాలపై, ర్యాగింగ్‌పై పట్టణ వన్‌టౌన్ సి.ఐ. కృష్ణారెడ్డి ఆదివారం కృష్ణవేణి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వివరాలను తెలియజేశారు. ఐపిసి సెక్షన్ల గురించి విద్యార్థులకు వివరించి ర్యాగింగ్ చేయడం ఎంతటి నేరమో తెలియజేశారు. అదే విధంగా భవిష్యత్తును విద్యార్థులు అంధకారం చేసుకోవద్దన్నారు. ర్యాగింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని విద్యార్థులకు సి.ఐ. కృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.లు, ఏఎస్ఐలు, హోంగార్డులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# మన ఒలింపిక్స్ క్రీడాకారులను ప్రోత్సహిద్దాం

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 28:** దేశప్రజలు ఒలింపిక్‌క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రధాని మోడీ విజ్ఞప్తి చేసారు. ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్‌లోప్రధాని ఈసారి ప్యారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ తరపున పాల్గొంటున్న క్రీడాకారులకు మరింత ఉత్తేజం ఇవ్వాలని సూ చించారు. ప్రపంచ వేదికపై త్రివర్ణ పతాకం ఎగురవేసేందుకు దేశ ఘనతను మరింత పెంచేందుకు మన ఒలింపిక్స్ ఆటగాళ్లకు మంచి అవకాశం ఇదేనన్నారు. దేశప్రజలంతా ఇందుకోసం మన క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలన్నారు. మన తల్లి మాతృభూమి కోసం మనం ప్రత్యేకంగా ఏదైనా చేయాలనిప్రధాని అన్నారు. అందువల్లనే మొక్కలునాటేప్రచారంలో మనం భాగస్వాములు కావాలన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఏక్‌పేడ్ మాకేనామ్ కార్యక్రమం కింద ఒకేరోజు రెండులక్షల మొక్కలు నాటి రికార్డు సాధించామన్నారు. దేశప్రజలు ఖాదీ దుస్తులను కొనుగోలుచేయాలని విజ్ఞప్తి చేసారు. ఇంకా ఎవరైనా ఖాదీదుస్తులు కొనకుంటే ఇప్పుడే కొను గోలు



చేయాలని ప్రధాని విజ్ఞప్తి చేసారు. ఆగస్టునెల వచ్చేస్తోందని ఇది స్వాతంత్ర్య మాసమని ఇది విప్లవానికి గుర్తు అని ఖాదీని కొనడానికి ఇంత కంటే మంచి అవకాశం ఏముందని మోడీ అన్నా ప్రధాని అభినందించారు. గణిత ఒలింపిక్స్ కూడా జరిగాయని సుమారు 100 దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో మన వాళ్లు అద్భుత విజయం సాధించారన్నారు. ఈపోటీల్లో నాలుగు బంగారుపతకాలు దక్కించుకున్న సంగతి తెలిసిందే. అస్సాంలోని చారాడ్‌దేవ్ మోదమ్‌కు యునెస్కో వారసత్వ క్షేత్రంగా గుర్తింపురావడంపై ప్రధాని హర్షం ప్రకటించారు. దేశంలో ఈ గౌరవం దక్కించుకున్న 43వ ప్రదేశంగా చారాడ్‌దేవ్ మోదమ్ ఒకటన్నారు. ఏదేశం అయినా వారసత్వ సంపదను ముందుకు తీసుకెళితేనే అభివృద్ధిని సాధిస్తుందని ప్రధాని అన్నారు. ఈ దిశగా చేసిన ప్రయత్నమే ప్రాజెక్టుపరి అన్నారు. భారత్‌మం డపంలో కళా కృతుల్లో దేశ సంస్కృతి ఉట్టిపడు తోందన్నారు. హరియానాలోని రోహ్‌తక్ లో 250 మంది మహి ళలు బ్లాక్ పెయింటింగ్, డైయింగ్‌లో శిక్షణ పొంది జీవితాలు మార్చేసు కున్నారని ప్రధాని కొనియాడారు. దేశవ్యాప్తంగా ఖద్దరు విక్రయాలు 400 రెట్లు పెరిగాయని, తొలిసారి 1.5 లక్షల కోట్ల రూపాయల టర్నో వర్‌ను దాటాయన్నారు. అంతేకాకుండా చేనేత రంగంలో ఉపాధి అవకాశాలు కూడా కొత్తగా వస్తున్నాయని అన్నారు. ఎక్కువశాతం మహిళలే ఈ రంగంలో ఉన్నారని, అందువల్ల వారు ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. మనకు విభిన్నరకాల దుస్తులు ఉంటాయని, ఖాదీ దుస్తులను ఇప్పటి వరకూ కొనుగోలు చేయకపోతే ఇకనుంచి వాటిని కొనుగోలుచేయండని సూచించారు. అలాగే దేశంలో అహోమ్ యుద్ధవీరుడు లచిత్‌బోర్ఫు ఖాన్ భారీ విగ్రహం కూడా ప్రతిష్ఠించిన అం శాన్ని గుర్తుచేసారు. దేశంలో సైనికుల ధైర్యసా హసాలకు ప్రతీక లచిత్ బోర్ఫుకాన్ అని ఆయన గుర్తుచేసారు.



# వారం రోజుల్లోనే 20కోట్ల డాలర్ల విరాళాలు

## ప్రచారంలోనూ దూసుకుపోతున్న కమలా హారిస్

**వాషింగ్టన్,జులై 28:** డెమొక్రటిక్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసేందుకు సిద్ధం అవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ విరాళాల సేకరణలో దూసుకెళుతున్నారు. బైడెన్ వైదొలిన అనంతరం బరిలోకి వచ్చిన ఆమె వారం వ్యవధిలోనే దాదాపు 20 కోట్ల డాలర్లను సేకరించడం గమనార్హం. పార్టీలో ఆమెకు రోజు రోజుకూ మద్దతు పెరుగుతుండగా ట్రంప్‌తో పోటీపరంగా కూడా ఆమె దూసుకెళుతున్నారు. అయితే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ తీవ్రంగా ఉండనుందని కేవలం కొన్ని రాష్ట్రాల్లోని తక్కువ ఓటర్లే గెలుపు ఓటములను నిర్ణయిస్తారని ఆమె ప్రచార బృందం తెలిపింది. అధ్యక్ష రేసునుంచి బైడెన్ నిష్క్రమించిన అనంతరం టీమ్ హ్యారిస్ రికార్డుస్థాయిలో 200 మిలియన్ డాలర్ల విరాళాలు సేకరించింది. ఈ మొత్తంలో 66శాతం మొదటిసారి దాతలనుంచే వచ్చాయి. అదే విధంగా 1.70 లక్షల మంది కొత్త వలంటీర్లు ప్రచార పర్వంలో చేరారు. క్షేత్రస్థాయిలో లభిస్తున్న విశేష ఆదరణకు ఇదే నిదర్శనం అని హ్యారిస్‌ఫర్‌ప్రెసిడెంట్ కమ్యూనికేషన్ డైరెక్టర్ మైఖేల్ టైలర్ తెలిపారు. అధ్యయక్ష అభ్యర్థి రేసులోకి ప్రవేశించి వారమే అయినా కూడా డెమొక్రాట్ల మద్దతుపొందినట్లు చెప్పారు. రికార్డుస్థాయిలో నిధులసేకరణ మొదలు పెద్ద ఎత్తున వలంటీర్లను కూడగట్టడం వరకూ ట్రంప్ వాన్స్ జోడీని ఓడించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. హారిస్‌తో సంవాదం జరిపేందుకు ట్రంప్ భయపడుతున్నట్లు మైఖేల్ టైలర్ విమర్శలుచేసారు. కాగా కమలా హ్యారిస్ తన ప్రచారంలో ఈ ఎన్నికలు భవిష్యతునత నిర్మాణం దేశ తిరోగమనం అనే రెండు లక్ష్యా మధ్య జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం వెనుకబడినట్లు మీరంతా భావిస్తున్నా క్రమంగా పుంజుకుంటానన్నారు. తమకు ప్రజలమద్దతు ఉందని, తమది ప్రజాపోరాటం అని అన్నారు. శనివారం ఆమె 1.4 మిలియన్ డాలర్ల విరా ళాలు సేకరించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆయన విధానాలపై మండిపడానడరు. మనం ఎలాంటి దేశంలో జీవించాలనుకుం టున్నాం? స్వేచ్ఛ, పట్టుదల, చట్టబద్ధమైన పాలన ఉన్న దేశంలోనా లేదా గందరగోళం భయం ద్వేషం ఉన్న దాంట్లోనా అని ఓటర్లను ప్రశ్నించారు. తనతో చర్చకు ట్రంప్ అంగీకరిస్తారని హ్యారిస్ ఆశాభావం వ్యక్తం చేసారు.

తన న్యాయవాద వృత్తిలో అన్నిరకాల నేరస్తులను చూసానన్నారు. మహిళలపై దుర్భాషలాడి, వినియోగదారులను మోసగించిన, స్వప్రయోజనాల కోసం నిబం ధనల్ని తుంగలోకి తొక్కిన ఇలా చాలారకాల వ్యక్తులను చూసానని వీరిలో ట్రంప్ ఏరకానికి చెందినవారో తనకు తెలుసు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనపై ఆయన చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలేనని కొట్టి పారేసారు.

# హెజ్‌బొల్లా రాకెట్లకు 12 మంది ఇజ్రాయెల్ చిన్నారుల బలి

## ప్రతీకారం తప్పదని హెచ్చరించిన ప్రధాని నెతన్యాహు



**టెల్‌అవీవ్, జులై 28:** లెబనాన్ వైపునుంచి హెజ్‌బొల్లా ప్రయోగించిన రాకెట్లు మాజ్‌దల్‌షామ్స్ అనేప్రాంతంలో 12 మంది ఇజ్రాయెలీ పిల్లలు యువతప్రాణాలను తీసాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాక స్థాయికిచేరాయి. ఈ పిల్లల హత్యకు హెజ్‌బొల్లాపై తీవ్ర స్థాయిలో ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని నెతన్యాహు హెచ్చరికలు జారీచేసారు. అనంతరం సీనియర్ సైనికాధికారులతో భేటీ అయ్యారు. అక్టోబరు 8వ తేదీనుంచి ఇజ్రాయెల్ లెబనాన్ మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. నాటినుంచి ఇదే హెజ్‌బొల్లా అతిపెద్ద దాడి ఈ ఘటన తర్వాత ఇజ్రాయెల్‌చూస్తూ ఉండబోదని ప్రధాని నెతన్యాహు అన్నారు. గతంలో ఎన్నడూ చూడనంత మూల్యం హెచ్‌బొల్లా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈఘటన సమయానికి ఇజ్రాయెల్ ప్రధాని అమెరికాపర్యటనలో ఉన్నారు. దాడివార్త తెలిసిన వెంటనే ఆయన స్వదేశానికి బయలుదేరారు. సాకర్ ఆడుకునే పిల్లలను హత్య చేసారు. ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఆ దృశ్యాలను చూసి నా హృదయం ముక్కలైందని నెతన్యాహు అన్నారు. సాకర్ ఆడితూ హెజ్‌బొల్లా దాడిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారుల మృతదేహాలకు నేడు అంతిమయాత్ర నిర్వహిస్తే వేలాదిగా పాల్గొన్నారు. గోలన్ హైట్స్‌లోని డ్రూజ్‌టౌన్‌లో ఈచిన్నారుల మృతదేహాలను కడసారి వీక్షించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చారు. దీనిలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రులను నిలదీశారు. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి మీకు సిగ్గులేదని దూషించారు. సుమారు తొమ్మిది నెలలుగా లెబనాన్ వైపునుంచి దాడులు జరుగుతున్నా తమని వదిలేసారని నిందించారు.



# విద్యార్థుల మృతి బాధాకరం: రాహుల్

**న్యూఢిల్లీ,జులై 28:** పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక భద్రతలేని నిర్మాణం, ప్రభుత్వ సంస్థల బాధ్యతా రాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో భారీ వర్షాల కారణంగా సివిల్స్ శిక్షణా కేంద్రంలోకి వరదపోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలపట్ల రాహుల్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేసారు. ఢిల్లీలోని ఒక భవనం బేస్‌మెంట్‌లో నీరుచేరి పోటీపరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులు మృతిచెందడం బాధాకరం. కొద్దిరోజుల క్రితం వర్షాలకు విద్యుత్‌ఘాతంతో ఓ విద్యార్థి మృతిచెందారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ ఘటన వ్యవస్థల సంయుక్త వైఫల్యం అని అసురక్షిత నిర్మాణంపేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక సంస్థల బాధ్యతా రాహిత్యం వల్ల సామాన్య పౌరులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని సురక్షితమైన సౌకర్యవంతమైన జీవితం ప్రతి పౌరుడి హక్కు అని దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత అని రాహుల్ తన సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు.

# ప్రతిపక్ష నేతలను కేంద్రమంత్రులు బెదరిస్తున్నారు

## లోక్‌సభ స్పీకర్‌కు కాంగ్రెస్ డిప్యూటీ నేత గౌరవ్ గొగోయ్ లేఖ

**న్యూఢిల్లీ, జులై 28:** ప్రతిపక్ష నేతలను కేంద్ర మంత్రులు బెదరిస్తున్నారని, అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ నేత గౌరవ్ గొగోయ్ ఆరోపించారు. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. పార్లమెంటరీ ప్రవర్తన ప్రమాణాలు దిగజారడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జులై 26న హర్యానా మాజీ సిఎం భూపీందర్‌సింగ్ హుడాపై, జులై 25న రాజ్యసభ ఎంపి సోనియాగాంధీపై కేంద్రమంత్రులు రాజీవ్ రంజన్ సింగ్, రవ్‌నీత్‌సింగ్ బిట్టు బెదరింపు, అన్‌పార్లమెంటరీ భాషను ఉపయోగించారని గౌర్ గొగోయ్ ఆరోపించారు. అలాగే బిజెపి ఎంపి నిషికాంత్ దూబే కూడా సభలో మతపరమైన భాషను ఉపయోగించారని విమర్శించారు.

కాగా, లోక్‌సభలో నీచమైన ప్రకటనలు చేస్తున్న వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని గౌరవ్ గొగోయ్ డిమాండ్ చేశారు. ఈ అంశంలో



జోక్యం చేసుకోవాలని కోరుతూ స్పీకర్ ఓం బిర్లాకు శనివారం లేఖ రాశారు. 'లోక్‌సభలో పార్లమెంటరీ ప్రవర్తనా ప్రమాణాలు దిగజారగడం పట్ల తీవ్ర ఆందోళన చెందిన నేను మీకు ఈ లేఖ రాస్తున్నా. ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల సమావేశాల్లో అనేక ఉదంతాలు రుజువు చేస్తున్నాయి. తరచుగా ప్రతిపక్ష సభ్యులపై ప్రభుత్వ మంత్రులు అసాంఘిక, అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారు. బెదరింపులకు పాల్పడుతున్నారు' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# యుపి అసెంబ్లీ ప్రతిపక్ష నేతగా మాతాప్రసాద్ పాండే

**లక్నో,జులై 28:** ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాది పార్టీకి చెందిన మాతాప్రసాద్ పాండే ఆ రాష్ట్ర అసెంబ్లీలోప్రతిపక్ష నాయకుడిగా ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ లోక్‌సభకు ఎన్నికయ్యారు. దీనితో అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా ఉన్న ఆయన స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో 81 ఏళ్ల సీనియర్ నాయకుడు అయిన మాతాప్రసాద్ పాండేను అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఎస్పీచీఫ్ అఖిలేష్ యాదవ్ నియమించారు. సిద్ధార్థనగర్ జిల్లాలోని ఇత్వా నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న మాతాప్రసాద్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండుసార్లు అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పనిచేసారు. కాగా యుపి మాజీ మంత్రి కాంత్ ఎమ్మెల్యే కమల్‌అక్తర్ అసెంబ్లీలో సమాజ్ వాదీ పార్టీ చీఫ్‌విప్‌గాను, రాణిగంజ్ ఎమ్మెల్యే రాకేష్ కుమార్‌వర్మ ఆపార్టీ డిప్యూటి విప్‌గాను ఉన్నారు.




# పదేళ్లలో కర్ణాటకకు రూ. 2 లక్షల కోట్లకుపైగా నిధులు

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**బెంగళూరు, జులై 28:**కర్ణాటక హక్కులను తాము ఎప్పుడూ ఉల్లంఘించలేదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కర్ణాటక ప్రభుత్వం ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తోందని విమర్శించారు. పదేళ్ల రాష్ట్ర అభివృద్ధికి రూ. 2 లక్షల కోట్లకుపైగా ఇచ్చామని.. యుపిఎ పాలనలో కేవలం రూ. 81వేల కోట్ల బడ్జెట్‌ను మాత్రమే ఇచ్చిందన్నారు. బెంగళూరులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ కర్ణాటకకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న ప్రచారంతో ఎవరికీ లాభం లేదన్నారు. ఢిల్లీలో యుపిఎ అధికారంలో ఉన్న సమయంలో 2004 నుంచి 2014 పదేళ్లలో కర్ణాటకకు రూ.81,791 కోట్లు మాత్రమే అందాయన ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. 2014 నుంచి 2024 మధ్య ప్రధాని మోడీ ప్రభుత్వంలో రూ. 2,95,818 కోట్లను కేటాయించిందని చెప్పారు. యుపిఎ కేవలం



రూ. 60,779 కోట్లను ఎయిడ్ గ్రాంట్‌గా ఇచ్చిందని చెప్పారు. ప్రధాని మోడీ ప్రభుత్వం పదేళ్లలో రూ. 2,39,955 కోట్ల గ్రాంట్ ఇచ్చిందన్నారు. బడ్జెట్‌లో ఉపాధి అనే పదాన్ని ఉపయోగించానన్నారు. ఇందులోని ప్రతి అక్షరానికి ఓఅర్థం ఉంటుందన్నారు. ఈ అంటే ఉపాధి అని.. ఎం అంటే మధ్యతరగతి అని.. ఇలా ప్రతి అక్షరానికి కొంత అర్థం ఉంటుం దన్నారు. బడ్జెట్‌లో యువత, ఎంఎస్‌ఎంఇ లకు పెద్దపీట వేశామన్నారు. ఉన్నత విద్య కోసం రుణం సైతం ఇస్తున్నామన్నారు. నేరుగా మధ్య తరగతి కుటుంబాలకు, భారత్‌లో చదువుతున్న యువతకు ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు.



# విడాకులు పొందిన మహిళలే టార్గెట్.. 20 మంది మహిళలను మోసం చేసిన నిత్యపెళ్లికొడుకు

**ముంబయి, జులై 28:** విడాకులు పొందిన మహిళలే లక్ష్యంగాచేసుకుని బాధల్లో ఉన్నవారిని పెళ్లిపేరుతో నమ్మించి మోసానికి పాల్పడ్డాడు ఒక దుండగుడు. అలా ఒక్కరుకాదు ఇద్దరు కాదు ఏకంగా 20 మందికిపైగా మహిళలను మోసంచేసి నగదు విలువైన వస్తువులతో పరారైన నిత్య పెళ్లికొడుకును మహారాష్ట్ర పోలీసులు అరెస్టుచేసారు. పోలీసులు వెల్లడించిన వివరాలప్రకారం మ్యాట్రిమోని వెబ్‌సైట్ ద్వారా ఫిరోజ్‌క్ష నియాజ్ షేక్(43) అనే వ్యక్తి విడాకులు పొందిన మహిళలే లక్ష్యంగా మోసాలకు పాల్పడ్డాడు. మాయమాటలతో నమ్మించి పెళ్లికి ఒప్పించేవాడు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఢిల్లీ, యూపి ఇలా దేశవ్యాప్తంగా 20 మందికిపైగా మహిళలను వివాహం చేసుకుని పెళ్లి అనంతరం వారివద్ద లక్షల నగదు, నగలు విలువైన వస్తువులతోపరారయ్యేవాడు. ఆతడ చేతిలో మోసపోయిన యువతి ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మోసం వెలుగు చూసింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేసారు. ఆతడిని థాణెలోని కళ్యాణ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. నిందితుడినుంచి ఆరుక్షలకు పైగా నగదు ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్లు, చెక్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మ్యాట్రిమోనీ వేదికగా 2015నుంచి మోసాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది.

# అమర్‌నాథ్‌కు రికార్డుస్థాయిలో భక్తుల రాక

**డెహ్రాడూన్, జులై 28:** దక్షిణ కాశ్మీర్‌ఫ ర్వతాల్లో భూమికి 3880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకునే యాత్రికుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. అమర్‌నాథ్ యాత్ర ఈ ఏడాది గత సంవత్సరం రికార్డును బద్దలు కొడుతూ సరికొత్తరికార్డును సృష్టించింది. కేవలం 29 రోజుల్లో 4.51 లక్షలమంది ఈయాత్రలో పాల్గొని అమర్‌నాథ్ గుహల్లోని మంచుశివలింగాన్ని దర్శించుకున్నారు. జూన్ 29న ఈయాత్ర ప్రారంభం కాగా 29 రోజుల్లోనే ఈ రికార్డుసాధించినట్లు అమర్‌నాథ్ ఆలయబోర్డు ఎస్‌ఎఎస్‌బి ప్రకటించింది. గత ఏడాది పూర్తి యాత్రాకాలంలో 4.45 లక్షలమంది అమరనాథ్ దర్శించినట్లు తేలింది. శనివారం సుమారు 8 వేలమంది అమర్‌నాథ్‌ను సందర్శించారని, మరో 1677 మందితోకూడిన బృందం జమ్ములోని భాగ్‌వతినగర్ యాత్రినివాస్‌నుంచి జమ్ములోని పవిత్ర అమరనాథగుహకు బయలుదేరిందని అధికారులు చెప్పారు. వీరిలో 408 మంది





యాత్రీకులు తెల్లవారుజామున 3.35 గంటలకు, 24 వాహనాల కాన్వాయ్ ఎస్కార్టుతో బయలుదేరారని మరో 1269 మంది 43 వాహనాల ఎస్కార్ట్‌తో సౌత్ కాశ్మీర్ పహల్‌గావ్ బేస్‌క్యాంప్‌నుంచి బయలుదేరారని వారు తెలిపారు. సిఏపిఎఫ్, జమ్ముకాశ్మీర్ పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లకారణంగా ఈ ఏడాది యాత్ర సజావుగా ప్రశాంతంగాజ రుగుతున్నట్లు ఆలయబోర్డుప్రకటించింది. 52రోజులపాటుసాగే అమర్‌నాథ్ యాత్ర ఆగస్టు 29వ తేదీతో ముగుస్తుంది. అదేరోజు శ్రావణ పౌర్ణమి, రక్షాబంధన్ పండుగలు కూడా జరుపుకుంటారు.

# మమతను అవమానించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం

## శివసేన యుబిటి నేత సంజయ్‌రౌత్

**ముంబై, జులై 28:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన 'నీతి ఆయోగ్' సమావేశంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ప్రసంగిస్తుండగా మైక్ కట్టివేయడం ఆమెను అవమానించడమేనని శివసేన (యుబిటి) నేత సంజయ్‌రౌత్ అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండగా మైక్ ఆపేసే ప్రక్రియ ప్రజస్వామ్య సూత్రాలకు విరుద్ధమని చెప్పారు. నీతి ఆయోగ్ అంటే ఆర్థిక కమిషన్ అని, దానిని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆ పేరును నీతి ఆయోగ్‌గా మార్చినంత మాత్రాన ఆ పేరు చెప్పి రాజకీ యాలు చేయడం ఎంతమాత్రం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక సమస్యలు ఉంటాయని, వాటిని తెలిపేందుకు అవకాశం ఇవ్వాలన్నారు.

**మా సిఎం ఉత్త చేతులతో వచ్చారు..**

కేంద్ర బడ్జెట్‌లోన మహారాష్ట్రకు నిధులు కేటాయింపు, పన్నుల పంపిణీ వ్యవహారంపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సంజయ్ రౌత్ విమర్శలు గుప్పించారు. కేంద్రం కేటాయించిన నిధులు దేశ ప్రజలకు చెందినవని, వివిధ పన్నుల రూపేణా వీటిని వసూలు చేస్తుంటారని చెప్పారు. అలాంటప్పుడు మహారాష్ట్రకు బడ్జెట్‌లో దక్కిందేమిటి? అని ప్రశ్నించారు. తమ ముఖ్యమంత్రి ఖాళీ చేతులతో తిరిగొచ్చారని విమర్శించారు.



**మమత వివాదం..** కేంద్ర బడ్జెట్‌లో బిజెపి పాలిత రాష్ట్రాలకే నిధులు కేటాయించి తమ రాష్ట్రాల పట్ల వివక్ష చూపా రంటూ పలు రాష్ట్రాల సిఎంలు 'నీతి ఆయోగ్' సమావేశాన్ని బహిష్కరించగా, పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ హాజరయ్యారు. అయితే, సమావేశం నుంచి ఆమె వాకౌట్ చేశారు. తాను మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారని సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ ఆమె ఆరోపించారు. ఎపి, గోవా, అసోం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సిఎంలు మాట్లాడేందుకు ఎక్కువ సమయం ఇచ్చారని ఆరోపించారు. తదుపరి నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కానని చెప్పారు. కాగా, మమత ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. ప్రసంగానికి కేటాయిం చిన పూర్తి సమయాన్ని మమత ఉప యోగించుకున్నారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు. కొందరు ముఖ్య మంత్రులు స్వయంగా రిక్వెస్ట్ చేసుకుని తమకు కేటాయించిన సమయంకంటే ఎక్కువ సేపు మాట్లాడారని, వారికి అదనపు సమయం కేటాయించారని చెప్పారు. సిఎం మమతా బెనర్జీ సహా ఏ ఒక్కరి మైకులు స్విచ్ఛాఫ్ చేయలేదని, కేవలం అబద్ధాల ప్రచారానికి మమతా దిగారని తెలిపారు.

# 28మంది న్యాయవాదులకు కేరళ హైకోర్టు శిక్ష

**న్యూఢిల్లీ,జులై 28:** 28 మంది న్యాయవాదులకు కేరళ హైకోర్టు సరికొత్త విధానంలో శిక్ష విధించింది. ఆ న్యాయవాదులంతా కొట్టాయం బార్ అసోసియేషన్‌కు చెందినవారే. గత ఏడాది వారు కొట్టాయంలో చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌కు వ్యతిరేకంగా అసభ్య దూషణలుచేసారు. వారు కోర్టు ఆవరణలోనే అభ్యంతరకర నినాదాలు చేయడాన్ని కేరళ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. కోర్టు ధిక్కరణగా భావిస్తూ సదరు న్యాయవాదులపై హైకోర్టు విచారణచేపట్టింద.ఇ అయితే 28 మంది న్యాయవాదులు తాము క్షమాపణ చెప్పేందుకు సిద్ధమేనని ప్రకటించారు. కానీ హైకోర్టు ధర్మాసనం అందుకు అంగీకరించలేదు. క్షమాపణ చెప్పి తప్పించుకుందామనుకుంటే కుదరదని క్షమాపణలు చెప్పి వెళ్లిపోవడం అనేది చాలా సులువైన మార్గమని ఇప్పటినుంచి మీరంతా ఆరునెలలపాటు ఉచితంగా న్యాయయసేవలు అందించాలని ఎవరి నుంచి ఎలాంటి ఫీజులు వసూలుచేయకూడదని ఆదేశాల్లో వెల్లడించింది. 28మంది న్యాయవాదులు కూడా కోర్టు ఆదేశాలకు సమ్మతి తెలిపారు. కోర్టు చెప్పినట్లు తప్పకుండా చేస్తామని న్యాయవాద వృత్తిని కొనసాగించడానికి ఇదేమీ అడ్డంకి కాబోదని వెల్లడించారు.

# చిన్నతనంలో అమెరికా వెళ్లిన వారికి 'బహిష్కరణ'ముప్పు

**వాషింగ్టన్,జులై 28:**తల్లితండ్రులతో చిన్నతనంలో యుఎస్ వెళ్లినయువతీ యువకులకు దేశబహిష్కరణ ప్రమాదం పొంచి ఉంది. 21 ఏళ్లు నిండినా గ్రీన్‌కార్డు రాకపోవడంతో భారత్‌కు తిరిగి రావాల్సి న దుస్థితి ఉంది. సమస్య పరిష్కారానికి రిపబ్లికన్లు అడ్డుపడుతున్నారంటూ బైడెన్ ప్రభుత్వం సీరియస్ అవుతోంది. చిన్నతనంలోనే తల్లితండ్రులతోపాటు అమెరికావెళ్లిన లక్షలాదిమంది భారత యువతీయువకులు ప్రస్తుతం అమెరికానుంచి దేశబహిష్కరణకు గురయ్యే ముప్పు ఎదుర్కొంటున్నారు. శాశ్వత నివాసార్హత లేదా తాత్కాలిక వీసాలు రాక స్వదేశానికి తిరిగి రావాల్సి న పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అమెరికాలో ఇలాంటి వారిని డాక్యుమెంటెడ్ డ్రీమర్స్‌గా పిలుస్తారు. వీరి సంఖ్య 2.5లక్షలకు పైగానేఉంది. డాక్యుమెంటెడ్‌డ్రీమర్స్‌లో భారతీయులే అత్యధికమని స్వయంగా వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. అమెరికా నిబంధనల ప్రకారం తల్లితండ్రులతో అమెరికాకు వచ్చే చిన్నారులను వీసాదారులపై ఆధారపడిన వారిగా పరిగణిస్తారు. 21 ఏళ్లవరకూ వారు దేశంలో ఉండేందుకు అనుమతి ఉంటుంది. ఆలోపు గ్రీన్‌కార్డుదక్కితే చట్టబద్ధంగా అగ్రరాజ్యంలో కొనసాగవచ్చు. లేకుంటే వయసు మీరిందని వారిని గ్రీన్‌కార్డు జాబితానుంచి తొలగిస్తారు. దీన్ని ఏజ్‌ఔట్‌గా పిలుస్తారు. ఆ తర్వాతగ్రీన్‌కార్డు లేదా వీసాకోసం సొంతంగా ప్రయత్నించాలి. ఇందులో విఫలమైతే స్వదేశానికి తిరిగి వెళ్లిపోవాలి. అమెరికాలో ప్రస్తుతం భారతీయులు వారి పిల్లలు సహా మొత్తం 1.2 మిలియన్లమంది వివిధ కేటగిరీల్లో దరఖాస్తుచేసుకుని గ్రీన్‌కార్డుకోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు కొందరు భారత సంతతి యువతీ యువకులు ఇప్పటికే అమెరికాలోని తమ కుటుంబాలను వీడి భారత్‌లో బంధువులవద్ద తలదాచుకుంటున్నారు. డాక్యుమెంటెడ్ డ్రీమర్స్ సమస్య పరిష్కారానికి రిపబ్లికన్స్ చట్టసభల్లో మోకాలొడ్డుతున్నారని వైట్‌హౌస్ ఆరోపించింది. కాగా గత నెలలో వివిధ పార్టీలకు చెందిన 43 మందిచట్టసభల సభ్యులు ఈ సమస్యకు పరిష్కారం కోరుతూ బైడెన్‌ప్ర భుత్వానికి లేఖ రాసారు. గ్రీన్‌కార్డులకోసం కొందరు దశాబ్దాల తరబడి వేచిచూస్తున్నారని సమస్యకు తక్షణ పరిష్కారం కోసం ప్రయత్నించాలని సూచించారు.

29-7Pg6exHMNWJQE.qxd:29-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:46 AM Page 1



# యాళీవాహనంపై కుమారస్వామి దర్శనం



**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలోనూ అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరిపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ప్రతి రోజూ రెండు వాహనాలపై స్వామి అమ్మవార్ల దర్శనం భాగ్యం స్థానిక ప్రజలతో పాటు దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కల్గుతుందది. ఈ నేపధ్యంలో ఆదివారం ఉదయం బంగారు యాళీ వాహనంపై వల్లిదేవ సేన సమేత సుబ్రమణ్యం స్వామి దివ్యదర్శనం ఇచ్చారు. అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను అలంకార గురుకుల్ చక్కగా ముస్తాబు చేసారు. ఆలయ ఇఓ ఎన్వియస్ఎన్ మూర్తి, హారతులిచ్చి ఊరేగింపుకు శ్రీకారం చుట్టారు. ఆలయంలో ఊరేగింపు జరిపిన తరువాత శివయ్య గోపురం, రాజగోపురం నుంచి వాహనాల మండపం వద్దకు చేర్చారు. ఇక్కడ బంగారు యాళీ వాహనంపై ప్రతిష్టించి గ్రామోత్సవానికి తరలించారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, దఫేదార్ రాజా, మణి ఆలయ సిబ్బంది వెంటరాగా ఉత్సవం నాలుగుమాడావీదులు, బాబూ అగ్రహారం మీదుగా ఉత్సవం సాగింది,

# మురుగా..షణ్ముఖా..వేలాయుధా..వడివేలా..

## నేడు ఆడికృత్తిక



**శ్రీకాళహస్తి, జూలై 29 ప్రభాతవార్త:** మురుగా.. షణ్ముఖా..వేలాయుధా..వడివేలా..అప్పనే..కార్తీకేయ..చెంగల్వరాయ..తిరుత్తణి వాసా.. హరోంహరా ఇవన్నీ సుబ్రహ్మణ్యస్వామిని భక్తులుపిలిచే పేర్లు. ప్రతి ఏడాది ఆడికృత్తిక మహోత్సవాలను ఎంతో అంగరంగవైభవంగా నిర్వహిస్తుంటారు. ఈనేపధ్యంలో ప్రసిద్దపుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని ఆలయంలోనూ, కుమారస్వామి కొండపై అలాగే తమిళనాడులోని తిరుత్తణితో పాటు, సుబ్రహ్మణ్యస్వామి వెలసిన ఆలయాల్లో ప్రత్యేకపూజలు, వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. నేడు ఆడికృత్తిక మహోత్సవం. ఆడికృత్తిక ఉత్సవాలను తమిళులే కాకుండా తెలుగువారు కూడా విశేషంగా జరిపించుకుంటున్నారు. ఆడికృత్తిక ఉత్సవాలు తమిళనాడులో విశేషంగా నిర్వహిస్తారు. ఆడి నెలలో ప్రయాణాలు కూడా చేయరు. శ్రీకాళహస్తి పట్టణంలోని బాబుఅగ్రహారం సమీపంలో ఉన్న విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రమణ్యస్వామి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుటకు శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. రెండేళ్ళుగా ధర్మకర్తల మండలి ఉండటంతో ఇక్కడ అభివృద్ధి కార్యక్ర మాలు విశేషంగా నిర్వహించారు. ఈ ఏడాది ఇక్కడి పరిపాలనకు ధర్మకర్తలమండలి లేదు. శాసన సభ్యుడు, ఆలయ కార్యనిర్వహాణాధికారి, శాంతి భద్రతలను పరిరక్షించే డివైయస్పి, సిఐ అందరూ కొత్తవారే. దాంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తులకు సుదర్శనం కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకోర్కెలు తీర్చే సుబ్రమణ్యస్వామి భక్తులకొంగుబంగారంగా నిలుస్తున్నాడు.

# లంక గ్రామాల సహాయక చర్యల్లో ప్రమాదం
# బోటు బోల్తా పడి యువకుడు గల్లంతు

### రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
### మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం
### జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 28, ప్రభాతవార్త:** గోదావరి వరదల సహాయక చర్యల్లో భాగంగా ఊడిమూడి లంక గ్రామానికి బోటుపై త్రాగునీరు ప్యాకెట్లు , త్రాగునీరు క్యాన్లు సరఫరా చేసేందుకై తీసుకువెళ్తున్న బోటు ప్రమాదవశాత్తు బోల్తా కొట్టడంతో ఊడిమూడి గ్రామానికి చెందిన చదలవాడ విజయ్‌కృష్ణ(26) నదిలో మునిగిపోయి గల్లంతవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దురదృష్టవశాత్తు వరద సహాయక చర్యల్లో భాగంగా ప్రమాద సంఘటన చోటుచేసుకుందన్నారు. బోటు నదిపై ప్రయాణించే సందర్భంలో డ్రైవర్ సాధారణంగా వెళ్లే మార్గం వైపు కాకుండా వేరే సమీప మార్గాన్ని ఎంచుకోవడం వల్ల ప్రమాదం చోటు చేసుకుందని ఆయన తెలిపారు. బోటులో ఆరుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారని అందరూ లైఫ్ జాకెట్లు వేసుకున్నారని, అయితే ప్రమాద సంఘటనలో చదలవాడ విజయ్‌కృష్ణ వేసుకున్న లైఫ్ జాకెట్ లూజుగా ఉండటంతో ఊడిపోయిందని కలెక్టర్ తెలిపారు. మిగతా ఐదుగురు లైఫ్ జాకెట్లు మూలంగా ప్రాణాపాయం నుండి బయటపడ్డారని, దురదృష్టవశాత్తు అనుకోని విధంగా చదలవాడ విజయ్‌కృష్ణ లైఫ్ జాకెట్ ఊడిపోవడంతో ప్రమాదవశాత్తు గల్లంతయినట్లు ఆయన స్పష్టం చేశారు. సరిగ్గా ఆదివారం మద్యాహ్నం 12.30 గంటల సమీపంలో ఈ దురదృష్టకర సంఘటన చోటు చేసుకోవడం విచారకరమన్నారు. గల్లంతయిన తండ్రి చదలవాడ పెద వెర్రియ్య పక్షవాతంతో మంచంపైనే ఉంటూ జీవనాన్ని గడుపుతున్నారని, గోదావరిలో మునిగిపోయిన విజయ్ కృష్ణకు 22 ఏళ్ల వయసు కలిగిన సోదరి కూడా ఉందని, కుటుంబ పోషణ అంతా విజయ కృష్ణపైనే ఆధారపడి ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రమాద సంఘటనపై స్పందించి అతని కుటంబానికి తక్షణ సాయంగా రూ. 5లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించారని తెలిపారు.

ఈనెల 29న సోమవారం నేడు వారి కుటుంబానికి ఆ చెక్కును అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి, స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, ఆర్డీఓ జెవివి సత్యనారాయణ, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# మూడు టి20ల సిరీస్ భారత్ కైవసం
## మరో మ్యాచ్‌మిగిలి ఉండగానే విజయం

**పల్లెకెలే:**(శ్రీలంక), శ్రీలంకలో జరిగిన రెండో టి20లో భారత్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీనితోమూడు టి20ల సిరీస్‌ను భారత్ ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసంచేసుకుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 161 పరుగులుసాధించి భారత్‌కు 162 పరుగుల లక్ష్యం విధించింది. శ్రీలంక బ్యాటింగ్‌పూర్తికాగానే భారత్ బ్యాటింగ్‌కు వస్తున్న క్రమంలో వర్షం పడటంతో మ్యాచ్ నిలిచిపోయింది.

వర్షం వెలిసిన తర్వాత డక్‌వర్త్ లూయిస్‌ప్రకారం భారత్ ఇన్నింగ్స్‌ను 8 ఓవర్లకు కుదించి లక్ష్యం 78గా నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని టీమిండియా 6.3 ఓవర్లలో మూడు వికెట్ల నష్టంతో అధిగమించింది. మూడు వికెట్ల నష్టానికి 81 పరుగులుచేసి లక్ష్యం ఛేదించింది. భారతబ్యాటర్లలో 30 పరుగుల చేసిన యశస్విజైస్వాల్ మూడో వికెట్‌గా ఔట్ అయ్యాడు. ఓపెనర్ సంజుశాంసన్ డకౌట్ అయినా యశస్వి 30 పరుగులవరకూ తీసుకెళ్లాడు. సూర్యకుమార్‌యాదవ్ 26 పరుగులుచేస్తే హార్దిక్ పాండ్యా 22 పరుగులుచేసి స్కోరును ధనాధన్ పెంచేసారు. శ్రీలంక బౌలర్లలో మహీశ్ తీక్షణ, వనిందు హసరంగ,పతిరన చెరొక వికెట్‌తీసారు. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన శ్రీలంక జట్టులో కుశాల్ పెరేరా 53 పరుగులుచేసి అర్థసెంచరీతో శ్రీలంకను ఆదుకున్నాడు. ఓపెనర్ పథు నిశాంక 32 పరుగులుచేసి రాణించాడు. కామిందు మెండిస్ 26 పరుగులతో పర్వాలేదనిపించారు. చరిత్ అసలంక 14, కుశాల్‌మెండిస్ 10, రమేష్ మెండిస్ 12పరుగులుచేసారు. ఇక శ్రీలంక మ్యాచ్‌లో మరెవ్వరూ రాణించలేకపోయారు.

భారత బౌలర్లలో అక్షర్‌పటేల్ 30 పరుగులిచ్చి రెండు వికెట్లుతీస్తే అర్ష్‌దీప్ సింగ్ 24 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసి రాణించారు. మూడో టి20 మంగళవారం జరగుతుంది. రవిబిష్ణోయ్‌ను ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికచేసారు.







# బడుగువానిలంకకు పొంచి ఉన్న వరద ముప్పు

### ఇప్పటికే గ్రామాన్ని చుట్టుముట్టిన గోదారమ్మ
### ఆరు పడవలు సిద్ధం
### చెముడు లంకలో పునరావాస కేంద్రం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 28, ప్రభాతవార్త:** వరద గోదారమ్మ పోటెత్తడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువాని లంక గ్రామానికి వరద ముప్పు పొంచి ఉంది. ఆదివారం సాయంత్రానికి ఆ గ్రామం చుట్టూ వరద నీరు చేరింది. అనేక పల్లపు ప్రాంతాల్లో వందలాది ఎకరాల పంటలు ముంపుకు గురయ్యాయి. అయితే ఈ వరద నీరు మరింత పెరిగితే ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోతాయి. ఎగువ ప్రాంతంలో వరద నీటి ఉధృతి తగ్గుముఖం పట్టడంతో ప్రస్తుతానికి ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే ముందస్తు జాగ్రత్తలలో భాగంగా పూర్తి గోదావరి నది మధ్యలో ఉండే ఆ బడుగువాని లంక గ్రామానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ధవళేశ్వరం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తే రోడ్లు మునిగిపోయి రాకపోకలు నిలిచిపోతాయి. అందుకే ఆరు మరబోట్లను సిద్ధం చేశారు. అలాగే 50 లైఫ్ జాకెట్లు, బియ్యం, మంచినీళ్ల ప్యాకెట్లు , నిత్యావసర సరుకులను ఏర్పాటు చేస్తున్నారు. మరింత వరదనీరు చేరితే ఆ ఊరిలో ఉండే 1,114 కుటుంబాలకు చెందిన సుమారు 3,600 మంది ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నారు. రోడ్డుపైకి నీరు అధికంగా చేరుతున్నందున రోడ్డుకు ఇరువైపులా కర్రలు, తాళ్లు కట్టి ప్రమాద హెచ్చరిక ఎర్ర జెండాలు ఏర్పాటు చేశారు. అలాగే ఆ గ్రామంలో వారికి పునరావాస కేంద్రంగా చెముడులంక శ్రీ కృష్ణదేవరాయ కళ్యాణ మండపాన్ని కేటాయించారు. ఇదిలా ఉండగా గత వారం రోజులుగా గ్రామంలో చొప్పెల్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. వరద ప్రమాద హెచ్చరికల అధికారులు సూచనల ప్రకారం ఇక్కడ పునరావాస ఏర్పాట్లు చేపడతామని ఆలమూరు తహసీల్దార్ డివిఎన్ అనీల్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన గ్రామంలోని ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ గోదావరి పరిసర ప్రాంతాలకు రానీయకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, అడబాల శ్రీనివాసు, రెవెన్యూ ఉద్యోగులు ఉన్నారు.

# అవినీతికి పాల్పడిన ఎఫ్‌పి షాపుల మీద చర్యలు

### మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం, జులై 28 ప్రభాతవార్త బ్యూరో:** జిల్లా అవినీతికి పాల్పడిన ఎఫ్‌పి షాపుల మీద చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని రాంనగర్‌లో ఉన్న మంత్రి నివాసరంలో సివిల్ సప్లై అధికారులు మంత్రిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెవెన్యూరికవరీ యాక్ట్‌ప్రకారం అవినీతికి పాల్పడిన ఎఫ్‌పి షాపులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శోభారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఆర్‌టిసి ఆర్ఎం ఇతర అధికారులతో మంత్రి సమావేశం :** అనంతపురం ఆర్టిసి బస్టాండ్‌లో అభివృద్ధి పనులు, ఆర్టిసి బస్సుల కండిషన్, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై ఏపిఎస్ఆర్‌టిసి అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్టిసి బస్టాండ్‌లో అభివృద్ధి పనులు చేపట్టాలని, ఆర్టిసి బస్సులను కండిషన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఆర్‌సి టిసి రీజనల్ మేనేజర్ సుమంత్, డీఈ సురేంద్రబాబు, డిపో మేనేజర్ నాగ భూపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# జెసి పవన్ ఇంటికి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**అనంతపురం, జులై 28 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం హైదరాబాదులో టిడిపి నాయకులు జెసి పవన్‌రెడ్డి ఇంటికి మర్యాదపూర్వకంగా వెళ్లారు. ఈ సందర్భంగా జెసి కుటుంబ సభ్యులు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డిని, జేసి పవన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలిసి రాష్ట్ర రాజకీయాలు చర్చించారు.

# రాయలసీమ కవి కంఠం మల్లెల

## రాయలసీమ ప్రాంత ప్రజల నిర్దిష్ట జీవితాన్ని ఆవిష్కరించిన కవి మల్లెల నరసింహమూర్తి





సభలో మాట్లాడుతున్న ప్రముఖ రచయిత రాచ పాళెం చంద్రశేఖర్‌రెడ్డి

**అనంతపురం, జులై 28 ప్రభాతవార్త బ్యూరో:** రాయలసీమ సంస్కృతి, రాయలసీమ సంక్షేమం కోసం నిరంతరం సాహిత్యాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి మల్లెల నరసింహమూర్తిని అని పలువురు వక్తలు కొనియాడారు. విమలా శశాంతి సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో జల స్వప్నం కవి మల్లెల నరసింహమూర్తి రచించిన మాకూ ఒక నది కావాలి మట్టి తంబూర కవితా సంపుటాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం రార్ష అధ్యక్షులు ఆచార్యరాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై, మాకూ ఒక నది కావాలి కవితా సంపుటిని ఆవిష్కరించిన ప్రముఖ కథ, నవలా రచయిత డాక్టర్ శాంతి నారాయణ ప్రసంగిస్తూ పంచేంద్రియాలు కూడా గ్రహించలేని వాస్తవ సంఘటనలను ఒక సిస్మోగ్రాఫ్ లాగా మల్లె సమాజంలోని వాస్తవిక పరిస్థితులను పసిగట్టి సాహిత్యం రాశారన్నారు. విశిష్ట అతిథిగా హాజరై మట్టి తంబూర కవితా సంపుటిని ఆవిష్కరించిన ప్రముఖ కవి డాక్టర్ బండారు ప్రసాద్ మూర్తి ప్రసంగిస్తూ, ఒక తాత్వికచింతన, హృదయ తడి ఉన్న కవి మల్లెల అని, రాతి గుండెలు కరిగేలా రాళ్ల మాట్లాడాలి అని కోరుకొనే కవి మల్లెల నరసింహమూర్తి అనికొనియాడారు. మట్టి తంబూర కావ్యాన్ని సమీక్ష చేసిన సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు జి.లక్ష్మి నరసయ్య ప్రసంగిస్తూ మల్లెల కవిత్వం ఎందుకు చదవాలి..? విశిష్టత ఏమిటి అని ప్రశ్నించుకుంటే, రాయలసీమ దు:ఖం వాస్తవికత మానవ సంబంధాలపై అనురక్తి ఉన్న కవి మల్లెల అని, సమాజం యొక్క జబ్బును నయం చేయడానికి సమ సమాజం ఏర్పడాలని కలలుగనే గొప్ప స్వాప్నికుడు మల్లెల నరసింహమూర్తి అని కొనియడారు. మాకు ఒక నది కావాలి కావ్యాన్ని సమీక్ష చేసిన కేంద్ర సాహిత్య అకాడమీ పురిస్కార గ్రహీత బండి నారాయణస్వామి ప్రసంగిస్తూ, దశాబ్దాల నుంచి రాయలసీమ నీటి సమస్య ఉన్నదని రాయలసీమకు నీళ్ల కావాలని కోరుకొనే కవులలో మల్లెల ఒకరన్నారు. కట్టమంచి రామలింగారెడ్డి ముసలమ్మ మరణం విద్వాన్ విశ్వం పెన్నేటి పాట జి.వెంకటకృష్ణ గారి హంద్రీ గానం మల్లెల నరసింహమూర్తి మాకూ ఒక నది కావాలి, ఈ నాలుగు కావ్యాల్లో నాలుగు మైలు రాళ్లు అని కొనియాడారు. విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ సి.వెంకటరామిరెడ్డి ప్రముఖ కవి తూముచెర్ల రాజారాం ప్రముఖ విమర్శకులు డాక్టర్ నాగేశ్వర చారి ప్రముఖ కథా, నవలా రచయిత సడ్లపల్లి చిదంబర రెడ్డి తదితరులు ఆత్మీయ వచనం పలికారు. ఈ కార్యక్రమంలో సభా నిర్వాహకులు ఉప్పరపాటి వెంకటేషులు, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, గంగిరెడ్డి, అశ్వర్థరెడ్డి, బాలకొండ ఆంజినేయులు, ఎస్.ఎం.బాషా, జెట్టి జయరాం, చెట్ల ఈరన్న, కొత్తపల్లి సురేష్, గోసల నారాయణస్వామి, డాక్టర్ షరీఫ్, షేక్ రియాజుద్దీన్, చంద్రశేఖర్ శాస్త్రి, డాక్టర్ అంకె శ్రీనివాస్, డాక్టర్ అంకె మదన్‌మోహన్, ఆకాశవాణి హేమంతరాజు, చెట్ల ప్రవీణ్, ఒంటెద్దు రామలింగారెడ్డి, 100టీఎంసీల రామాంజినేయులు,గాయకులు లక్ష్మినారాయణ అమ్మనమ్మ, సుధాకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు విజయవాడ పోలీస్ శాఖ ఆషాఢం సారె

### సారె తీసుకొచ్చిన విజయవాడ సిపి దంపతులు



ఆషాఢం సారెను తీసుకొస్తున్న విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు దంపతులకు స్వాగతం పలికి అమ్మవారి సన్నిధికి తొడ్కొని వెళుతున్న ఇఒ కె.ఎస్.రామారావు

**ఇంద్రకీలాద్రి, జూలై 28, ప్రభాతవార్త:** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారెను విజయవాడ నగర పోలీస్ శాఖ అందించింది. విజయవాడ సిపి ఎస్‌వి రాజశేఖర్‌బాబు దంపతులు ఆషాడం సారెను తీసుకొని దుర్గమ్మ ఆలయానికి రాగా అక్కడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్రపఠనాలతో స్వాగతం పలికారు. అనంతరం సిపి దంపతులను దుర్గమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్ళారు. అనంతరం సిపి దంపతులు తీసుకొచ్చిన సారెను దుర్గమ్మవారి వద్ద వుంచి పూజించి సారెను సమర్పించారు. అనంతరం సిపి దంపతులకు వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. ఇఓ కెఎస్ రామారావు సిపి దంపతులకు దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ అధికారులు అయిన డిసిపిలు గౌతమి శాలి, ఉదయరాణి, హరికృష్ణ, అడిషనల్ డిసిపిలు, ఏసిపిలు, పశ్చిమ ఏసిపి మురళీకృష్ణరెడ్డి, వన్‌టౌన్‌సిఐ దుర్గశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సతీష్, రమ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **వైభవంగా ఆషాడం సారె:** దుర్గమ్మకు ఆషాడమాసం సందర్భంగా భక్తబృందాలు వేభవంగా ఆషాడం సారెను సమర్పించుకున్నారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలవారికి ఆలయాధికారులు మంగళస్వాగతాలు పలికి శ్రీ అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లుచేశారు. అనంతరం వారు తమ ఆషాడం సారెను మహామండపంలోని 6వ అంతస్థులోని దుర్గమ్మవారి వద్ద వుంచి పూజించారు.

**దుర్గమ్మ సేవలో రాష్ట్ర సివిల్‌సప్లైస్ కమిషనర్:** దుర్గమ్మను రాష్ట్ర సివిల్ సప్లైస్ కమీషనర్ సిద్ధార్థజైన్ ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేద ఆశీర్వచనాలందించారు.

**దుర్గమ్మకు ఐఆర్ఎస్ అధికారి వి కోటేశ్వరమ్మ ఆషాడం సారె:** దుర్గమ్మకు ఐఆర్ఎస్ అధికారి, దుర్గమ్మ ఆలయ మాజీ ఇఓ వి కోటేశ్వరమ్మ కుటుంబసమేతంగా ఆషాడం సారెను భక్తిశ్రద్దలతో తీసుకొచ్చి సమర్పించారు.

**స్వర్ణతాపడం పనులకు 2లక్షల విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే స్వర్ణతాపడం పనులకు సంగారెడ్డి చెందిన దూదేకుల అస్సాన్ మరియు ఆయన కుటుంబసభ్యులు ఇఓ కెఎస్ రామారావుకు రు. 2లక్షల విరాళాన్ని ఆదివారం అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన కాజ నిర్మల లక్ష్మి రు.1,01,116ల విరాళాన్ని స్వర్ణతాపడం పనులకు ఆదివారం విరాళమందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదానానికి విరాళం**

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్య అన్నదాన పథకానికి రు,1,00,116ల విరాళాన్ని విజయవాడకు చెందిన పోసం కృష్ణకుమార్ నాయుడు మరియు ఆయన కుటుంబసభ్యులు ఆదివారం ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:**

దుర్గమ్మ ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసనను వేదోక్తంగా పండితులు నిర్వహించారు. సూర్యశతకం, సూర్యాష్టకం, ఆదిత్యహృదయం, అరుణపారాయణం గావిస్తూ పూజాదికాలు నిర్వహించిన అనంతం ధూపదీప నైవేద్యాలు సమర్పించారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అన్నదమ్ములు మృతి

### తల్లికి తీవ్ర గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో/గండేపల్లి, జూలై 28, ప్రభాతవార్త :** 16వ నెంబరు జాతీయ రహదారిపై కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అన్నదమ్ములు మృతిచెందారు. భీమవరంకు చెందిన తల్లిల నంగలం దుర్గ, కుమారులు నంగలం రాజు, నంగలం యేసు, నంగలం అఖిల్ పల్సర్ ద్విచక్ర వాహనంపై నర్సీపట్నం నుంచి తమ సొంత గ్రామమైన భీమవరం మండలం తాడేరు గ్రామం వెళ్తుండగా ఆదివారం తెల్లవారుజామున 4గంటల సమయంలో గండేపల్లి మండలం మురారి గ్రామ శివారుకు వచ్చే సరికి ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో వెనుక నుంచి వచ్చిన వాహనం వీరిపై నుంచి వెళ్లిపోయినట్లు అను మానిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో రాజు (20), ఏసు (18), అఖిల్ (10) అక్కడికక్కడే మృతి చెందగా తల్లి దుర్గకు తీవ్ర గాయాలు కావడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరు పనులు నిమిత్తం నర్సీపట్నం వెళ్లి తిరిగి స్వగ్రామం వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు పూర్తి సమాచారం కోసం కెమెరా ఫుటేజ్ సేకరిస్తున్నట్లు జగ్గంపేట సిఐ లక్ష్మణరావు, గండే పల్లి ఎస్సై రామకృష్ణలు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

29-7P□g7exHMNWJQE.qxd:29-7P□g7exHMNWJQE.qxd 01/01/01 7:45 AM Page 1





ఆదివారం తన నివాసంలో హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో భారీ వంటశాల ఏర్పాటు

### పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సిఎం సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 28:** కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే కొడంగల్‌లో భారీ వంటశాల ఏర్పాటు చేసేందుకు హరేరామ హరేకృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ ముందుకొచ్చింది. ఈ మెగా వంటశాల ద్వారా కొడంగల్ నియోజకవర్గంలో ప్రతి రోజూ 28వేలమంది ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం అందించనున్నారు. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో ఆదివారంనాడు తన నివాసంలో సమావేశమయ్యారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హరేరామ హరేకృష్ణ చారిటబుల్ ఫౌండేషన్... కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్ఆర్) నిధుల సాయంతోరు కొడంగల్ పట్టణంలో భారీ వంటశాల కోసం సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ పనులు ప్రారంభించింది. సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రతి రోజూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందించే ఏర్పాట్లపై సిఎం రేవంత్ చర్చించారు. భారీ వంటశాలకు సంబంధించి, సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణం పూర్తయిన వెంటనే కొడంగల్‌లో సెమీ రెసిడెన్షియల్ స్కూల్‌ను పైలట్ ప్రాజెక్టును సిఎం రేవంత్ ప్రారంభించ నున్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు అధ్యయనం చే యాలని హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులకు సిఎం సూచించారు.

## కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 28:** కేంద్ర మాజీమంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తిస్థల్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. ఈ సంద ర్భంగా జైపాల్‌రెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అధికారులు హాజరయ్యారు. అనంతరం నగరంలోని కుతుబ్‌షాహీ హెరిటేజ్ పార్క్‌లో ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యాక్రమం నిర్వహించారు. సిఎం అక్కడ మొక్క నాటి హరిత స్ఫూర్తిని చాటారు. ఆ తర్వాత కుతుబ్‌షాహ్ టూంబ్స్‌ను సందర్శించారు.

## రాష్ట్రంలో 32 శాతం తగ్గిన జీవాలు

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గొర్రెలు, మేకల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. 2019లో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 32 వృాతం జీవాలు తగ్గినట్లు ఆర్థిక సర్వే గణనలో వెల్లడైంది. 2019లో రాష్ట్ర వ్యాప్తంగా 1,90,81,605 గొర్రెలు, 49,06,465 మేకలు కలిపి మొత్తం 2,39,88,070 జీవాలు ఉండేవి. కానీ ఐదేళ్ల తర్వాత గణన చేపడితే ఆ సంఖ్య 1.62 కోట్లకు తగ్గిపోయిందని తెలిపింది. రాష్ట్రంలో 1,75,115 కుటుంబాల వద్ద ప్రస్తుతం 1,24,14,299 గొర్రెలు, 38,02,609 మేకలు కలిపి 1,62,16,908 జీవాలు ఉన్నాయని పేర్కొంది. జిల్లాల వారీగా మేడ్చల్ జిల్లాలో అత్యధిక శాతం జీవాలు తగ్గాయి. ఇక్కడ 2019లో 1.89 లక్షల జీవాలు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 74 వేలకు తగ్గిపోయింది. వరంగల్ జిల్లాలోనూ అత్యధికంగా 5 లక్షల వరకూ జీవాలు తగ్గిపోయాయి.

## టిపిసిసి అంతర్జాతీయ సమన్వయకర్తగా దేవేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** తెలంగాణ అంతర్జాతీయ సమన్వయకర్తగా నాన్గి దేవందర్‌రెడ్డిని నియమిస్తూ టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ రాయబారి బిఎం వినోద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌పార్టీని అంత ర్జాతీయ వేదికలపై సంస్థాగతంగా బలోపేతం చేయడంతోపాటు ఎన్ఆర్ఐ సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకొచ్చి వారికి సకాలంలో పరిష్కారాలు చేయడానికి ఎన్.దేవేందర్‌కృషి చేస్తారని వినోద్ తెలిపారు. నాన్గి దేవేందర్‌రెడ్డి తన నియామకానికి సమ్మతి తెలిపిన తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎన్ఆర్ఐ సెల్ అంబాసిడార్ వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంకు అంతర్జాతీయ వేదికలపై ఏదైనా అవసరం ఉన్నా బాధ్యత యుతంగా వ్యవహరించి వారికి సహకరిం చడానికి టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కార్యకర్తలను సమీకరించి ఆదిశగా కృషిచేస్తామని తెలిపారు. అదే విధంగా ఎన్ఆర్ఐలకు అండగా ఉంటూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంకు ఎన్ఆర్ఐలకు వారధిగా ఉంటామని దేవేందర్ తెలిపారు. 193 సభ్య దేశాలలో ఉద్యోగం, వ్యాపారం విద్యకోసం వెళ్లిన తెలంగాణవాసులను మాతృభూమి కోసం కృషిచేయడానికి అనుసంధానం చేస్తానని తెలిపారు.



## మైలార్‌దేవపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

### నలుగురు నిందితుల అరెస్ట్.. మరో ఆరుగురు పరార్

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** సైబరాబాద్ పోలీసులు మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఈ క్రమంలో నలుగురు నిందితులని అరెస్ట్ చేయగా మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు తెలిసింది. రాజేంద్రనగర్ ఏసీపీ టి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. డ్రగ్స్ రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసుల బృందం, తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోలీసులతో కలిసి మైలార్‌దేవపల్లిలోని ఓ ఇంట్లో దాడులు చేయగా ఎండీఎంఏ మత్తుపదార్థాన్ని తీసుకుంటూ నలుగురు నిందితులు పట్టుబడ్డారు. వారిని ముంబైకు చెందిన సల్మాన్‌షా(27), మైలార్‌దేవపల్లికి చెందిన మహమ్మద్ అతీఖ్(35), టోలీచౌకీకి చెందిన రిజ్వాన్ ఆలీ(37), చార్మినార్‌కు చెందిన మహమ్మద్ యాసీన్(38)లుగా పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 90 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను సీజ్‌చేసి, 4ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులో మరో ఆరుగురు నిందితులు పరారైనట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నింది తులను జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. పరారీలో ఉన్న ఆరుగురు నిందితుల కోసం గాలిస్తున్నారు.

# వచ్చే ఐదేళ్లలో 36 లక్షల కొత్త ఆయకట్టు లక్ష్యం

### నీటిపారుదల రంగంలో 10,820 కోట్లు మూలధన వ్యయానికి కేటాయింపు

### వరదలపై అప్రమత్తతతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టండి

### విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే ఐదేళ్ల కాలంలో 36లక్షల కొత్త ఆయకట్టు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లు ఎఇఇ నుంచి మొదలు కొని ఇఎన్‌సి, కార్యదర్శి వరకు ఒకే జట్టుగా పనిచేయాలని అప్పుడే అనుకున్న లక్ష్యంను సాధించడానికి వీలవుతుందని తెలంగాణ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం జలసౌధ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష చేశారు. నీటిపారుదల శాఖ సలహాదారు, సెక్రటరీ, ఇఎన్‌సి, సిఇ, ఎస్ఇ ఇఇ, ఏఇఇలు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 22,301కోట్ల రూపాయలు బడ్జెట్‌లో నీటిపారుదల రంగంకు ప్రతిపాదించారిన ఆయనతెలిపారు. ఇందులో లోన్స్, ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులు పోను 10,820కోట్లు మూలధన వ్యయం చేయడానికి వీలు ఉందని ఆయన తెలిపారు. ఆరు ప్రాధాన్యత ప్రాజెక్టులను ఈ డిసెంబర్‌లోగా పూర్తిచేయడంతోపాటు మిగితా కేటగిరి బి ప్రాజెక్టులు ఈ



అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి

ఆర్థిక సంవత్సరం ముగింపునాటికి పూర్తిచేసేందుకు ఒకే జట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. ప్రతి15 రోజులకొక మారు ప్రాజెక్టువారిగా అభివృద్ధి పనులపై సమీక్ష చేస్తామని అదే విధంగా నాణ్యతా ప్రమాణా విషయంలో ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలని నిరంతరం జాగురకతతోఉండాలని కోరారు. పనులు ఆలస్యం అయితే ఎందుకు అయ్యాయి పేమెంట్ విషయంలోకూడా జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రతి సంవత్సరం ఆరున్నరల లక్షల ఎకరాలను కొత్తగాఆయకట్టుగా మార్చాలని వాటిని సాగుకు యోగ్యమైన నీటి వసతి కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో నీటి పారుదల రంగంలో కొత్త అధ్యాయం ఇక ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బంది పడొద్దని పంటలు ఎండిపోవద్దని ఆయన సూచించారు. ప్రతి రోజు కాలువలు పరిశీలన చేయానలి చెరువులు, కాలువలు వరదవల్ల డ్యామేజి కావొద్దని ఆయన సూచించారు.

వరద నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాధాన్యత ప్రాజెక్టులను సాధ్యమైనంత తొందరగా పూర్తిచేయాలని కోరారు. ప్రాజెక్టుల నిర్మాణంలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారంకు మార్గాలు కూడా ఆలోచించాలని ఆయన సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పనులు వీలైనంత త్వరగా పూఇర్తచేయాలని, కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులు సకాలంలో పూర్తి చేసేలా బాధ్యత క్షేత్రస్థాయి అధికారులదే అని మంత్రి తెలిపారు. ప్రాధ్యాతన ఉన్న ప్రాజెక్టులకు నిధుల కొరత ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితిలో నిర్ధారిత సమయంలో పనులు పూర్తిచేయాలని ఆయన కోరారు. బాధ్యతగా పనిచేసే ఇంజనీర్లకు గుర్తింపు ఉంటుందని అదే విధంగా బాధ్యతా రాహిత్యంగా పనిచేసే వారి పట్లకఠినంగా ఉంటామని తెలిపారు. ప్రజాధనం అత్యంత విలువైనదని ప్రతి పైసా జాగ్రత్తగా వ్యయం చేయాలని ఆయనసూచించారు . ప్రాజెక్టుల ఆపరేషన్‌మెయింటెనెన్స్ సమగ్రంగా సమర్థవంతంగా జరుపాలని కోరారు. నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్, నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ప్రశాంత్‌పాటిల్ ఇఎన్‌సి అనీల్‌కుమార్ డిప్యూటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో ద్వితీయ స్థానంలో తెలంగాణ

### సిఇఐఆర్ పోర్టల్‌తో బాధితులకు ఊరట

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో తెలంగాణ సిఐడి విభాగం దేశంలో ద్వితీయ స్థానంలో సాధించి మరో ఘనతను అందుకుంది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రి జిస్టర్ (సిఈఐఆర్)ను వాడి గత జనవరి నెల ఒకటవ తేదీ నుంచి జులై 25వ తేదీ వరకు ఏడు నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 21,193 సెల్‌ఫోన్లను నిందితుల ను ంచి స్వాధీనం చేసుకుని బాధితులకు అందచేశారు. గడచిన ఎనిమిది రోజుల్లో వెయ్యి ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.

కాగా సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందు కు సిఈఐఆర్‌ను 2023 ఏప్రిల్ నెలలో ప్రారంభించడం తెలిసిందే. దీనికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఏప్రిల్ 18వ తేదీన అందజేయడం విదితమే. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచా్చరు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ శిఖా గోయల్ వ్యవహరిస్తున్నారు.

సగటున ప్రతీరోజు 82 ఫోన్లను రికవరీ చేస్తున్నారు. మొత్తం మీద గడచిన 459 రోజుల్లో 37 వేల ఫోన్లను పోలీసులు నేరగాళ్ల నుం చి రికవరీ చేశారు. మొత్తం సెల్‌ఫోన్ రికవరిలో హైదరాబాద్‌లో 3808, రాచకొండలో 2174, సైబరాబాద్‌లో 2030 వున్నాయి. అయితే దేశవ్యాప్తంగా నేరగాళ్ల నుంచి సెల్‌ఫోన్ల రికవరీలో తెలంగాణ గతంలో మొదటి స్థానంలో వుండగా ఏడాది నుంచి రెండవ స్థానానికి పరిమితమవడం గమనార్హం.

## ఫామ్‌హౌస్‌లపై ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు

### అనుమతులు లేని మద్యం సీజ్

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** అనుమతులు తీసుకుని మద్యం వినియోగించాలని ఎక్సైజ్ శాఖ అధికారులు చేస్తున్న హెచ్చరికలు ఫలితం లేకుండా పోతున్నాయి. దీంతో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు.

ఈ నేపథ్యంలో శనివారం రాత్రి రెండు ఫామ్ హౌస్‌లపై దాడులు నిర్వహించి అనుమతి లేని మద్యాన్ని సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తున్నారు. శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలోని చేవెళ్ల ప్రాంతంలో తొమ్మిది ఫామ్ హౌస్‌లను తనిఖీ చేయగా, రెండు ఫామ్ హౌస్‌లలో అనుమతి లేని మద్యాన్ని వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ దాడులలో భాగంగా 48 బీర్లు, 14 ఫుల్ బాటిళ్లు పట్టుకున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ తెలిపారు.

ఇలాంటి కేసుల్లో ఫామ్ హౌస్‌ల యజమానులతో పాటు మద్యం వినియోగించిన వారిపై కేసులు నమోదు చేస్తామనీ, ఫామ్ హౌస్‌లను బ్లాక్ లిస్టులు పెడతామని చెప్పారు. అలాగే, మేడిపల్లి పరిధిలోని ఫామ్ హౌస్‌లో ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా మద్యం సేవిస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సభ్యులు దాడులు నిర్వహించినట్లు అసిస్టెంట్ కమిషనర్ కిషన్ తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా 2.25 లీటర్ల డిఫెన్స్ మద్యం, 3.75 లీటర్ల అనుమతి లేని మద్యం స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఫామ్ హౌస్‌ల యజమానులు ఎక్సైజ్ పర్మిట్ లేని మద్యం వినియోగాన్ని అనుమతించవద్దనీ, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఫామ్ హౌస్‌లపై కేసులు పెట్టడంతో పాటు వాటిని బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు.

## రాష్ట్రంలో త్వరలో టిన్‌బీర్ల తయారీ

### ఎక్సైజ్ శాఖకు 25 శాతం ఆదాయం పెరిగే అవకాశం

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం త్వరలో మందుబాబులకు శుభవార్త చెప్పనుంది. త్వరలోనే రాష్ట్రంలో తయారు చేసిన టిన్ బీర్లు అందుబాటులోకి రానున్నాయి. బీర్లు, శీతల పానీయాలు, పర్‌ఫ్యూముల ఇండస్ట్రీకి అల్యూమినియం టిన్నులను ఉత్పత్తి చేసే బాల్ బేవరేజ్ ప్యాకేజింగ్ కంపెనీ రాష్ట్రంలో రూ.700 కోట్ల పెట్టుబడితో ఉత్పా దన యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈ మేరకు ఆ కంపెనీ యాజమాన్యం ఇప్పటికే మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చలు జరిపింది. రాష్ట్రంలో ఈ యూనిట్ ప్రారంభమైతే 500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో టిన్నుల్లో దొరికే బీర్లు మహారాష్ట్రలో బాట్లింగ్ అవుతున్నాయి. అయితే ఇది కేవలం 2 శాతం లోపలే ఉంటోంది. కర్ణాటక, మహారాష్ట్రలో బీర్ల ప్యాకేజింగ్‌లో టిన్నుల వాడకం వల్ల ఆ రాష్ట్రాల ఎక్సైజ్ శాఖకు అదనంగా 25 శాతం ఆదాయం సమకూరుతోంది. అయితే, రాష్ట్రంలో అల్యూమినియం టిన్నుల్లో బీర్లను బాట్లింగ్ చేయాలంటే ఎక్సైజ్ విధానంలో కొన్ని మార్పులు చేయాల్సి ఉంటుందనీ, త్వరలోనే దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొంటున్నారు. 500 మి.లీ.ల పరిమాణంలో బీర్లను అల్యూమినియం టిన్నుల్లో ప్యాక్ చేయడం వల్ల ఎక్సైజ్ డ్యూటీ తగ్గి ప్రభుత్వానికి ఏటా రూ.285 కోట్ల ఆదాయం సమకూరనుంది. రాష్ట్రంలోనే అల్యూమినియం టన్నులు తయారైతే ఇకపై టిన్ బీర్లు అన్ని వైన్ షాపులలో అందుబాటులోకి వస్తాయనీ, దీంతో వినియోగం పెరగడంతో పాటు ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం సమకూరుతుందని ఆ శాఖ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

## వ్యవసాయంలో అతిపెద్ద సవాళ్లు

### సులభతరమైన విధానం అవసరం

### కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం

### కేంద్రానికి నీతి ఆయోగ్ కీలక నివేదిక

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** ప్రస్తుతం వ్యవసాయ రంగం రెండు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది. ఇందుకు రైతాంగానికి ప్రోత్సాహన్ని అందించాలని సూచించింది. వ్యవసాయం యొక్క భవిష్యత్తు, పురోగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉన్న వివిధ అంశాల్లో సమన్వయం అవసరమని తెలియచేసింది. వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ తాజాగా ఒక కీలకమైన నివేదికను సమర్పించింది. వ్యవసాయ కార్యకలాపాలు, అనుబంధ వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి రాష్ట్రాల మధ్య పోటీని పెంపొందించాలని తెలిపింది. తద్వారా అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశం యొక్క ప్రయాణంలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పింది. అంతేకాకుండా సమ్మిళత అభివృద్ధి, హరిత వృద్ధి మరియు లాభదాయక ఉపాధిని సాధించవచ్చని పేర్కొంది. ఆధునిక, శక్తివంతమైన వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పాత నిబంధనల్లో మార్పులు తేవాలని ఆ నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో వ్యవసాయ రంగంలో సరళీకరణ కూడా అత్యవసరమని పేర్కొంది. నివేదికలో వెల్లడించిన మరిన్ని వివరాలను పరిశీలిస్తే 'ప్రస్తుతం వ్యవసాయ రంగం మూడు అతి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రధానంగా వాతావరణ మార్పు, దోపిడీ మరియు సహజ వనరుల క్షీణత. వ్యవసాయ పద్ధతులు వీటిపై గణనీయమ ఐన ప్రభావాన్ని చూపుతాయి. అభివృద్ధి వైపు భారతదేశం చేస్తున్న ప్రయాణంలో కీలక పాత్ర పోషించడానికి వ్యవసాయానికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను ఉటం కించింది. రైతుల ఆదాయంలో గణనీయమైన, స్థిరమైన పెరుగుదల, వ్యవసాయ పరివర్తనకు ఈ రంగానికి సంబంధించిన విధానంలో ఒక నమూనా మార్పు అవసరమని' నివేదిక పేర్కొంది. 'అమృత కాల్ సమయంలో ఆధునిక మరియు శక్తివంతమైన వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పాత నిబంధనల్లో మార్పులు మరియు ఈ రంగంలో సరళీకరణ అవసరం' అని నివేదిక వెల్లడించింది. అలాగే పంట కోతకు ముందుకు, అనంతర దశలలో ప్రైవేట్ రంగానికి మెరుగైన పాత్ర, సరళీకృత అవుట్‌పుట్ మార్కెట్‌లు, చుకుకైన భూమి లీజు వంటి అంశాలపై దృష్టిసారించాలని ఇవి వ్యవసాయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేస్తాయని నివేదికలో స్పష్టం చేసింది. మరోపక్క వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి రాష్ట్రాల మధ్య పోటీని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. వ్యవసాయ భవిష్యత్, పురోగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉన్న అనేక అంశాల్లో చర్యలు అవసరమని తేల్చిచెప్పింది. ఇతర రంగాలతో పాటు, వ్యవసాయాభివృద్ధిలో తదుపరి దశకు వెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చక్కటి సమన్వయం, వ్యూహం అవసరమని నొక్కి చెప్పింది. సులభతరమైన నియంత్రణ వాతావరణాన్ని, బాధ్యతాయుతమైన ప్రభుత్వ, ప్రవేటు పెట్టుబడులను అందించే రూపంలో వ్యవసాయంలో సరళీకరణ అవసరమని నీతి ఆయోగ్ తన నివేదికలో వెల్లడించింది.

## బిఆర్ఎస్ నేతల ట్వీట్‌కు సిటీ పోలీసుల స్ట్రాంగ్ కౌంటర్

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** నిరుద్యోగులకు సర్కారు ఇచ్చిన హామీలు విఫలం చెందాయని ఆరోపిస్తూ శనివారం నాడు అశోక్‌నగర్, చిక్కడపల్లి, ఆర్టీసీ చౌరస్తా లలో కొందరు నిరుద్యోగులు బిక్షాటన చేయగా, ఈ సందర్భంగా పోలీసుల తీరును బిఆర్ఎస్ పార్టీ తప్పుపడుతూ ట్విట్ చేయడం దుమారం రేపింది. దీనిపై సిటీ పోలీసుల తరపున ఆదివారం నాడు స్ట్రాంగ్ కౌంటర్ వచ్చింది. బిక్షాటన చేస్తున్న వారిని పోలీసులు అన్యాయంగా అడ్డగించడంతో పాటు ఓ మహిళను అరెస్టు చేశారని బిఆర్ఎస్ నేతలు ట్విటర్‌లో ఆరోపించారు. ఇది దుర్మార్గపు చర్యగా వారు అభివర్ణించారు. కాగా బిఆర్ఎస్ నేతల ట్విట్‌కు సిటీ పోలీసు తరపున ఆదివారం మరో ట్విట్ వచ్చింది. నిజాలు తెలుసుకుని మాట్లాడాలి బ్రదర్, వాస్తవాలు గమనించి పోస్ట్ చేసివుంటే బాగుండేదని సిటీ పోలీసు విభాగం తరపున ఎదురు సమాధానం వచ్చింది. నిరుద్యోగులు ధర్నా చేయడాన్ని తాము తప్పుపట్టబోమని, దుకాణాల్లో వెళ్లి బిక్షాటన కోసం అక్కడి వ్యాపారులను బలవంతం చేయగా వారు ఫిర్యాదు చేసినందునే తాము రంగంలో దిగాల్సి వచ్చిందని పోలీసు విభాగం ట్విట్‌లో వుంది. ఈ క్రమం లో ఓ మహిళ పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో పారిపోతూ ఒక అకాడమిలో వెళ్లి, తాను అక్కడ పనిచేస్తున్నట్లు తప్పుడు సమాచారం ఇచ్చిందని, అయినా తాము ఆ యువతిని అరెస్టు చేయలేదని, కేవలం మందలింపుతో వదిలి పెట్టామని పోలీసు విభాగం ట్విట్‌లో వెల్లడించింది.

## సింగరేణి బొగ్గు గనిలో ప్రమాదం

### ముగ్గురు కార్మికులకు గాయాలు

### మెరుగైన వైద్యం కోసం సిఎండి ఆదేశం

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని రామగుండం-1 ఏరియాలోని 2 ఇంక్లైవ్ బొగ్గు గనిలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు గాయపడ్డారు. రెండో సిఫ్టు సమయంలో బొగ్గు గని పై కప్పు కూలిపోవడంతో ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో గాయపడిన కార్మికులను చికిత్స కోసం గోదావరిఖనిలోని సింగరేణి హాస్పిటల్‌కు తరలించారు. కాగా బొగ్గు గనిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశించారు. కార్మికులు త్వరిత గతిన కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఎప్‌సెట్ రెండోవిడత కౌన్సెలింగ్‌కు ముగిసిన వెబ్‌ఆప్షన్ల గడువు

### 31న సీట్ల కేటాయింపు.. అందుబాటులో 29,777 సీట్లు

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనిఎప్‌సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండోవిడత కౌన్సెలింగ్‌కు సంబంధించిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఆదివారంతో ముగిసింది. శనివారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియగా.. శని, ఆదివారాల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 31న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఇప్పటికే మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తి కాగా.. అందుకు సంబంధించి సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి గడువు ముగిసింది. రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 78,694 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 75,200 సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. అయితే మొదటి విడతలో కేటాయించిన సీట్లలో 22,753 మంది వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయలేదు. ఆ సీట్లతోపాటు మొదటి విడతలో కేటాయించగా మిగిలి ఉన్న సీట్లకి కలిపి రెండో విడతలో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించనున్నారు. అదనంగా మరో 7024 వరకు ప్రభుత్వం కన్వర్షన్ సీట్లకి అనుమతి ఇవ్వగా కొత్తగా అనుమతి వచ్చిన సీట్లతో కలిపి.. మొత్తం 29,777 సీట్లకి రెండో విడత కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఆదివారంతో ముగియడంతో.. ఈ నెల 31న ఎప్ సెట్-2024 రెండో విడత సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు.

## విద్యారంగానికి 30 శాతం నిధులు కోసం 31న చలో అసెంబ్లీ

### విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలి: పిడిఎస్‌యు, పివైఎల్

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ, పీవైఎల్‌లు ఈ నెల 31న ఛలో అసెంబ్లీ నిర్వహించనున్నాయి. బడ్జెట్ ప్రతిపాదనలకి సవరణ చేసి విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ శ్రీకాంత్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందూరి సాగర్, రాష్ట్రన ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, ఉద్యోగాల ఖాళీలపై అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. విద్యాశాఖకి ప్రత్యేకమైన మంత్రిని నియమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని.. అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న ఛలో అసెంబ్లీని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

29-7pg10.qxd:29-7pg10.qxd 01/01/01 6:27 AM Page 1






## ఒలింపిక్స్‌లో భారత్‌కు

# తొలి పతకం

### ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మనూకు కాంస్యం

### ఫైనల్స్‌కు చేరిన మరో ముగ్గురు షూటర్లు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ షూటర్లు తొలి రోజు నిరాశపరిచినా, రెండో రోజు ఆదివారం పతకాలపై ఆశలు రేకెత్తిస్తున్నారు. ఇందులో భాగంగా భారత్ తొలి పతకంతో ఖాతా తెరిచింది. మరో ముగ్గురు ఫైనల్స్‌కు చేరుకున్నారు. పారిస్‌లో ఆదివారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత్ షూటర్ మనూ బాకర్ పతకాన్ని సాధించగా, మనూ ఫైనల్స్‌లో 221.7 పాయింట్లతో 3వ స్థానం తెచ్చుకుని కాంస్య పతకాన్ని ముద్దాడి భారత్‌కు తొలి పతకాన్ని అందించిన ఘనత తెచ్చుకుంది. షూటింగ్ విభాగంలో పతకం సాధించిన తొలి అథ్లెట్‌గా మనూ బాకర్ నిలిచింది. ఇక తొలి రెండు స్థానాల్లో నిలిచిన ఓయె జిన్ 243.2 పాయింట్లతో స్వర్ణం, కిమ్ యోజి 241.3 పాయింట్లతో రజతం పతకాలను దక్కించుకున్నారు. కాగా శనివారం మనూ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంటలో క్వాలిఫయర్స్‌లో అద్భుతమైన ప్రదర్శతో అదరగొట్టి 580.27 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. దీంతో ఎయిర్ పిస్టల్ సింగిల్స్‌లో 20 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు చేరిన భారత్ షూటరూ మను రికార్డు సృష్టించింది. ఈ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆరు సిరీస్‌లకు సంబంధించి మొదటి సిరీస్‌లో 97 పాయింట్లు, రెండో సిరీస్‌లో 97, మూడో సిరీస్‌లో 98, నాల్గో సిరీస్‌లో 96, ఐదో సిరీస్‌లో 96, ఆరవ సిరీస్‌లో 96 పాయింట్లు సాధించింది. మొదటి మూడు సిరీస్‌లలో సాధించిన పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో చేరింది. అనంతరం అదే జోరు కొనసాగించిన మూడో స్థానం సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో క్వాలిఫికేషన్ రౌండ్‌లో మను బాకర్ సాధించిన 27 బుల్‌సీలే అత్యధికం, ఇతర షూటర్లు ఈ స్థాయిలో బుల్‌సీలు సాధించ లేకపోవడం గమనార్హం. తాజాగా ఆదివారం నాటి ప్రదర్శనలో మరోసారి సత్తా చాటి పతకాన్ని కైవసం చేసుకుంది.

**ఫైనల్‌కు చేరిన మరో ముగ్గురు షూటర్లు**

పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో మరో ముగ్గురు ఫైటర్లు ఫైనల్స్‌కు చేరుకున్నారు. వీరిలో మహిళల విభాగం నుండి ఒకరు,



పురుషుల విభాగం నుండి ఇరువురు ఉన్నారు. భారత్ మహిళా షూటర్ రమితా జిందాల్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఆదివారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో 10 మీటర్ల మహిళల విభాగంలో ఈ అర్హత సంపాదించింది. ఈ క్వాలిఫికేషన్ రౌండ్‌లో రమితా 631.5 పాయింట్లు సాధించి 5వ స్థానంలో నిలిచింది. అలాగే వీరితో పాటు ఇదే 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో అర్జున్ బాబుటా కూడా ఫైనల్‌కు చేరాడు. అతను 630.1 స్కోరుతో 7వ స్థానంలో నిలిచాడు. ఇదే విభాగంలో పోటీ పడిన మరో షూటర్ సందీప్ సింగ్ 12వ స్థానాన్ని తెచ్చుకున్నాడు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్స్ ఈ నెల 29వ తేదీన జరగనుంది.



## నేడు అర్జెంటీనాతో

# భారత్ ఢీ

### పారిస్ పతక పోరులో

### ఇప్పటికే కివీస్‌పై సూపర్ విక్టరీ

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టుకు కఠిన పరీక్ష ఎదుర్కోనుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌పై ఉత్కంఠ భరింతంగా జరిగిన తొలి పోరులో గెలుపొందిన భారత్ జట్టుకు, సోమవారం అసలు పరీక్ష ఎదురు కానుంది. ఈ నెల 29వ తేదీన అర్జెంటీనాతో తలపడాల్సి ఉంది. కాగా తొలి పోరులో భారత్ ప్లేయర్లు హర్మన ప్రీత్ సింగ్, వివేక్ సాగర్, మన్‌దీప్ సింగ్ గోల్స్ చేయగా, న్యూజిలాండ్ జట్టులో సైమన్ చైల్డ్, సామ్‌లేన్ తమ జట్టుకు గోల్స అందించారు. మ్యాచ్ ప్రారంభంలో న్యూజిలాండ్ జట్టు దూకుడుగా ఆడింది. ఆట 8వ నిముషంలో సామన్ లేన్ ఓ సూపర్ గోలతో తమ పాయింట్ల ఖాతాతెరిచాడు. అలా తొలి క్వార్టర్‌లో న్యూజిలాండ్ 1-0 ఆధిక్యంతో టాప్‌లో చేరుకుంది. అయితే రెండో క్వార్టర్‌లోని 24వ నిముషంలో దక్కిన ఫెనాల్టీని మన్‌దీప్ సింగ్ గోల్‌గా మరిచి స్కోరును సమం చేశాడు. ఆ తర్వాత నుండి ఎంత ప్రయత్నించినా కూడా ఇరు జట్టకు ఒక్క గోల్ కూడా దక్క లేదు. ఈ నేపథ్యంలో మొదటి క్వార్టర్‌ను 1-1తో ముగించాల్సి వచ్చింది. ఇక వివేక్ సాగర్ కొట్టిన గోల్‌తో 2-1 స్కోర్‌తో భారత్ మూడో క్వార్టర్‌లో ఆధిక్యాన్ని సాధించింది. ఆ తర్వాత కివీస్ గోల్ కొట్టేందుకు ప్రయత్నించినప్పటికీ భారత్ గోల్ కీపర్ శ్రీజేష్ వాటిని అడ్డుకుంటూ వచ్చాడు. అలా 2-1 ఆధిక్యంతో మూడో క్వార్టర్ పూర్తైయింది.

# భారత్ వరుస విజయాలు

### బ్యాడ్మింటన్‌లో సింధు ఫస్ట్ రౌండ్‌లో గెలుపు

### టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ క్వాలిఫై.. రోయింగ్‌లో ఫైనల్‌కు పన్వర్

### బాక్సింగ్‌లో పంచ్ పవర్ చూపిన నిఖత్ జరీన్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో రెండో రోజు భారత్ వరుస విజయాలతో కొనసాగుతోంది. బ్యాడ్మింటన్‌లో తెలుగు తేజాలు భారత్ స్టార్ షట్లర్ వివి సింధు, టేబుల్ టెన్నిస్‌లో ఆకుల శ్రీజ శుభారంభంతో అదరగొట్టారు. సింధు తొలి రౌండ్‌లో ఘన విజయంతో ఈ ఒలింపిక్స్ జర్నీని మొదలుపెట్టింది. ఒలింపిక్స్ పోటీల్లో భాగంగా ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఆదివారం నిర్వహించిన బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో సింధు గెలిచింది. తొలి మ్యాచ్‌లో మాల్దీవులకు చెందిన క్రీడాకారిణి ఫతీమత్ నబాబా అబ్దుల్ రజాక్‌పై సునాయాసంగా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో సింధుకు రజాక్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. వరుస గేమ్‌ల్లో సింధు రజాక్‌ను చిత్తుగా ఓటమి పాల్చేసింది. కేవలం 29 నిముషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌ను సింధు 21-9, 21-6 తేడాతో గెలుపొందింది. సింధు తన రెండో గ్రూప్ మ్యాచ్‌లో ఎస్తోనియా షట్లర్ క్రిస్టిన్ కూబాతో తలపడనుంది. గ్రూప్ స్టేజ్‌లో ఈ నెల 31వ తేదీన క్రిస్టినా కూబాతో సింధు పోటీ జరుగుతుంది.

**టేబుల టెన్నిస్‌లో శ్రీజ, రోయింగ్‌ల పన్వర్ క్వాలిఫై న**

పారిస్ ఒలింపిక్స్‌లో రెండో రోజు ఆదివారం టేబుల్ టెన్నిస్‌లో ఆకుల శ్రీజ, రోయింగ్‌లో బల్‌రాజ్ పన్వర్ బోణీ కొట్టారు. తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు. శ్రీజ తన ప్రత్యర్థిపై వరుస సెట్లలో విజయం సాధించింది. కేవలం 30 నిముషాల్లో ప్రత్యర్థిని చిత్తు చేసింది. శ్రీజ రౌండ్ ఆఫ్ 64 మ్యాచ్‌లో విజయం సాధించింది. స్వీడన్‌కు చెందిన క్రిస్టినా కల్బర్గ్‌పై గెలుపొందింది. క్రిస్టినాపై 11-4, 11-9, 11-7, 11-8 తేడాతో నెగ్గింది. దీంతో శ్రీజ రౌండ్ ఆఫ్ 32కు క్వాలిఫై అయింది. మరోవైపు పురుషుల రోయింగ్ సింగిల్స్ స్కల్స్ రెపిచేజ్ రౌండ్‌లో భారత్‌కు చెందిన బల్‌రాజ్ పన్వర్ విజయం సాధించాడు. ఈ విజయంతో పన్వర్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరాడు.

**బాక్సింగ్‌లో తెలంగాణ అమ్మాయి నిఖత్ పంచ్**

ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్ నిఖత్ జరీన్ పంచ్ పవర్ చూపించింది. 50 కిలోల విభాగంలో శుభారం చేసి 16వ రౌండ్‌లో అడుగు పెట్టింది. కఠిన మైన ప్రత్యర్థుల గ్రూఫ్‌లో ఉన్న నిఖత్ తొలి అడుగు ఘనంగా వేసింది. ఆదివారం జరిగిన బౌట్‌లో జర్మనీ బాక్సర్ మాక్సీ కరినా క్లొయోట్జర్‌ను నిచత్ చిత్తుగా ఓడించింది. ఆరంభం నుండే మాక్సీపై విరుచుకుపడింది. దాంతో మ్యాక్సీ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. ఏకపక్ష పోరులో 5-0తో గెలుపు సాధించింది. ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించిన తెలంగాణ అమ్మాయిని జడ్జీలు ఏకగ్రీవంగా విజేతగా ప్రకటించారు.

# ఆసియా కప్ విజేత శ్రీలంక

### చెత్త ఫీల్డింగ్‌తో టైటిల్ పోరులో భారత్ ఓటమి

ఢిల్లీ: మహిళల ఆసియా కప్‌లో టీమిండియా ఫైనల్లో చేతులెత్తేసింది. చెత్త ఫీల్డింగ్‌తో భారత్ మహిళా జట్టు లంకేయుల చేతుల్లో ఘోర పరాభవానికి గురైంది. దీంతో ఆసియా కప్ విజేతగా శ్రీలంక మహిళా జట్టు నిలిచింది. స్వదేశంలో ఆదివారం జరిగిన మహిళల ఆసియా కప్ టోర్నీ ఫైనల్‌లో ఆతిథ్య శ్రీలంక జయభేరి మోగించింది. ఈ మెగా టోర్నీలో తొలిసారి విజేతగా అవతరించింది. అజేయంగా టైటిల్ పోరుకువచ్చిన భారత్ మహిళల జట్టుపై లంక 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 166 పరుగుల ఛేదనలో ఓపెనర్ చమరి ఆటపట్టు 61 పరుగులు, హర్షిత సమర విక్రమ్ 69 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి నాటౌట్‌గా టీమిండియాను ఉతికి ఆరేశారు. టీమిండియా చెత్త ఫీల్డింగ్ కూడా లంక బ్యాటర్లకు వరమైంది. కవిష దిల్హరి 30 పరుగులతో నాటౌట్‌గా కలిసి 73 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పిన సమర విక్రమ జట్టును విజయ తీరాలకు చేర్చింది. 18.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదిందిన లంక ట్రోఫీని సగర్వంగా అందుకుంది. దీంతో డిఫెండింగ్ ఛాంప్ టీమిండియా ఈసారి రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. లంకతో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ జట్టు ఒక మోస్తరు స్కోరు మాత్రమే చేయగలిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. స్మృతి మంధాన 47 బంతుల్లో 60 పరులు, 10 ఫోర్లతో మెరుపు అర్ధ సెంచరీతో రాణించగా, ఆఖర్లో జెమీమా రోడ్రిగ్స్ 16 బంతుల్లో 29 పరుగులు,3 ఫోర్లు, ఒకసిక్స్, రిచా ఘోష్ 14 బంతుల్లో 30 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో భారత్ స్కోరు పెంచేందుకు కారణమయ్యారు. షఫాలీవర్మ 16 పరుగులు, ఉమా ఛత్రి 9 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 11 పరుగులు చేసి పేలవ ప్రదర్శనతో నిరాశ పరిచారు. పూజా వస్త్రాకర్ 5 పరుగులు, రాధా యాదవ్ ఒక్క పరుగుతో అజేయంగా నిలిచారు. శ్రీలంక బౌలర్లలో కవిష దిల్హరి 2 వికెట్లు, ప్రబోధిని, సచిని నిసంసల, చమారి ఆటపట్టు తలో వికెట్ పడగొట్టారు. దీంతో భారత్ స్వల్ప పరుగులకే పరిమితమైంది.




# అమ్మకానికి గుజరాత్ టైటాన్స్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్స్‌లో ఒకటిగా గుర్తింపు పొందిన గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ అమ్మకానికి వచ్చింది. దీంతో పలు ప్రముఖ సంస్థలు దీన్ని కైవసం చేసుకునేందుకు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్-2022 సీజన్‌లో ఎంట్రీ ఇచ్చిన గుజరాత్ టైటాన్స్‌ను సివిసి క్యాపిటల్స్ పార్టనర్స్ కంపెనీ 5,625 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. హార్ధిక్ పాండ్యాని కెప్టెన్‌గా, ఆశీష్ నెహ్రా హెడ్ కోచ్‌గా ఎంచుకోవడంతో ఈ టీమ్‌పై అసలు ఎవరికీ సరైన అంచనాలు లేవు. పాయింట్ల పట్టికలో ఈ టీమ్ 10వ స్థానంలో నిలుస్తుందని చాలా మంది అంచనా వేశారు. అయితే 2022 ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో అంచనాలకు మించి ఆడిన గుజరాత్ టైటాన్స్ హార్ధిక్ పాండ్యా కెప్టెన్సీలో టైటిల్‌ను గెలిచింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2023 సీజనులోనూ ఫైనల్‌కు చేరింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆఖరి బంతికి ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. రెండు సీజన్లతర్వాత హార్ధిక్‌పాండ్యా, ముంబైఇండియన్స్‌కు తిరిగి వెళ్లిపోవడంతో 2024 సీజనుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.

# పసిడి నిల్వలున్న టాప్-20 దేశాలివే..

**న్యూఢిల్లీ, జులై 28:** బంగారానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక స్థానం ఉంది. పసిడికి మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఏ సీజన్‌లో అయినా బంగారం కొనుగోళ్లు జరుగుతూనే ఉంటాయి. ఇక పండుగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలలో అయితే పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. వినియోగదారులతో షాపులన్నీ కిటకిటలాడుతుంటాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా బంగారానికి డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది. బంగారం అనేది పెట్టుబడుల్లో కీలక పాత్ర పోషిస్తుంటుంది. పెరుగుతున్న ఆర్థిక అనిశ్చితి కారణంగా బంగారం నిల్వకు డిమాండ్ పెరుగు



తోంది. సెంట్రల్ బ్యాంకులు మరోసారి బంగారానికి ప్రాధాన్యతనిచ్చే సురక్షిత ఆస్తిగా మొగ్గు చూపుతున్నాయి. ఇందులో అత్యధిక బంగారం నిల్వలు ఉన్న టాప్ 20దేశాల గురించి తెలుసుకుందాం. ఫోర్బ్స్ ప్రకారం, దేశాలు తమ కరెన్సీ, నిర్దిష్ట పరిమాణంలో బంగారం మధ్య స్థిరమైన మారకపు రేటును నిర్ణయించడం ద్వారా తమ కాగితం కరెన్సీ విలువను బంగారంతో ముడిపెట్టాయి. ముఖ్యంగా జారీచేసిన ప్రతి యూనిట్ కరెన్సీ బంగారంలో సమానమైన విలువను కలిగి ఉంది. మొదటి స్థానంలో యుఎస్ఎ ప్రపంచంలో అత్యధికంగా 8,1336.46 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 2వ స్థానంలో జర్మనీ ఉంది. ఇక్కడ 3,352.65 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 3వ స్థానంలో ఇటలీ ఉంది. ఇక్కడ 2,451.84 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 4వ స్థానంలో ఫ్రాన్స్. ఇక్కడ 2,436.88 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 5వ స్థానంలో రష్యా. ఇక్కడ 2,332.74 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 6వ స్థానంలో చైనా ఉంది. ఇక్కడ 2,262.45 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 7వ స్థానంలో స్విట్జర్లాండ్ ఉంది. ఇక్కడ 1,040.00 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 8వ స్థానంలో జపాన్. ఇక్కడ 845.97 టన్నులు, 9వ స్థానంలో భారత్ ఉంది. మన దేశంలో 822.09 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 10వస్థానంలో నెదర్లాండ్స్. ఇక్కడ 612.45 టన్నులు, 11వ స్థానంలోటర్కీ. ఇక్కడ 570.30 టన్నుల బంగారం నిల్వలు, 12వ స్థానంలో తైవాన్ ఉంది. ఇక్కడ 423.63 టన్నుల బంగారం నిల్వలు, 13వ స్థానంలో పోర్చుగల్. ఇక్కడ 382.63 టన్నుల బంగారం నిల్వలు, 14వ స్థానంలో పోలాండ్ ఉంది. ఇక్కడ 359.89 టన్నుల బంగారం నిల్వలు, 15వ స్థానంలో ఉబ్బెకిస్థాన్. ఇక్కడ 357.69 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 16వ స్థానంలో సౌదీ అరేబియా ఉంది. ఇక్కడ 323.07 టన్నుల బంగారం, 17వ స్థానంలో ఖాజాకిస్థాన్ ఉంది. ఇక్కడ 310.62 టన్నుల గోల్డ్ నిల్వలున్నాయి. 18వ స్థానంలో యూనైటెడ్ కింగ్‌డమ్ (యుకె) ఉంది. ఇక్కడ 310.29 టన్నుల బంగారం నిల్వలు, 19వ స్థానంలో లెబనాన్ ఉంది. ఇక్కడ 286.83 టన్నుల బంగారం నిల్వలు, 20వ స్థానంలో స్పెయిన్ ఉంది. ఇక్కడ 281.58 టన్నుల బంగారం నిల్వలున్నాయి. దేశాలు బంగారం నిల్వలను నిర్వహించడానికి ఒకటి కాదు, అనేక కారణాలున్నాయి. మొట్టమొదట బంగారం ఒక స్థిరమైన, ఆధారపడే విలువ గల స్టోర్‌గా గుర్తింపు ఉంది.

# ఎన్‌పిఎస్ వాత్సల్య స్కీమ్ అంటే..

**న్యూఢిల్లీ, జులై 28:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో మరో కొత్త పథకాన్ని ప్రకటించిన విషయం విదితమే. అదే ఎన్‌పిఎస్ వాత్సల్య. దీని గురించి తెలుసుకుందాం. ఇది పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ దీర్ఘకాలిక పొదుపుపథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకంలో పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులు పిల్లలపేరుపై పాలసీలు తీసుకోవచ్చు. లేకపోతే పెట్టవచ్చు. పిల్లలకు మెజారిటీ వయసు వచ్చాక ఈ పథకాన్ని నేషనల్ పెన్షన్ సిస్టమ్ స్కీమ్ (ఎన్‌పిఎస్)గా మార్చుకునే వీలు కూడా ఉంటుంది. పిల్లల భవిష్యత్‌కు భరోసా ఇచ్చేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో పిల్లల పేరుతో కొంత డబ్బును ఆదా చేసుకునేందుకు అవకాశం ఉన్నది. పోస్టాఫీసులు, ఏదైనా జాతీయ బ్యాంకులో నేషనల్ పెన్షన్‌స్కీమ్ కింద వాత్సల్య ఖాతానుతెరవాలి. పిల్లల తల్లిదండ్రులు ప్రతి నెలా నిర్దిష్ట వ్యవధిలో ఖాతాకు డబ్బులను బదిలీ చేస్తూ పొదుపు చేయవచ్చు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఎన్‌పిఎస్‌స్కీమ్ తరహాలోనే పని చేసినా, ఈ పథకం 18 యేళ్లలోపు స్కీమ్ అయినందున కాస్త భిన్నంగా ఉండనుంది. పిల్లలు మెజారిటీ వయసు దాటాక ఈ పథకాన్ని సాధారణ ఎన్‌పిఎస్ ఖాతాగా మార్చేందుకు అవకాశం ఉంది. ఈ పథకం కింద పిల్లలకు ప్రారంభంలో ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఎన్‌పిఎస్‌లో పెట్టుబడి పెట్టడం 18యేండ్ల నుంచి 65 యేళ్ల వరకు లేదంటే, రిటైర్‌మెంట్ వరకు ఉంటుంది. 70యేండ్ల వరకు అకౌంట్‌ను కొనసాగించొచ్చు. రిటైర్‌మెంట్ తర్వాత మెచ్యూరిటీ సమయం, 60 సంవత్సరాలు వచ్చిన సమయంలో ఉద్యోగి మొత్తం ఫండ్‌లో కనీసం 40శాతంతో యాన్యుటీప్లాన్ తీసుకోవాలి. ఈ ఫండ్‌లో 60శాతం మొత్తాన్ని ఒకేసారి విత్‌డ్రాచేసుకోవచ్చు. ఇందులో సాధారణంగా ఇతర పొదుపు పథకాలకంటే ప్రభుత్వం అందించే వడ్డీ రేటు ఎక్కువగా ఉంటుంది. ఈక్రమంలో స్కీమ్‌లో పెట్టుబడి పెడితే లాభం ఎక్కువగా ఉండే అవకాశంఉంటుంది. సాధారణంగా ప్రభుత్వ పథకాల్లో పెట్టుబడి పెట్టే వారికి పన్ను మినహాయింపు లభించేవిషయం విదితమే. వాత్సల్యయోజనలో చేసే పెట్టుబడులకు కూడా పన్ను మినహాయింపు ఉంటుంది. ఇందులో పెట్టుబడి పెడితే ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం ఉండదు.




# వాణిజ్యం

# యువ ఇన్వెస్టర్లకు సెబి హెచ్చరిక!

**ముంబై, జులై 28:** ప్రస్తుత కాలంలో ఇండియాలో స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం ఒక ట్రెండుగా మారింది. ఎక్కువగా ప్రస్తుత కాలంలో యువత రాకతో రిటైల్ ఇన్వెస్టర్ల పార్టిసిపేషన్ ఈక్విటీ మార్కెట్లలో పెరిగింది. అయితే ఇది ఒక విధంగా మార్కెట్లకు మంచిదే అయినప్పటికీ ఫలితాలు పూర్తిగా ప్రతికూలంగా ఉన్నట్లు వెల్లడైంది. గత కొన్ని సంవత్సరాలుగా భారతీయుల్లో స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే ధోరణి పెరుగుతోంది. దేశంలో ఇతర పెట్టుబడి సాధనాలు, అవకాశాలతో పోలిస్తే మెరుగైన రాబడి కారణంగా ప్రజలు స్టాక్ మార్కెట్ వైపు ఆకర్షితులవుతున్నారు. అయితే ఈ క్రమంలో మార్కెట్లోకి డబ్బులు తెచ్చిపెడుతున్న ప్రతి ఒక్కరికీ లాభాలు రావడం లేదన్నది నమ్మకతప్పదు. వాస్తవానికి వీరందరూ కష్టపడి సంపాదించిన తమ డబ్బును మార్కెట్లలోకి తెచ్చి పెడుతున్నారు. ఈ క్రమంలో సెబి గణాంకాలు ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయి. చాలా మంది ఇన్వెస్టర్లు ప్రత్యేకించి చిన్న పెట్టుబడిదారులు డెరివేటివ్ విభాగంలో కాకుండా సెగ్మెంట్లో ఇన్వెస్ట్ చేసినా స్టాక్ మార్కెట్లో నష్టాలను మూటకట్టుకుంటున్నారు. మార్చి 2023తో ముగిసిన గత ఆర్థిక సంవత్సరంలో ఇంట్రాడేలో ట్రేడింగ్ చేసిన ప్రతి 10 మంది పెట్టుబడిదారుల్లో 7 మంది నష్టాలను పొందినట్లు సెబి నివేదిక బట్టబయలు చేసింది. మార్కెట్లో ఇన్వెస్టర్ల సంఖ్య పెరుగుతున్నా కొద్దీ ఇంట్రాడేలో ట్రేడింగ్ చేసే వ్యక్తిగత ఇన్వెస్టర్ల సంఖ్య కూడా పెరుగుతున్నట్లు సెబి గుర్తించింది. ఈక్విటీ క్యాష్ విభాగంలో ఇంట్రాడే ట్రేడ్‌లు చేస్తున్న పెట్టుబడిదారుల సంఖ్య 2018-19 నుంచి 2022-23కి ఏకంగా 300 శాతానికి పైగా పెరిగినట్లు సెబి పేర్కొంది. ఎఫ్అండ్ఓ




మాదిరిగా చాలా మంది యువ పెట్టుబడిదారులు కూడా ఇంట్రాడేలో పాల్గొంటున్నారు. ఇంట్రాడే విభాగంలో నష్టపోయిన పెట్టుబడిదారుల్లో 76శాతం మంది 30యేళ్లలోపు వారుగా నివేదిక చెబుతోంది. దీనికి ముందు మార్కెట్ రెగ్యులేటర్ డెరివేటివ్స్ విభాగంలో 90శాతానికిపైగా రిటైల్ ఇన్వెస్టర్లు నష్టపోతున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో చిన్న పెట్టుబడిదారులు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్‌లకు దూరంగా ఉండాలని సెబి ఇన్వెస్టర్లకు సూచించింది.

# ఫండ్స్‌లో పెరుగుతున్న ఇన్వెస్టర్లు..

**ముంబై, జులై 28:** ప్రజల్లో పెరుగుతున్న ఆర్థిక అక్షరాస్యతతో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య పెరిగిపోతుంది. ఆర్‌బిఐ గవర్నర్ కూడా ఇటీవల కుటుంబ పొదుపు కాస్తా బ్యాంక్ సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్డ్ డిపాజిట్ల నుంచి మ్యూచువల్ ఫండ్స్‌లోకి వెళ్లిపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్విటీ ఆధారిత మ్యూచువల్‌ఫండ్స్‌పై స్వల్పకాలిక మూలధన లాభాలు (ఎస్‌టిసిజి), దీర్ఘకాలిక మూలధన లాభాలు (ఎల్‌టిసిజి)పై పన్ను పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. దీంతో ఈక్విటీ ఫండ్లలో 50వేల సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) పద్ధతిలో 5యేళ్లు ఇన్వెస్ట్ చేస్తే ఇప్పటి వరకు 77,456 పన్ను చెల్లించాల్సి వచ్చేది. తాజా బడ్జెట్ ప్రతిపాదనతో అదికాస్తా 94,095కి పెరిగింది. ఎందుకంటే మ్యూచువల్ ఫండ్స్‌పై ఎస్‌టిసిజి పన్నును ప్రస్తుతం ఉన్న 15శాతం నుంచి 20శాతానికి కేంద్రం పెంచింది. అదే విధంగా ఎల్‌టిసిజి కూడా గతంలో 10శాతం ఉండగా, అది ఇప్పుడు 12.5 శాతానికి చేరింది. అయితే కొంత ఉపశమనం ఇస్తూ, ఎల్‌టిసిజి పన్ను మినహాయింపు పరిమితిని ఓ ఆర్థిక సంవత్సరంలో లక్ష నుంచి 1.25 లక్షలు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సిప్ ద్వారా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో నెలకు 10వేలు పెట్టుబడి పెడితే, హోల్డింగ్ వ్యవధి, పన్ను రేటును నిర్ణయించడానికి ప్రతి ఇన్‌స్టాల్‌మెంట్ విడిగా పరిగణించబడుతుందని గమనించాల్సి ఉంటుంది. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్‌లు రిడీమ్ చేయబడే సందర్భాల్లో పన్ను విధానాన్ని నిర్ణయించడానికి ఫస్ట్-ఇన్-ఫస్ట్-అవుట్ విధానాన్ని అనుసరిస్తారు.

# ఇండెక్సేషన్ తొలగింపుతో రియల్ ఎస్టేట్ డీలా!

**న్యూఢిల్లీ, జులై 28:** ఇండెక్సేషన్ ప్రయోజనాలు తొలగించడం వల్ల రియల్ ఎస్టేట్ మార్కెట్లోని పెట్టుబడిదారులకు, ప్రత్యేకించి దీర్ఘకాలికంగా ఆస్తులను కలిగి ఉన్న వారికి నష్టాన్ని కలిగిస్తుంది. దీని వల్ల రియల్ ఎస్టేట్ అమ్మకాలపై పన్ను విధించే మూలధన లాభం పెరుగుతుందని, అలాగే విక్రేతలకు కూడా పన్నుభారం ఎక్కువుతుందని నిపుణులు చెబుతున్నారు. అధిక పన్ను కారణంగా వారి రాబడి తగ్గుతుందని, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు ఆటంకంగా మారుతుందని అభిప్రాయపడుతున్నారు. రియల్ ఎస్టేట్‌పై దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్టీసిజి) పన్ను కోసం ఆర్థిక మంత్రి తీసుకున్న నిర్ణయం ఆ రంగంలో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది. ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తొలగించడం వల్ల పన్ను భారం పెరుగుతుంది. అయితే పన్ను విధానాన్ని సరళీకృతం, హేతుబద్ధం చేయాలన్నదే దీని వెనుక ఉద్దేశమని చెబుతున్నారు. అలాగే ఎల్‌టిసిజి పన్ను రేటును 12.50శాతానికి తగ్గించారు. ఏది ఏమైనప్పటికీ, ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తొలగించడం వల్ల రియల్ ఎస్టేట్ లావాదేవీలపై అధిక పన్నుభారం పడవచ్చు. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్తవిధానం రియల్‌ఎస్టేట్ ఆకర్షణను తగ్గించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తీసివేయడం అనేది రియల్‌ఎస్టేట్ మార్కెట్‌ను దెబ్బ తీస్తుందని అంచనా వేస్తున్నారు. అయితే పన్ను నిర్మాణాలను సరళీకృతం చేయడానికి స్వాగతించదగిన చర్య అని అభిప్రాయపడుతున్నారు. దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నును 20శాతం నుంచి 12.50 శాతానికి తగ్గించడంపై పలువురు అభినందిస్తున్నారు. ఇండెక్సేషన్ ప్రయోజనాలను తీసివేసేందుకు ఈ తగ్గింపును తీసుకువచ్చినప్పటికీ, ఆస్తి లావాదేవీలలో మరింత లిక్విడిటీని ప్రోత్సహిస్తుందన్నారు.



ఇండెక్సేషన్ అంటే ద్రవ్యోల్బణం వల్ల డబ్బుకు కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయడం వల్ల పన్ను విధించే మూలధన లాభం తగ్గుతుంది. దీనివల్ల పన్ను చెల్లింపులు చాలా తక్కువగా ఉంటాయి. అయితే ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తీసివేయడం వల్ల ద్రవ్యోల్బణం కోసం సర్దుబాటు చేయకుండా అసలు కొనుగోలుధర ఆధారంగా పన్నులు లెక్కిస్తారు. కొత్త విధానంలో ఎల్టీసిజి రేటు తక్కువగా ఉన్నప్పటికీ, మూలధన లాభంపై పన్ను అధికంగాపడుతుంది. రియల్ ఎస్టేట్ ఆస్తుల విక్రేతలకు ఇబ్బంది కలుగుతుంది. దీనివల్ల పాత ఆస్తులను విక్రయించేవారు అధికంగా పన్ను చెల్లించాల్సి వస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14